


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఖమ్మం  fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

22-11-2024 శుక్రవారం సంపుటి: 30 | సంచిక: 294 పేజీలు: 8+16 వెల: 6.50



గూగుల్ గుత్తాధిపత్యానికి అమెరికా చెక్

నటి కస్తూరికి బెయిలు మంజూరు

5


## ప్రధాని మోడీకి మరో రెండు అత్యున్నత పురస్కారాలు

### గయానా, డొమినికా అవార్డులతో 19కి పెరిగిన విదేశ సత్కారాలు



గయానాలో గురువారం ప్రధాని మోడీకి 'ది ఆర్డర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ప్రదానం చేసిన అధ్యక్షుడు డాక్టర్ ఇర్ఫాన్ అలీ

**జార్జిటౌన్, నవంబరు 21:** భారత ప్రధానినరేంద్రమోడీకి ఆఫ్రికా ఖండంలోని గయానా, డొమినికా దేశాలు తమ దేశఅత్యున్నత పురస్కారాలను ప్రకటించాయి. కొవిడ్ మహమ్మారి సమయంలో ప్రధానిమోడీ ఆధ్వర్యంలో భారత్ తమ దేశాలను వ్యాక్సిన్‌తో ఆదుకున్న తీరుకు గౌరవార్థం ఈ పురస్కారాలు ప్రకటించాయి. కేవలం ఈ రెండుదేశాలకే కాకుండాప్రపంచంలోనిఅనేక దేశాలకు కొవిడ్ వ్యాక్సిన్‌ను >>2



'డొమినికా అవార్డ్ ఆఫ్ ఆనర్' అందుకున్న మోడీ



హైదరాబాద్‌లో గురువారం కోటిదీపోత్సవంలో హారతి ఇస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము. చిత్రంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మంత్రి సీతక్క, నరేంద్ర చౌదరి దంపతులు 2

## ఏకత్వానికి ప్రతీక కోటి దీపోత్సవం

### అసత్యంపై సత్యం గెలుపే కార్తిక దీపాలు: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

# సంక్షేమంలో టాప్

### ఇంటింటికి వెళ్లి ఘనంగా చాటి చెప్పండి..

### టిజిపిఎస్సీని సంస్కరించి గ్రూప్-1 నోటిఫికేషన్ ఇచ్చాం

### ఇంటెగ్రేటెడ్ పాఠశాలల్లో అంతర్జాతీయ ప్రమాణాలు

### బిఆర్ఎస్, బిజెపి దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి

### పిసిసి విస్తృత సమావేశంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క



గాంధీభవన్‌లో గురువారం జరిగిన పిసిసి విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న డి.సిఎం భట్టి. చిత్రంలో పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, పోచారం తదితరులు

**హైదరాబాద్,నవంబరు21,ప్రభాతవార్త:** ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం పది నెలల కాలంలో దేశంలో ఏ రాష్ట్రం లేని విధంగా అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి ప్రజలకు వివరించి బిఆర్ఎస్, బిజెపి చేస్తున్న దుష్ప్రచారాన్ని కాంగ్రెస్ శ్రేణులు తిప్పి కొట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. గాంధీభవన్ లో గురువారం జరిగిన టిపిసిసి విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమంను కాంగ్రెస్ శ్రేణులు గర్వంగా ఇంటింటికి తీసుకువెళ్లి చాటి చెప్పాలని ఆయన సూచించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానేఅసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన రోజునే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు పథకాన్ని అమలు చేశామని గుర్తుచేశారు. మార్చి నెల నుంచి 200 యూనిట్స్ లోపు గృహాలకు, రైతులకు ఉచిత కరెంటు అందిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రతినెల ప్రభుత్వం రూ.1150కోట్లు విద్యుత్‌కోసం, 400కోట్లు ఉచిత బస్సు భారం భరిస్తున్నదని ఆయన వివరించారు. కాంగ్రెస్‌పార్టీని రూ.500కు గ్యాస్ సిలెండర్ వంటగదిలోకి తీసుకెళ్ళిందని ఆయన అన్నారు. ఒక కుటుంబానికి సంవత్సరంలో కార్పొరేట్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం చేయించుకోవడానికి రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని పది లక్షల రూపాయలకు పెంచి ప్రతి పేదవాడికి మనోధైర్యం ఇచ్చామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ అమల్లో భాగంగా ఈ ఏడాది రాష్ట్రంలో ఉన్న నిరుపేదలకు 4 లక్షల మందికి ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణం చేసి ఇస్తాము. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3,500 ఇండ్ల నిర్మాణానికి లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు ఇస్తామని ఆయన అన్నారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పాలకులు రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి గత ఏడాది కేవలం రూ.70 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదలపిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించడానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి రూ.5 వేల కోట్లు కేటాయించాం. హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జీలు 40శాతం పెంచిన ఘనత మనది అన్నారు. గత బిఆర్ఎస్ పాలకులు ఏడు లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టినప్పటికీ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి ప్రతి నెల ఒకటో తేదీన ఉద్యోగులకు వేతనాలు అందిస్తున్న ఘనత ప్రజా ప్రభుత్వానిది అని ఆయన చెప్పుకున్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ సిటీలను తలదన్నే విధంగా ఫ్యూచర్ సిటీనిర్మాణానికి శ్రీకారం చుట్టామని ఆయన తెలిపారు. ప్రపంచాన్ని ఆకర్షించే విధంగా అన్ని హంగులు, అన్ని వసతులు ఉండే విధంగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం చేస్తామని భవిష్యత్ చిత్రపటం ఆవిష్కరించారు. హైదరాబాద్ నగర అభివృద్ధి జరిగితేనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందన్న ఆలోచనతో ప్రజా ప్రభుత్వం 55 కిమి నిడివితో ప్రవహించే మూసి పునర్జీవం చేపట్టగా ప్రతిపక్షాలు >>2



### హైదరాబాద్‌కు మూసీ వరం కావాలి..

## శాపం కాదు

### -సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబరు21:** హైదరాబాద్ కు మూసీ వరం కావాలి కానీ శాపం కావద్దొని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మూసీ పునరుజ్జీవంపై గురువారం ఎక్స్‌లో సిఎం పోస్టు చేశారు. నదుల వెంట నాగరికత వర్ధిల్లాలని, వాటిని కనుమరుగయ్యేలా చేస్తే మనిషి మనుగడే ప్రశ్నార్థకం అవుతుందని హెచ్చరించారు. ప్రజారోగ్యం, పటిష్ఠ ఆర్థిక పర్యావరణ కోణాల్లో ప్రపంచస్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చెందాల్సిన హైదరాబాద్‌కు మూసీ ఒక వరం కావాలని అభిప్రాయపడ్డారు. కానీ శాపంలా మారకూడదని చెప్పారు. మూసీని ప్రక్షాళన చేయాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పం అని తెలిపారు. ఇది ఈ తరానికే కాదు, భావి తరాలకు సైతం మేలు చేసే నిర్ణయం అని పేర్కొన్నారు. ఈ నిర్ణయానికి అండగా నిలిచే వ్యక్తికి, వ్యవస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ ప్రక్షాళన నేపథ్యంలో ఆ ప్రాంతంలో నివసించే వారిని ఖాళీ చేయాలని కోరుతున్న సంగతి తెలిసిందే. ఖాళీ చేసిన వారిని డబుల్ బెడ్రూ ఇండ్లకు తరలిస్తూ వారికి నివాసం కల్పిస్తోంది అదీగాక పర్మిషన్ ఉన్న ఇండ్లకు నష్టపరిహారం చెల్లిస్తామని ప్రకటించింది. ఈ క్రమంలో కొంతమంది మాత్రం మూసీ ప్రాంతం నుండి వెళ్లేందుకు ఇష్టపడటం లేదు. దీంతో ప్రభుత్వంపై విమర్శలు వస్తున్నాయి. కూల్చివేతలు సరికాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ అనేకసార్లు మూసీ ప్రక్షాళన ఎందుకు చేస్తున్నారో చెప్పుకొచ్చారు. ఇక ఇప్పుడు మరోసారి సోషల్ మీడియా వేదికగా మూసీ అంశంపై పోస్టు పెడుతూ ఎమోషనల్ అయ్యారు. 'నదుల వెంట నాగరికత వర్ధిల్లాలి.. నదులను కబళిస్తే..మనిషి మనుగడే ప్రశ్నార్థకమవుతుంది. ప్రజా ఆరోగ్యం.. పటిష్ఠ ఆర్థికం.. పర్యావరణ కోణాల్లో.. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో.. అభివృద్ధి చెందాల్సిన హైదరాబాద్‌కు.. మూసీ ఒక వరం కావాలి.. కానీ, శాపంగా మిగిలిపోకూడదు. మూసీ ప్రక్షాళన చేయాలన్న.. ప్రజా ప్రభుత్వ సంకల్పం.. ఈ తరానికే కాదు.. తరతరాలకు మేలు చేసే నిర్ణయం. ఈ నిర్ణయానికి అండగా నిలిచే.. ప్రతి వ్యక్తికి.. ప్రతి వ్యవస్థకి.. ధన్యవాదాలు' అని పేర్కొన్నారు.

### 29న రాష్ట్రమంతా

## దీక్షా దివస్

### - మాజీ మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు21:** తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర సాధనలో అత్యంత కీలకమైన ఘట్టంగా దీక్ష దివాస్ నిలుస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ నెల 29వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో దీక్ష దివాస్‌ను ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. కరీంనగర్‌లో జరిగే దీక్షా దివాస్ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొననున్నారు. 2009, నవంరబ్ 29న కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షతో మలి దశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి స్వరాష్ట్ర సాధనకు బలమైన పునాదలు వేసిందని కేటీఆర్ తెలిపారు. దీక్షకు వెళ్లే ముందు తెలంగాణ వచ్చుడో - కేసీఆర్ సచ్చుడో అనే తెగింపుతో చేపట్టిన ఈ దీక్ష సబ్బండవర్ణాల తెలంగాణ ప్రజలను ఏకం చేసిందని పేర్కొన్నారు.

### ములుగు, జనగాం జిల్లాలలో

## 100% సర్వే

### ముమ్మరంగా సాగుతున్న ఇంటింటి సర్వే

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు21:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్యా,ఉద్యోగ, రాజకీయ, కుల గణన సర్వే జనగాం, ములుగు జిల్లాలలో గురువారం నాటికి వంద శాతం సర్వే పూర్తయింది. నల్గొండ జిల్లా 99.7 శాతం పూర్తిచేసుకొని వంద శాతం లక్షానికి చేరువలో ఉంది. కామారెడ్డి, మంచిర్యాల, యాదాద్రి భువణగిరి, జగిత్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, జోగులాంబ గద్వాల్, మహబూబ్ నగర్, మెదక్, మహబూబాబాద్, పెద్దపల్లి, కొమరం భీం ఆసీఫాబాద్, నారాయణ్ పేట్, జయశంకర్ భూపాలపల్లి, >>2



### డిసెంబర్ 2వ వారం నుంచి

## శీతాకాల అసెంబ్లీ

### అధికార, ప్రతిపక్షాల మధ్య హోరాహోరీ చర్చలకు అవకాశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబరు21:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం ఖరారు అయింది. తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 2వ వారం నుంచి జరుగనున్నాయి. డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం ముగిసిన తర్వాతే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సమావేశాలపై దృష్టి సారించే అవకాశం ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన పగ్గాలు చేపట్టి ఏడాది పూర్తి కానున్న తరుణంలో ఈ అసెంబ్లీ సమావేశాలు జరుగబోతున్నాయి. ఏడాది కాలంలో సాధించిన అభివృద్ధి కార్యక్రమాలు, రానున్న కాలంలో చేపట్టబోయే సంక్షేమ పథకాల గురించి అసెంబ్లీలో చర్చించడానికి రంగం సిద్ధమవుతోంది. ఈ సమావేశాల్లో ఆర్‌ఓఆర్ చట్టాన్ని ఆమెదించనున్నారు. రైతు భరోసా, రుణమాఫీ అంశాలతో పాటూ కులగణన సర్వేపై >>2



### ఉక్రెయిన్‌పై క్షిపణి

## పిడుగులు

### రష్యా ఖండాంతర క్షిపణి ప్రయోగంతో తీవ్ర స్థాయికి చేరిన సమరం

**మాస్కో, నవంబరు 21:** ఉక్రెయిన్ సుదూర లక్ష్యశ్రేణి క్షిపణులను ప్రయోగించడం, ఆపై యాంటి లాండ్ మైన్‌లకు కూడా అమెరికా మద్దతివ్వడంతో రష్యా కూడా తన దూకుడును పెంచింది. మధ్యప్రాచ్యంలోనెలకొన్న ఈ యుద్ధం రానురాను మరింత తీవ్రస్థాయికి పెరుగుతోంది. ఉక్రెయిన్‌పై గురువారం రష్యా ఖండాంతర క్షిపణితో దాడులుచేసింది. డెనిపర్‌నగరంలో ఈ దాడిజరిగిందని ఉక్రెయిన్ వాయుసేన వెల్లడించింది. కచ్చితంగా ఏరకమైన క్షిపణి ప్రయోగించారో తెలియదుకానీ దీనితోపాటే ఎక్స్ 47 ఎంటి కింజల్ బాలిస్టిక్ క్షిపణిని కూడా ప్రయోగించింది. ఉక్రెయిన్ ఆరోపణలపై రష్యా స్పందించలేదు. వాస్తవానికి ఖండాంతర క్షిపణి దీర్ఘశ్రేణి ఆయుధంగా చూస్తారు. కనీసం 5500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలుసైతంఛేదిస్తుంది. భూగర్భంలో ఏర్పాటుచేసిన సిలోస్ లేదా మొబైల్ వాహనాలపైనుంచి ప్రయోగిస్తారు. ఘన ఇంధన ఐసిబిఎంను అత్యంతప్రమాదకారి అనే చెప్పాలి. 1957లో తొలిసారిగా సోవియట్ ప్రయోగించింది. ఆ తర్వాత అమెరికా 1959లో వీటిని పరీక్షలుజరిపింది. మూడు వేల కిలోమీటర్లనుంచి ఐదువేలకిలోమీటర్ల లక్ష్యాలు ఛేదించే క్షిపణులను బాలిస్టిక్ క్షిపణులులని పిలుస్తారు. రూబెజ్ ఘన ఇంధన ఎంఐఆర్‌వి టెక్నాలజీతో ఉంటుంది. 2011లోనే అభివృద్ధిచేసి 2012లో మొదటి సారిప్రయోగిస్తే 5800 కిలోమీటర్ల దూరంలోని టార్గెట్‌ను ఛేదించింది. అమెరికా మొట్టమొదటిదేశంగా ఎంఐఆర్‌వి టెక్నాలజీ వృద్ధిచేసింది. ఖండాంతర క్షిపణులు 1970లోతయారుచేస్తే ఎంఐఆర్‌వి సబ్‌మెరేన్ లాంచింగ్ బాలిస్టిక్‌క్షిపణిని 1971లో రూపొందించింది. సోవియట్‌కూడా అదే దూకుడుతో 1970లోనే రూపొందించింది. అయితే ఇంటర్మీడియేట్ రేంజ్ న్యూక్లియర్ ఫోర్సెస్ >>2



### ఇంజినీరింగ్ మేనేజ్‌మెంట్ సీట్లు వచ్చే యేడాది నుంచి

## ఆన్‌లైన్

### చట్టం చేసే యోచనలో సర్కార్

### కన్వీనర్ ఫీజు మూడింతల వరకు పెంపు?

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రతి ఏడాది ఇంజనీరింగ్ సీట్ల భర్తీ ప్రక్రియలో మేనేజ్‌మెంట్ కోటా సీట్ల భర్తీలో అక్రమాలు జరుగుతున్నాయనే వార్తలు వస్తుంటాయి. ఫలానా కాలేజీ బీ కేటగిరీ సీట్లను అమ్ముకుంటోందని విద్యార్థి సంఘాలు ఆరోపించడం.. గత కొంత కాలంగా చూస్తున్నాం. ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో మేనేజ్‌మెంట్ కోటాకి చెందిన బీ కేటగిరీకి సంబంధించిన సీట్ల భర్తీకి ఫీజును ప్రభుత్వం ఇప్పటి వరకు నిర్ధారించలేదు. కేవలం కన్వీనర్ ద్వారా భర్తీ అయ్యే సీట్లకు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం అడ్మిషన్స్ అండ్ ఫీజ్ రెగ్యులేటరీ కమిటీ(ఏఎఫ్ఆర్‌సీ) ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి నిర్ణయిస్తుంది. బీ కేటగిరీ సీట్లకి సంబంధించి ఫీజును నిర్ణయించకపోవడంతో.. ఒక్కో కాలేజీ ఒక్కోరకంగా ఫీజులను వసూలు చేస్తున్నాయి. కన్వీనర్ కోటాలో అయితే అన్ని బ్రాంచ్‌లకి ఒకే ఫీజు ఉండగా.. మేనేజ్‌మెంట్ కోటాలోని సీట్ల భర్తీకి కంప్యూటర్‌సైన్స్ సీట్లకి, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్(ఏఐ) సీట్లకి ఒక రకంగా ఇతర సీట్లకి మరోరకంగా ఫీజును వసూలు చేస్తున్నాయి కాలేజీల యాజమాన్యాలు. బీ కేటగిరీ సీట్ల ఫీజు కాలేజీలకి ఉన్న పేరునుబట్టి నిర్ణయిస్తున్నారు. మంచి పేరున్న కాలేజీలు ఎక్కువ మొత్తంలో ఫీజును వసూలు చేస్తుండగా.. కాస్తపేరున్న కాలేజీలు ఒకరకంగా.. మామూలు కాలేజీలు ఒకరకంగా ఫీజులను వసూలు చేస్తున్నాయి. మేనేజ్‌మెంటనకోటా సీట్ల భర్తీలో ప్రతి ఏడాది సమస్యలొస్తూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాది నుంచి ఇంజనీరింగ్ మేనేజ్‌మెంట్ కోటా సీట్ల భర్తీని ఆన్‌లైన్‌లో చేపట్టాలని భావిస్తున్నారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను ఉన్నత విద్యామండలి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించినట్టు తెలిసింది. గతంలోనూ ఇటువంటి ప్రతిపాదనలను ఉన్నత విద్యా మండలి పంపించినప్పటికీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం దీనిపై నిర్ణయం తీసుకోలేదు. అయితే అప్పుడు పంపిన ప్రతిపాదనల్లో ఉన్న లోపాలను సరిచేసి.. ఆన్‌లైన్‌లో బీ కేటగిరీ సీట్లను భర్తీ చేయడానికి తగిన ప్రతిపాదనలను పంపించినట్టు ఉన్నత విద్యా మండలి వర్గాలు చెబుతున్నాయి. బీ కేటగిరీ సీట్ల భర్తీకోసం అవసరమైన మేరకు చట్టబద్ధతను తీసుకొచ్చి.. యాజమాన్యాలుకోర్టుకి వెళ్లకుండా ఉండేలాగా తగినవిధంగా మార్గదర్శకాలను రూపొందించి తద్వారా అవసరం అయితే చట్టం చూడా చేసేయోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. బీ కేటగిరీ సీట్లకి సంబంధించిన ఫీజును కన్వీనర్ ఫీజుకి మూడింతంలకి మించకుండా ఉండేలాగా చూడాలని >>2



### అదానీపై బిగుస్తున్న

## ఉచ్చు

### వివిధ నేరారోపణలపై న్యూయార్క్ కోర్టులో అభియోగాల నమోదు

### అరెస్టు చేసి విచారణ జరపాలన్న రాహుల్

### చట్టాలకు అనుగుణంగానే ముందుకువెళ్లామన్న అదానీ

**న్యూఢిల్లీ, నవంబరు 21:** పారిశ్రామిక దిగ్గజం గౌతమ్ ఆదానిపై అమెరికాలో నేర అభియోగాలు నమోదుచేసారు. 20ఏళ్లలో గౌతమ్ ఆదానిగ్రూప్ ఏకంగా రెండు బిలియన్ డాలర్ల భారీలాభం పొందే కాంట్రాక్టులను దక్కించుకునేందుకుగాను భారత ప్రభుత్వ అధికారులకు సుమారు 265 మిలియన్‌డాలర్లు అంటేభారతీయ కరెన్సీలో 2236 కోట్ల రూపాయలు లంచం చెల్లించేందుకు అంగీకరించారని ఈమేరకు న్యూయార్కు కోర్టులో అభియోగాలు నమోదయినట్లు అమెరికా ప్రాసిక్యూటర్లు తెలిపారు. లంచం, మోసపూరిత కుట్ర కింద అభియోగాలు నమోదుచేసారు. గౌతమ్‌ఆదాని, మేనల్లుడు సాగర్ ఆదానీ తోపాటు మరో ఏడుగురిని నిందితులుగా చేర్చినట్లు ప్రాసిక్యూటర్లు వివరించారు. భారత్‌లో అతిపెద్ద సోలార్‌ప్రాజెక్టు అభివృద్ధిచేయాలనే లక్ష్యంతో ఈప్రాజెక్టుకోసం భారీ ముడుపులు ఇచ్చేందుకు సిద్ధం అయిందని అమెరికా ప్రాసిక్యూటర్లు తెలిపారు. గౌతమ్ ఆదాని, సాగర్ >>2



గురువారం న్యూఢిల్లీలో ఆప్ అధినేత కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న బిజెపి శ్రేణులు

# సంక్షేమంలో టాప్

>> అడ్డుపడుతున్నాయి ఆగ్రహం వ్యక్తంచేశారు. అమాయకులైన పేదప్రజలను రెచ్చగొట్టి మూసి పునర్జీవం కాకుండా బిఆర్ఎస్, బిజెపి కుట్ర చేస్తున్నాయి. మూసి పరివాహక ప్రాంతంలో బ్రతుకుతున్న ఎవరిని బయటకు పంపము, అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తాం, ఇండ్లు కోల్పోయిన వారికి మూసి అభివృద్ధి చేసుకున్న తర్వాత అక్కడే మళ్ళీ ఇండ్లు కట్టించి ఇస్తాం.. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డును రీజనల్ రింగ్ రోడ్డు కలుపుతూ ఇండస్ట్రియల్ క్లస్టర్లు, రెసిడెన్షియల్ గృహాలను నిర్మించబోతున్నాం అని ఆయన తెలిపారు. 80 వేల మంది ఎన్యుమరేటర్లతో రాష్ట్రవ్యాప్తంగా కుల గణన సర్వేను విజయవంతంగా నిర్వహిస్తున్నాం అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసైన్ చేసి పేదలకు పంచిన భూములను ఇబ్రహీంపట్నంలో పదివేల ఎకరాలకు పైగా బలవంతంగా గుంజుకొని హెచ్ఎండిఏ ద్వారా లేఅవుట్ చేసి అమ్ముకున్న(గత బిఆర్ఎస్ పాలకులు) దుర్మార్గులు లగచర్లలో వల్ల రైతులకు అన్యాయం జరిగిందని మాట్లాడటం విడ్డూరం ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలకు మేలు జరగొద్దని చేసే కుట్ర దారులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయాలని కుట్రపూరితంగా కలెక్టర్‌పై దాడి చేయించారు. గత బిఆర్ ఎస్ పాలకుల మాదిరిగా రైతుల నుంచి బలవంతంగా ప్రజా ప్రభుత్వం భూములను లాక్కోదు అని ఆయన తెలిపారు. ఆనాటి కాంగ్రెస్ పాలకులు అసైన్ చేసి పేదలకు పంచిన భూములను గత బి ఆర్ ఎస్ పాలకులు బలవంతంగా గుంజుకున్న వాటిని తిరిగి రైతులకు అప్పగిస్తామన్న మాటకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉన్నది అని చెప్పారు..

స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతిపక్షాలకు చిరునామా లేకుండా చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త చిత్తశుద్ధితో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో పోరాడిన పోరాట స్ఫూర్తితో పనిచేయాలని టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ పిలుపునిచ్చారు. పార్టీ కోసం పని చేసిన అందరికి పదవులు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాం అని ఆయన తెలిపారు. డిసిసి అధ్యక్షులకు అందరికి పదవులు వచ్చాయని అనుబంధ సంఘాల చైర్మన్‌కు కార్పొరేషన్ పదవులు వచ్చాయి అని ఆయన వివరించారు. తెలంగాణలో గత పదినెలలలో ప్రజాప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి సమపాళ్ళలో తీసుకెళ్ళిందని ఆయన తెలిపారు. అందుకోసమే విజయోత్సవాలు చేపట్టామని కాంగ్రెస్ కార్యకర్తలు మన ఇంటి కార్యక్రమం వలే ప్రతి ఇంటికి దీనిని తీసుకెళ్ళాలని తెలిపారు. విస్తృ స్థాయి సమావేశంలో మంత్రులు సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ సలహాదారులు, సీనియర్ నాయకులు, కార్యవర్గ ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రజా పాలన ఏడాది సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలు, కులగణన, టీపీసీసీ అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ నియకమైన రెండు నెలల్లో చేసిన కార్యక్రమాలు చర్చించినారు.

# ఉక్రెయిన్‌పై క్షిపణి పిడుగులు

>> ఒప్పందం ప్రకారం అమెరికా, సోవియట్ రెండుదేశాలు కూడా శాశ్వతంగా న్యూక్లియర్; సాంప్రదాయక భూమిపైనుంచి ప్రయోగించేఖండాంతర, నౌకలపైనుంచి ప్రయోగించే క్షిపణులను ప్రయోగించకూడదు. 500 నుంచి 5500 కిలోమీటర్ల శ్రేణి క్షిపణులు ఈ ఒప్పందం పరిధిలోకి వస్తాయి. ఈ ఒప్పందంతో రెండుదేవాలు కూడా 2692 స్వల్పమధ్యతరహా, ఖండాంతర క్షిపణులను ధ్వంసంచేసాయి. 1991 జూన్ ఒకటవ తేదీగా ఇచ్చిన గడువులోపే వీటిని ధ్వంసంచేసాయి. 2019లో అమెరికా ఈ ఒప్పందంనుంచి విత్‌డ్రా అయింది.

# బిగుస్తున్న ఉచ్చు

>> ఆదాని, వినీత్‌జైన్‌లపై సెక్యూరిటీ మోసాలు, సెక్యూరిటీమోసం కుట్ర, వైర్‌ఫ్రాడ్ కుట్ర అభియోగాలు నమోదుచేసారు. యుఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్చేంజి కమిషన్ సివిల్ కేసులో గౌతమ్, సాగర్‌లపై అభియోగాలు నమోదుచేసినట్లు తెలిపింది. ఆదానీలు ఆదాని గ్రీన్ ఎనర్జీకి చెందిన మరో ఎగ్జిక్యూటివ్‌మాజీ సిఇఒ వినీత్‌జైన్ తమ అవినీతినిదాచిపెట్టి రుణదాతలు ఇన్వెస్టర్లనుంచి ఏకంగా మూడు బిలియన్ డాలర్లకుపైగా రుణాలు, బాండ్లను సేకరించారని ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. గౌతమ్ ఆదానిని న్యూమెరో యునో, బిగ్‌మ్యాన్ అనే కోడ్‌పేర్లతోకుట్రదారులు ఆదాని పేరును ప్రైవేటుగాప్రస్తావించారని ప్రాసిక్యూటర్లు తెలిపారు. ఇక లంచాలకు సంబంధించిన వివరాలను ట్రాక్‌చేయడానికి సాగర్ ఆదాని తన సెల్‌ఫోన్ ఉపయోగించినట్లు ప్రాసిక్యూటర్ల అభియోగం. కాగా స్పష్టమైన అభియోగాలు నమోదయినందున ఈకేసులో ఆదాని గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానిని తక్షణమే అరెస్టుచేయాలని ఇండియా కూటమి నేత రాహుల్‌గాంధీ డిమాండ్‌చేసారు. సెబీచీఫ్ మాధబిపురీబచ్‌పైనా విచారణజరిపించాలని కోరారు. గురువారం కేంద్రపార్టీ కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. ప్రధానిమోడీపై మరోసారి విమర్శలు ఎక్కుపెట్టారు. భారత, అమెరికా చట్టాలను అదాని ఉల్లంఘించారనే విషయమై ఇపుడు స్పష్టత వచ్చిందని ఆయన అన్నారు. మోడీ ఆదానిల బంధం భారత్‌లోఉన్నంతవరకే సురక్షితమని ఈ ఆరోపణలపై తక్షణమే జెపిసితో విచారణ జరిపించాలన్నారు. పార్లమెంటు శీతకాల సమావేశాల్లో ఈ అంశం లేవనెత్తుతామని తెలిపారు. ఆయన్ను వెంటనే అరెస్టుచేసి విచారిస్తే అన్ని విషయాలు బయటకు వస్తాయని, ఆయన్ను రక్షిస్తున్న సెబీఛీఫ్‌ను ఆపదవినుంచి తొలగించి ఆమెపైకూడా విచారణజరపాలని డిమాండ్‌చేసారు. మోడీకాపాడుతున్నందున అదాని అరెస్టుజరగదని, ఆయనపై విచారణకూడా జరగదని రాహుల్ స్పష్టంచేసారు. అదేవిధంగా ఆమ్ ఆద్మీపార్టీ నేత సంజయ్‌సింగ్ మాట్లాడుతూ ఢిల్లీ ఇంధనరంగంలోకి ప్రవేశించాలని అదాని గ్రూప్ ఎంతగానో ప్రయత్నించిందని, అయితే తమ పార్టీ చీఫ్ కేజ్రీవాల్ ఆ ప్రయత్నాలను అడ్డుకున్నారని అన్నారు. లంచం ఆరోపణలతో గౌతమ్ అదానిపై నమోదయిన కేసు సందర్భంగా ఆయన జవాబుదారి తనం అవసరమని అన్నారు. అయితే ఈఆరోపణలను ఆదానిగ్రూప్ తోసిపుచ్చింది. ఏదేశంలో అయినా సరే ఆ దేశ చట్టాలను గౌరవిస్తామని, చట్టాలకు అనుగుణంగానే తమ గ్రూప్ నడుచుకుంటున్నదని వివరణ ఇచ్చింది. న్యాయపరంగా ముందుకువెళ్లే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు అదానిగ్రూప్ ప్రకటన విడుదలచేసింది.

# ప్రధాని మోడీకి మరో రెండు అత్యున్నత పురస్కారాలు

>> సరఫరాచేసి మోడీ ప్రపంచదేశాల పౌరులను రక్షించారని అన్నారు. ప్రస్తుతం గయానాలో పర్యటిస్తున్న ప్రధానిమోడీ ఆదేశ అధ్యక్షుడు ఇర్ఫాన్ ఆలీ చేతులమీదుగా "ది ఆర్డర్ ఆఫ్‌ఎక్సెలెన్స్" పురస్కారం అందుకున్నారు. తనకు లభించిన గౌరవం 140 కోట్ల మంది భారతీయులకు లభించిన గౌరవమని ఈ సందర్భంగా ప్రధానిమోడీ పేర్కొన్నారు. అంతకుముందు ప్రధానికి రిపబ్లిక్ ఆఫ్ డొమినికా దేశం కూడా దేశ అత్యున్నత పురస్కారాన్ని అందించింది. ఇండియా కారికామ్ సదస్సు సందర్భంగానే డొమినికా దేశం అధ్యక్షుడు సైల్వేనీబర్టన్ చేతులమీదుగా 'డొమినికా అవార్డ్ ఆఫ్ ఆనర్' పురస్కారాన్ని అందుకున్నారు. కొవిడ్‌కాలంలో అందించిన మానవతా సాయానికిగాను డొమినికా భారత్‌ను మరిచిపోలేదని, ఆదేశంతో తమ ద్వైపాక్షిక బంధం మరింత బలపడేవిధంగా ఆ భారత ప్రధానిని సముచితంగా సత్కరించుకోవడం తమ దేశ బాధ్యత అని సిల్వేనీ అన్నారు. ప్రధాని తనకు లభించిన పురస్కారాలు భారతప్రజలకు అందించిన గౌరవ పురస్కారాలని అన్నారు. ప్రధాని స్కెరిట మాట్లాడుతూ ఆపత్సమయంలో భారత్ తమకు 70వేల డోసుల ఆస్ట్రాజెనెకా వ్యాక్సిన్ సరఫరా చేసిందని, అదే జీవనాధారంగా దేశానికి లభించిందని ప్రధాని స్కెరిట్ మోడీ సేవలను కొనియాడారు.

### లగచర్ల ఘటన.. సుమోటోగా కేసు నమోదు!

## తక్షణ విచారణకు అధికారుల బృందం

### సిఎస్, డిజిపికి నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబరు21:** కొడంగల్ లగచర్లలో కలెక్టర్, అధికారులపై రైతుల దాడి కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. బాధిత రైతుల ఫిర్యాదు మేరకు జాతీయ మానవ హక్కుల సంఘం ఈఘటనను సుమోటోగా స్వీకరించింది. తక్షణ విచారణ కోసం తమ అధికారుల బృందాన్ని ఘటనా స్థలానికి పంపాలని నిర్ణయించింది అదేవిధంగా, రెండు వారాల్లోగా ఈ ఘటనపై సమగ్ర నివేదిక సమర్పించాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ జితేందర్‌లకు నోటీసులు జారీ చేసింది.

## మేనేజ్‌మెంట్ సీట్లు వచ్చే యేడాది నుంచి ఆన్‌లైన్

>> ఉన్నత విద్యా మండలి ప్రతిపాదించినట్టు తెలుస్తోంది. అంటే ప్రస్తుతం పేరున్న ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీ వార్షిక ఫీజు రూ. 1.25 లక్షలు ఉంటే.. బీ కేటగిరీ సీటు ఫీజును రూ. 3.75 లక్షలకి మించకుండా ఉండేలాగా నిర్ణయించనున్నారు. అంటే మొదటి ఏడాది రూ. 3.75 లక్షలు మించకుండా చెల్లించాల్సి ఉంటుంది.. దాంతోపాటు వార్షిక ఫీజును చెల్లించాల్సి ఉంటుంది. తరువాత రెండో సంవత్సరం నుంచి రూ. 1.25 లక్షలు చెల్లించాలి. అలాకాకపోతే.. మొత్తం 4 సంవత్సరాల ఫీజుతోపాటు రూ. 3.75 లక్షలను కలిపి నాలుగు విడతలుగా చెల్లించడానికి అవకాశం ఇచ్చేలా ప్రతిపాదనలను పంపించినట్టు తెలుస్తోంది. పక్కనున్న ఆంధ్రప్రదేశ్‌లోనూ మేనేజ్‌మెంట్ కోటాకి సంబంధించిన బీ కేటగిరీ సీట్లను ఆన్‌లైన్‌లో భర్తీ చేస్తూ.. ఇటువంటి విధానాన్నే అవలంభిస్తున్న నేపథ్యంలో అలానే ఇక్కడ కూడా అమలు చేయాలని.. అయితే అక్కడ కన్వీనర్ ఫీజుకి మూడు రెట్లు అని నిర్ణయించగా.. ఇక్కడ తెలంగాణలో మాత్రం కన్వీనర్ ఫీజుకి మూడు రెట్లు మించకుండా అని ప్రతిపాదించారు. బీ కేటగిరీ సీట్లలో పారదర్శకత ఉండాలనే ఉద్దేశంతోనూ అలాగే మధ్యతరగతి వారికి కూడా బీ కేటగిరీ సీట్లలో చదువుకునే అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకోనున్నట్టు తెలుస్తోంది. అయితే ప్రస్తుతం ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో మొత్తం సీట్లలో 70 శాతం సీట్లను కన్వీనర్ కోటాలో భర్తీ చేయనుండగా.. 30 శాతం సీట్లను మేనేజ్‌మెంట్ కోటాలో భర్తీ చేసుకోవచ్చు. బీ కేటగిరీ సీట్లను ఆన్‌లైన్‌లో భర్తీ చేసేటట్టయితే యాజమాన్యా కోటాను 30 శాతం నుంచి 40 శాతానికి పెంచాలని కొన్ని కాలేజీల యాజమాన్యాలు అభిప్రాయపడుతున్నాయి. త్వరలోనే ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు ఇదే అంశాన్ని ఇటు ఉన్నత విద్యామండలితోపాటు.. ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్లాలనే యోచనలో ఉన్నట్టు తెలుస్తోంది.

మేనేజ్‌మెంట్ కోగా సీట్ల భర్తీలో నిబంధనల ప్రకారం ఎన్ఆర్ఐ అభ్యర్థులతో ప్రారంభించి, జేఈఈ మెయిన్, టీజీ ఎప్ సెట్ మరియు ఇంటర్మీడియట్‌లో విద్యార్థి 45 శాతానికి తగ్గకుండా మార్కులు సాధించి ఉండాలి.. ఈ మెరిట్ క్రమాన్ని అనుసరించి బీ కేటగిరీ సీట్లను భర్తీ చేయాల్సి ఉంటుంది. ఇప్పటివరకు ఈ నిబంధనలను కొన్ని కాలేజీలు మాత్రమే అమలు చేస్తున్నాయి. చాలా కాలేజీలు విద్యార్థుల నుంచి విపరీతంగా ఫీజులు వసూలు చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం బీ కేటగిరీ సీట్లను ఆన్‌లైన్‌లో భర్తీ చేసేలా చర్యలు తీసుకునే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అదీ కూడా వచ్చే ఏడాది 2025-26 విద్యా సంవత్సరం నుంచే అమలు చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.



2వ భారత్ కరేబియన్‌లో సమ్మిట్ సందర్భంగా గయానాలోని జార్జ్‌టౌన్‌లో కరేబియన్ భాగస్వామ్య దేశాల నాయకులతో ప్రధాని నరేంద్ర మోడీ

# ఏకత్వానికి ప్రతీక కోటి దీపోత్సవం

### అసత్యంపై సత్యం గెలుపే కార్తిక దీపాలు: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబరు21:** ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న కోటి దీపోత్సవానికి విశిష్ట అతిథిగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం సాయంత్రం హాజరయ్యారు. కోటీ దిపోత్సవం వేదికగా భక్తులను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగించారు. దీపాలతో ప్రతి కార్యక్రమాన్ని ప్రారంభించడం మన సంప్రదాయమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. కోటీ దీపోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. కార్తీక మాసంలో అందరూ శివున్ని కొలుస్తారన్నారు. అసత్యంపై సత్యం గెలిచన పండుగ ఇది అని తెలుగు నేలపై కార్తీక మాసం వేళ కోటీ దీపోత్సవం వేయడం ఎంతో ఆనందమని హర్షం వ్యక్తం చేశారు. అందరూ ఒక్కటై దీపాలు వెలిగించడం ఏకత్వాన్ని సూచిస్తుందని కోటీ దీపోత్సవం వేదికపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ కళ్యాణం, పూరీ జగన్నాథుని పూజలో పాల్గొనడం నా అదృష్టమని రాష్ట్రపతి స్పష్టం చేశారు. అంతకు ముందు రాష్ట్రపతికి కోటి దీపోత్సవం నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో పాటు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పాల్గొన్నారు. వారితో పాటు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మంత్రి సీతక్క కోటి దీపోత్సవంలో పాల్గొన్నారు. కోటి దీపోత్సవ వేడుకలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దీప ప్రజ్వలన చేశారు. కోటి దీపోత్సవంలో పూరీ జగన్నాథునికి రాష్ట్రపతి ముర్ము ప్రత్యేక పూజలు చేశారు. యాదగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామికి రాష్ట్రపతి పట్టువస్త్రాలు సమర్పించారు. తొలి కార్తీక దీపాన్ని రాష్ట్రపతి వెలిగించారు. కాగా బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు గవర్నర్ విష్ణుదేవ్ వర్మ, సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క ఘన స్వాగతం పలికారు. అలాగే బిజెపి కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాష్ట్రపతికి పుష్ప గుచ్ఛం అందించి, స్వాగతం పలికారు.

**రాత్రికి రాజ్ భవన్‌లోనే బస..** రాత్రికి రాజ్ భవన్‌లో రాష్ట్రపతి బస చేశారు. శుక్రవారం ఉదయం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నగరంలో లోక్ మంథన్ కార్యక్రమంలో పాల్గొంటారు. అంతర్జాతీయ జానపద కళారూపాల ప్రారంభం కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం శుక్రవారం మధ్యాహ్నం తిరిగి ఢిల్లీకి బయలుదేరి వెళతారని సమాచారం.

## మాజీ సర్పంచ్‌లకు సిఎం రేవంత్ శుభవార్త

### విడతల వారీగా బిల్లుల చెల్లింపునకు సుముఖత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబరు21:** గత ప్రభుత్వంలో నోటిమాటగా కొన్ని, వర్క్ ఆర్డర్‌తో మరికొన్ని గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులను చేయించిన నేపథ్యంలో పెండింగ్ బిల్లుల కోసం కొనసాగుతున్న సర్పంచ్‌ల ఆందోళనపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించింది. పనులు పూర్తిచేసింది గత ప్రభుత్వంలో అయినా.. వర్క్ ఆర్డర్లు లేకున్నా.. గ్రామాల అభివృద్ధి జరిగిందన్న కోణంలో బిల్లుల చెల్లింపునకు సుముఖత వ్యక్తం చేసింది. ఇందుకు సంబంధించి తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక, పంచాయతీరాజ్ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షించి మార్గదర్శకాలు ఇచ్చారు. ఏకకాలంలో కాకుండా విడతల వారీగా బిల్లులు చెల్లించేందుకు నిధుల సమీకరణ చేయాలని సీఎం ఆదేశాలు ఇచ్చారు. ఇప్పటి వరకూ పంచాయతీలకు సంబంధించి రూ. 750 కోట్ల బిల్లులను ప్రభుత్వం క్లియర్ చేసినట్లు సమాచారం. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం బకాయా పెట్టిన 1,200 కోట్లకు పైగా పంచాయతీ బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి. ఇటీవల కాలంలో బిల్లులు చెల్లించాలంటూ సర్పంచ్‌లు ఆందోళనకు దిగిన సంగతి తెలిసిందే. పలు చోట్ల ధర్నాలు చేసిన నేపథ్యంలో రేవంత్ సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది.

## వారం - వర్జ్యం

తేది : 22-11-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
సప్తమి సా.6.08
ఆశ్లే సా.5.09
వర్జ్యం : ఉ.5.13-6.55
దు.ఉ.8.39-9.24, 2) మ.12.24-1.09
శుభసమయం: ఉ.6.00-7.15
సా.5.30-6.15
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. కొత్త కార్యక్రమాలు చేపడతారు. దూరప్రయాణాలు.

**వృషభం:** నూతన వస్తులాభం. పుణ్య క్షేత్రాల సందర్శనం. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు ఉంటాయి.

**మిథునం:** ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి. ధనవ్యయం. ఆస్తి తగాదాలు పరిష్కార దశ చేరు కొంటాయి.

**కర్కాటకం :** మిత్రుల ద్వారా విలువైన సమాచారం అందుకొంటారు. రుణ బాధలు తప్పవు. మానసిక అశాంతి.

**సింహం:** రాజకీయ నాయకులకు సన్మానాలు. ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి. అతిథుల నుండి శుభవార్తలు.

**కన్య :** తొందరపాటు మాటలు తగదు. ఆరోగ్య, కుటుంబ సమస్యలు ఎదురై చికాకు పెడతాయి.

**తుల :** ప్రయాణాలలో ఆటంకాలు ఎదురైన అదిగమిస్తారు. సోదరులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు.

**వృశ్చికం:** స్థిరాస్తి వివాదాలు పరిష్కారమై లబ్ధి పొందుతారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకొంటారు.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది. ఉద్యోగాలలో స్థానచలనం వుంటుంది. మానసిక ప్రశాంతత.

**మకరం:** స్వల్ప ఆరోగ్య సమస్యలు ఎదురై అధిగమిస్తారు. సంఘంలో గౌరవం పొందుతారు. ధనలాభం.

**కుంభం:** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. అనుకోని ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**మీనం :** కళా, పారిశ్రామిక రంగాల వారికి సన్మానాలు, సత్కారాలు పొందుతారు. వస్తులాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## శీతాకాల అసెంబ్లీ

>> చర్చించే అవకాశాలు ఉన్నాయి. అంతే కాకుండా మహారాష్ట్ర అసెంబ్లీ ఫలితాలు వచ్చిన తరవాత రాష్ట్రంలో మంత్రి వర్గ విస్తరణ జరగనుందని తెలుస్తోంది. డిసెంబర్ 7వ తేదీతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతుంది. దీంతో ఆలోపే మంత్రివర్గ విస్తరణ జరగనుందని సమాచారం. మరోవైపు రాష్ట్రంలో పంచాయితీ ఎన్నికలపై ప్రభుత్వం కసరత్తు చేస్తున్న సంగతి తెలిసిందే. కులగణన తరవాత పంచాయితీ ఎన్నికల్లో రిజర్వేషన్లు సవరించి ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో పంచాయితీ ఎన్నిలకపై కూడా అసెంబ్లీలో చర్చించే అవకాశాలు ఉన్నాయి. అంతే కాకుండా పంచాయతీ ఎన్నికలకు ముందే రాష్ట్రంలో ఆసరా పెన్షన్, మరికొన్ని హామీలు అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో ఆసరా పెన్షన్ ఇస్తున్నప్పటికీ గత ప్రభుత్వంలో ఇచ్చిన విధానాన్నే కొనసాగిస్తున్నారు. కాగా ఇప్పుడు పెన్షన్ కూడా పెంచి ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. అంతే కాకుండా రేవంత్ సర్కార్ ఏడాది పాలన పూర్తి చేసుకోవడంతో ప్రతిపక్షం అధికారపక్షం మధ్య చర్చలు హోరాహోరీగా సాగే అవకాశం ఉంది. దీంతో ప్రతిపక్షం లేవనెత్తే ప్రశ్నలకు ప్రభుత్వం ఏ విధంగా సమాధానం చెబుతుందన్నది ఆసక్తికరంగా మారింది. ప్రతిపక్షాలు కూడా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు, ఎన్నికల హామీల గురించి నిలదీసేందుకు సిద్ధంగా ఉన్నాయి.

### సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు21:** టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ నివాసంలో కలిశారు. ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.

## 100% సర్వే

>> సూర్యాపేట, ఖమ్మం జిల్లాలలో 90 శాతానికి పైగా సర్వే పూర్తయింది. హన్మకొండ(75.7శాతం), మెడ్చల్ మల్కాజ్‌గిరి (71.2 శాతం) మినహా మిగతా జిల్లాలలో 80 శాతానికి పైగా సర్వే పూర్తయింది. జిహెచ్ఎంసీ పరిధి లో కూడ సర్వే ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతోంది. గురువారం నాటికి జిహెచ్ ఎంసీ పరిధి లో 25,05,517 నివాసాలు సర్వే చేయల్సిసి వుండాగా 15,17,410 నివాసాలు సర్వే పూర్తిచేసి 60.60 శాతం లక్ష్యాన్ని సాధించింది. సర్వే సకాలం లో పూర్తి చేసేవిధంగా జిల్లా ఇన్ చార్జ్ అధికారులు కలెక్టర్లు ఇతర సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ముందుకు సాగుతున్నారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 21/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:21
1st Prize Rs.100000/- 429887
2nd Prize Rs.7000/- 19201
3rd Prize Rs.3500/-
06176 10750 12074 18447 45547
46957 67095 77524 83321 94625
4th Prize Rs.200/-
0837 0952 1637 2031 3539
4453 4706 7283 7409 8976
5th Prize Rs.100/-
2916 3742 3781 6669 8594
8873 8990 9204 9256 9429
6th Prize Rs.50/-
0168 1986 3808 5327 6470 8008
0263 2077 3895 5361 6512 8149
0278 2125 3902 5429 6521 8233
0298 2202 4255 5557 6540 8254
0475 2249 4307 5617 6575 8290
0479 2336 4319 5697 6594 8426
0502 2463 4384 5737 6715 8466
0506 2570 4385 5762 6864 8574
0785 2599 4565 5772 6985 8817
0835 2668 4598 5819 7174 9010
0840 2871 4676 5941 7218 9177
0859 2932 4695 6131 7252 9468
0998 2942 4828 6221 7260 9497
1511 2964 4959 6278 7435 9639
1604 3152 5010 6279 7746 9741
1660 3235 5115 6421 7847
1943 3408 5147 6439 7921

SINGAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 262928
2nd Prize Rs.7000/- 73093
3rd Prize Rs.3500/-
04909 30020 32773 36973 37119
51585 76276 78612 79984 99963
4th Prize Rs.200/-
1567 1892 1991 2549 3494
4844 5724 6279 7306 7321
5th Prize Rs.100/-
0438 1258 1507 1580 2219
2505 6421 6713 8411 9730
6th Prize Rs.50/-
0011 0947 2802 4670 6949 8876
0085 0970 2919 5121 7096 9075
0090 1001 3001 5182 7276 9124
0209 1017 3070 5186 7313 9190
0296 1390 3072 5222 7368 9380
0442 1570 3323 5291 7503 9458
0550 1602 3407 5302 7617 9659
0678 1743 3424 5327 7640 9691
0679 1795 3511 5487 7679 9742
0695 2040 3585 5678 7741 9768
0728 2140 3759 5929 7892 9795
0748 2225 3959 5963 7998 9797
0834 2270 3974 6118 8169 9849
0844 2585 4050 6553 8251 9917
0859 2594 4084 6588 8408 9951
0873 2662 4396 6617 8674
0933 2787 4514 6894 8765

ABBLE SERIES Dr No:21
1st Prize Rs.100000/- 633125
2nd Prize Rs.7000/- 91904
3rd Prize Rs.3500/-
44618 53655 55512 56616 65134
67224 67892 84843 85412 86758
4th Prize Rs.200/-
0463 1711 2015 2064 2149
3057 3062 3789 5024 7522
5th Prize Rs.100/-
0272 3589 4217 4742 5194
5585 6373 7062 7634 9510
6th Prize Rs.50/-
0207 2249 3683 5692 7319 8781
0273 2303 3948 5724 7349 8785
0419 2542 4086 5862 7572 8851
0618 2556 4118 6127 7604 8970
0840 2605 4197 6216 7643 8978
0895 2636 4327 6357 7696 9044
1132 2735 4519 6399 7753 9089
1325 2783 4553 6484 7798 9145
1455 2785 4859 6709 7845 9176
1469 2828 4892 6759 8050 9314
1508 2829 5006 6907 8131 9378
1583 2860 5044 6910 8206 9387
1724 3003 5065 6912 8367 9518
1999 3032 5312 6943 8389 9864
2027 3340 5431 6955 8419 9927
2058 3415 5441 6983 8603
2115 3669 5685 7234 8621

NALLANERAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 644190
2nd Prize Rs.7000/- 80618
3rd Prize Rs.3500/-
12242 17522 21282 28587 35718
35729 59076 59319 71343 75948
4th Prize Rs.200/-
0530 0973 2055 2245 3137
3289 3529 3853 3946 6290
5th Prize Rs.100/-
0153 0646 1291 1613 6306
6902 7780 8673 9325 9398
6th Prize Rs.50/-
0022 1441 3195 4485 6632 7839
0089 1528 3258 4820 6693 8031
0091 1699 3281 4866 6792 8089
0140 1956 3516 5157 6796 8239
0206 1987 3663 5159 7120 8331
0257 2018 3796 5174 7199 8656
0430 2357 3882 5313 7264 8946
0472 2449 3908 5413 7268 8960
0486 2597 4043 5567 7315 8994
0580 2639 4142 5581 7374 9172
0785 2644 4147 5833 7392 9270
1009 2646 4175 5933 7496 9593
1025 2746 4227 5993 7509 9700
1054 2773 4249 6132 7527 9800
1102 2914 4251 6349 7577 9825
1354 2959 4361 6553 7622
1419 3099 4479 6584 7716

KUIL SERIES Dr No:21
1st Prize Rs.100000/- 645896
2nd Prize Rs.7000/- 41318
3rd Prize Rs.3500/-
02470 02734 05224 05901 48444
49362 52073 63137 92009 96298
4th Prize Rs.200/-
0054 0285 1664 2184 2514
6380 7071 7475 7673 8427
5th Prize Rs.100/-
0186 0965 1056 2357 2457
3374 4505 4782 8111 9927
6th Prize Rs.50/-
0094 2382 3888 5320 7105 8810
0238 2653 4181 5351 7234 8824
0247 2681 4189 5372 7284 9008
0846 2841 4322 5435 7393 9058
1139 3026 4369 5565 7539 9079
1236 3038 4408 5570 7602 9085
1602 3107 4432 5800 7813 9212
1770 3171 4547 5860 8077 9239
1790 3217 4687 5885 8157 9299
1859 3247 4689 5887 8189 9410
1921 3423 4699 5890 8287 9605
1969 3471 4774 6214 8347 9637
2025 3573 4972 6373 8412 9768
2087 3679 5003 6554 8441 9776
2139 3708 5182 6717 8545 9798
2330 3835 5185 6798 8606
2365 3881 5251 6981 8731

ROSA SERIES Dr No:21
1st Prize Rs.100000/- 639154
2nd Prize Rs.7000/- 33204
3rd Prize Rs.3500/-
02774 27200 33942 35692 51451
66991 68477 86778 87038 91559
4th Prize Rs.200/-
1044 3906 4596 5761 6204
6353 6636 7689 7764 7926
5th Prize Rs.100/-
0323 2761 3037 3105 3413
5856 8076 8147 9300 9512
6th Prize Rs.50/-
0019 1564 3624 4859 7262 9079
0147 1573 3634 5020 7408 9122
0248 1801 3697 5032 7409 9221
0281 1970 3791 5047 7503 9301
0343 1977 3871 5534 7517 9324
0554 1998 3909 5617 7582 9493
0645 2024 3913 5671 7748 9503
0842 2214 4275 5755 7942 9516
0923 2514 4292 5919 8082 9540
1025 2647 4316 6036 8166 9708
1047 2784 4365 6118 8170 9732
1082 2809 4367 6211 8273 9775
1131 2918 4457 6434 8443 9819
1148 3116 4562 6743 8518 9982
1239 3153 4739 6862 8547 9986
1374 3313 4834 6926 8855
1425 3327 4845 6946 8983

KUMARAN SERIES Dr No:21
1st Prize Rs.100000/- 629535
2nd Prize Rs.7000/- 05662
3rd Prize Rs.3500/-
10072 10464 14733 32291 47671
69421 76184 77641 88608 97505
4th Prize Rs.200/-
0143 0497 0590 1457 1829
2933 6437 8263 8501 9752
5th Prize Rs.100/-
3280 3825 5799 5942 6466
7561 7855 8431 8737 8777
6th Prize Rs.50/-
0212 1712 2955 4696 7256 8784
0218 1800 2967 4727 7297 8919
0551 1876 3144 4834 7390 8963
0621 1968 3469 4877 7467 9013
0840 1978 3715 4883 7607 9047
0857 2008 3725 5090 7666 9121
0865 2028 3804 5190 7809 9141
1036 2077 3912 5439 7862 9199
1141 2278 4036 5873 7920 9200
1203 2357 4067 6572 7970 9461
1312 2387 4083 6681 8089 9520
1420 2493 4122 6685 8172 9586
1421 2601 4137 6780 8174 9864
1580 2707 4188 6789 8505 9943
1596 2792 4231 6799 8519 9992
1606 2795 4457 6924 8687
1643 2934 4609 7241 8746

VISHNU SERIES Dr No:21
1st Prize Rs.100000/- 867672
2nd Prize Rs.7000/- 54929
3rd Prize Rs.3500/-
04675 05465 18485 39065 57859
60330 71531 80929 93720 94225
4th Prize Rs.200/-
0949 1838 3556 4433 5863
5930 8958 9018 9502 9839
5th Prize Rs.100/-
1322 1343 1848 1971 2597
3351 3553 5496 5622 6502
6th Prize Rs.50/-
0034 2656 4379 5774 7471 8686
0692 2688 4430 6095 7526 8711
0738 2790 4533 6139 7625 8720
0775 2827 4587 6199 7680 8751
0878 2838 4601 6246 7783 8834
1027 3363 4708 6274 7830 8989
1059 3476 4857 6377 7858 9180
1220 3508 4966 6416 7974 9298
1233 3550 5029 6461 8058 9478
1301 3551 5049 6744 8113 9580
1303 3687 5050 6791 8117 9620
1366 3776 5079 6935 8297 9656
1792 3792 5181 6952 8458 9789
2220 4048 5224 7002 8488 9817
2404 4270 5604 7100 8508 9938
2460 4303 5643 7182 8581
2577 4347 5705 7235 8666

DEAR SERIES Dr No:21
1st Prize Rs.100000/- 368467
2nd Prize Rs.7000/- 15877
3rd Prize Rs.3500/-
05679 18882 32821 43715 54413
56923 58945 70569 73843 78652
4th Prize Rs.200/-
0067 2091 2191 2848 3530
3963 4078 4898 5475 7691
5th Prize Rs.100/-
0040 1533 2989 2995 4489
5076 5666 8240 8482 9618
6th Prize Rs.50/-
0286 1751 3307 5056 6460 8126
0305 1894 3369 5115 6462 8142
0307 1906 3417 5252 6500 8171
0367 1953 3418 5332 6571 8180
0506 1972 3564 5549 6581 8202
0551 2032 4115 5635 6584 8736
0642 2183 4166 5646 6642 9060
0905 2198 4366 5662 6673 9184
0999 2344 4591 5672 6785 9341
1184 2405 4632 5825 6863 9363
1404 2419 4699 6206 7054 9388
1516 2466 4749 6243 7134 9475
1545 2555 4781 6267 7380 9591
1565 2599 4787 6309 7398 9825
1567 3134 4824 6407 7605 9933
1659 3235 4856 6437 7625
1742 3283 4930 6438 7659

THANGAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 215281
2nd Prize Rs.7000/- 58246
3rd Prize Rs.3500/-
12508 28422 63308 76027 82278
86631 86852 91487 92408 96499
4th Prize Rs.200/-
1780 2670 2744 2798 5298
5322 5379 5573 7276 8844
5th Prize Rs.100/-
0175 2206 3017 3519 3607
6018 6236 7119 7347 9368
6th Prize Rs.50/-
0042 2020 3636 5026 6521 8758
0064 2259 3664 5188 6970 8854
0388 2318 3757 5433 7053 8971
0490 2376 3806 5578 7087 8982
0689 2409 3832 5616 7292 8985
0784 2446 3873 5765 7422 9028
0802 2655 3901 5785 7668 9093
0847 2684 3943 5959 8133 9095
1136 2975 4001 5960 8174 9107
1262 3010 4053 6043 8185 9150
1459 3124 4364 6195 8200 9306
1604 3138 4526 6206 8290 9465
1693 3259 4559 6301 8476 9838
1722 3462 4564 6445 8489 9907
1751 3541 4571 6466 8546 9936
1772 3604 4754 6513 8618
1913 3617 4768 6519 8666

SWARNALAXMI SERIES Dr No:21
1st Prize Rs.100000/- 173137
2nd Prize Rs.7000/- 95400
3rd Prize Rs.3500/-
16698 27577 38971 49704 51509
62301 62405 73633 84319 95209
4th Prize Rs.200/-
0145 0806 2096 2282 3364
4661 7410 8641 9275 9447
5th Prize Rs.100/-
2698 2721 2845 4593 5212
6251 6707 7362 7373 7522
6th Prize Rs.50/-
0014 0995 2548 4452 6715 8323
0081 1022 2724 4479 6722 8348
0090 1094 2744 4914 6741 8448
0107 1294 2771 4969 6928 8465
0152 1388 2959 5111 7021 8680
0209 1396 3020 5544 7022 8751
0266 1452 3288 5609 7092 8805
0267 1626 3440 5786 7119 9148
0391 1703 3664 5872 7574 9169
0393 1704 3731 5897 7708 9247
0475 1741 3907 5942 7713 9250
0530 1956 3923 5944 7744 9374
0552 2070 4003 6075 7803 9386
0663 2260 4042 6092 7822 9444
0728 2286 4168 6187 7884 9894
0916 2350 4210 6336 7942
0991 2389 4234 6365 8115

LION SERIES Dr No:21
1st Prize Rs.100000/- 494208
2nd Prize Rs.7000/- 83681
3rd Prize Rs.3500/-
15577 26395 37470 37920 48701
59341 59906 61838 72629 72966
4th Prize Rs.200/-
0694 2183 3013 3069 3593
5144 6540 7777 9656 9808
5th Prize Rs.100/-
0210 2444 2669 4197 7373
7793 7954 8452 9020 9613
6th Prize Rs.50/-
0022 2128 3804 5453 6919 7884
0028 2193 3830 5518 6946 7932
0049 2242 3915 5759 7010 7992
0356 2520 3961 5815 7182 8130
0429 2545 3998 5895 7378 8502
0439 2715 4128 5997 7385 8630
0451 2719 4395 6199 7401 8745
0480 2815 4443 6393 7439 8792
0798 3014 4449 6405 7517 8857
1086 3018 4599 6427 7595 8963
1173 3247 4638 6603 7628 9041
1411 3282 4743 6626 7690 9109
1673 3344 4921 6732 7785 9379
1758 3370 5069 6744 7811 9775
1815 3422 5215 6806 7818 9854
1859 3501 5284 6864 7847
2026 3671 5365 6913 7859

## బిఆర్ఎస్ గిరిజన రైతు ధర్నాకు హైకోర్టు గ్రీన్‌సిగ్నల్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 21:** బీఆర్ఎస్ గిరిజన రైతు ధర్నాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నెల 25వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ధర్నా చేసుకునేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. వెయ్యి మంది రైతులతో ధర్నాకు అనుమతి లభించింది. అయితే మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గిరిజన రైతు ధర్నా వాస్తవానికి ఇవాళ చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. కానీ పోలీసులు అనుమతించలేదు. దీంతో గిరిజన రైతు ధర్నాకు అనుమతి ఇవ్వాలని బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించింది. మొదట బిఆర్ఎస్ ధర్నాకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోగా.. మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో అన్ని వీధుల్లో జిల్లా ఎస్పీ సుదీర్ ఆధ్వర్యంలో పోలీసుల బలగాలు కవాతు నిర్వహించాయి. ప్రజా పాలనలో కనీసం ధర్నా చేయడానికి కూడా అనుమతించడం లేదంటై ప్రభుత్వ తీరుపై కోర్టును ఆశ్రయించారు.



## కాగ్ చీఫ్‌గా సంజయ్‌మూర్తి ప్రమాణం

**న్యూఢిల్లీ, నవంబరు 21:** ఉన్నత విద్యాశాఖ మాజీ కార్యదర్శి సంజయ్‌మూర్తి కంట్రోలర్ ఆడిటర్ జనరల్‌గా బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంజయ్‌మూర్తిచేత ప్రమాణం చేయించారు. 1989 బ్యాచ్ హిమాచల్‌ప్రదేశ్ కేడర్ ఐఎఎస్ అధికారి అయిన మూర్తి ప్రస్తుతం ఉన్న గిరిష్‌చంద్ర ముర్ము స్థానంలో నియమితులయ్యారు. రెండురోజుల క్రితమే సంజయ్ మూర్తిని కాగ్‌గా నిమమిస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. గిరిష్‌చంద్రముర్ము పదవీకాలం బుధవారంతో ముగి సింది. రాష్ట్రపతిభవన్ గణతంత్ర మండప్‌లో భారత కాగ్‌గా సంజయ్ మూర్తి ప్రమాణంచేసారు. ఉపరాష్ట్రపతి జగదీప్‌ధన్‌ఖడ్, కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్రప్రధాన్, కేంద్రవాణిజ్య శాఖ మంత్రి పియూష్‌గోయల్ తదితర ప్రముఖులు ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు.

## మళ్లీ పురుగుల అన్నమే..

### సిఎం సీరియస్ అయినా మారని తీరు

### విచారణకు వెళ్లిన అధికారులకు సేమ్‌సీన్ రిపీట్

### మాగనూరు ఘటనపై ఎంఇఒ, ఇన్‌చార్జి హెచ్‌ఎం సస్పెన్షన్, వంట ఏజెన్సీ రద్దు

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిన సీఎం రేవంత్‌రెడ్డి సీరియస్ అయినా మాగనూరు పాఠశాల పరిస్థితి, అధికారుల తీరు మారలేదు. మధ్యాహ్నా భోజనం వికటించి సుమారు 110మంది పైగా విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకున్నారు. బుధవారం నారాయణపేట జిల్లా మాగనూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నా భోజనం తర్వాత విద్యార్థులు ఒక్కక్కరుగా అస్వస్థతకు గురి కావడంతో సీరియసగా ఉన్న 15మంది విద్యార్థులను మహబూబ్‌నగర్ జిల్లా దవాఖానకు తరలించిన సంగతి తెలిసిందే. గురువారం మాగనూరు మండల జెడ్పీ ఉన్నత పాఠశాలలో మళ్లీ సేమ్ సీన్ రిపీట్ అయ్యింది. గురువారం అధికారుల సమక్షంలో మధ్యాహ్నా భోజనం వడ్డించగా అందులోపూ పురుగులే దర్శనమివ్వడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే మళ్లీ వండించి సుమారు మధ్యాహ్నాం 3గంటల ప్రాంతంలో విద్యార్థులకు వడ్డించారు. ఈ ఘటనకు సంబంధించి సీఎంవోనే పూర్తి నివేదిక అందజేయమని కోరారు. ఈమేరకు ఎంఈవో మురళీధర్‌రెడ్డి, ఘటన జరిగే సమయంలో ఇన్‌చార్జిగా ఉన్న బాబురెడ్డిని సస్పెండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలుస్తున్నది. అయితే తమ ఉపాధ్యాయులు తిరిగి తమకు కావాలని కోరుతూ విద్యార్థులు రోడ్డుపై కాసేపు భైటాయించారు. పోలీసులు విద్యార్థులకు నచ్చజెప్పడంతో ఆందోళన విరమించారు.

## అదానీ గ్రూప్ ప్రాజెక్టు ఒప్పందాలు రద్దు చేసిన కెన్యా



**నైరోబి, నవంబరు 21:** అమెరికాలో ఆర్థిక నేరాల అభియోగాలు నమోదయిన ఆదాని గ్రూప్‌కు సంబంధించిన ప్రాజెక్టులను తమ దేశంలో రద్దుచేస్తున్నట్లు కెన్యా అధ్యక్షుడు విలియమ్ రూటో ప్రకటించారు. అమెరికాలో గౌతమ్ ఆదానిపై కేసునమోదయిన క్రమంలో తమదేశంలోచేపట్టిన ఎయిర్‌పోర్టు కాంట్రాక్టు సహా విద్యుత్‌సరఫరా లైన్ల కాంట్రాక్టును కూడా రద్దుచేస్తున్నట్లు కెన్యా అధ్యక్షుడు గురువారం ప్రకటించారు. విద్యుత్‌సరఫరా లైన్ల నిర్మాణానికి ప్రభుత్వప్రైవేటు భాగస్వామ్యం కింద 30 ఏళ్లకు కెన్యాసర్కారు 736 మిలియన్ డారల్లకు అదానిగ్రూప్‌తో ఒప్పందంచేసుకుంది. కెన్యాలోని ప్రధాన విమానాశ్రయమైన జోఒమో కెన్యాట్టా అంతర్జాతీయ విమానాశ్రయ అభివృద్ధికోసం అదానికి అప్పగించేందుకు రంగం సిద్ధం కాగా ప్రజలనుంచి వ్యతిరేకత వ్యక్తం అయింది. దీనిపై నిరసన ప్రదర్శనలు కూడా జరిగాయి. దీనితో తాత్కాలికంగా ఈ ప్రాజెక్టునిలుపుదలచేసిన అక్కడి ప్రభుత్వం తాజాగా పూర్తిగారద్దుచేస్తూ నిర్ణయించింది. తమ దేశ దర్యాప్తు ఏజెన్సీల సమాచారంతోపాటు తమ భాగస్వామ్య మిత్రదేశాల నుంచి కూడా సమాచారం ఉన్నందున ప్రాజెక్టులనురద్దుచేసుకుంటున్నట్లు రూటో వెల్లడించారు. రవాణా, ఇంధన మంత్రిత్వశాఖలకు కూడా ఆదేశాలు జారీచేసామన్నారు.

# ఫోరెన్సిక్ సైన్స్ లాబోరేటరీ పనితీరు భేష్

### సిడిటిఐ శిక్షణా తీరును అభినందించిన కేంద్రమంత్రి బండి సంజయ్‌కుమార్

### సిఎఫ్ఎస్ఎల్, ఎన్ఎఫ్‌సిఎల్, సిడిటిఐ సంస్థలను సందర్శించిన కేంద్రమంత్రి

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** భారతదేశంలో ఎక్కడ ఎలాంటి నేరాలు జరిగినా నిందితులను పట్టుకునేందుకు దోహదపడే వ్యవస్థ సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబోరేటరీ (సిఎఫ్ఎస్ఎల్)అని కేంద్ర హోం శాఖ సహాయమంత్రి మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. హత్యలు, అత్యాచారాలు, దొంగతనాలతో పాటు నార్కొటిక్, సైబర్, మనీ లాండరింగ్ నేరాలకు పాల్పడిన దోషులను పట్టుకునేందుకు దోహ దపడేలా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలతో సిఎఫ్ఎస్ఎల్ సంస్థను తీర్చిదిద్దిందని పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్‌తో కలిసి హైదరాబాద్ రామాంతాపూర్‌లోని సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబోరేటరీ(సిఫ్ఎస్ఎల్), నేషనల్ సైన్స్ ఫోరెన్సిక్ లాబోరేటరీ(ఎన్‌సిఎఫ్ఎల్), సెంట్రల్ డిటెక్టివ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (సిడిటిఐ) సంస్థలను కేంద్రమంత్రి సందర్శించారు. రెండున్నర గంటలపాటు అక్కడే గడిపారు. ఆయా సంస్థల్లోని ప్రతి విభాగానికి వెళ్లి పరిశీలించారు. అధికారులతో సమావేశమై ఆయా విభాగాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. దక్షిణ భారత దేశంలోనే ప్రతిష్టాత్మకమైన ఈ సంస్థలు హైదరాబాద్‌లో ఉండటం గర్వకారణమన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాల నుండి వేలాది కేసుల పరిష్కారానికి ఈ సంస్థలను సంప్రదించడంతోపాటు నేర పరిశోధనకు అవసరమైన ప్రామాణిక పత్రాలను సిఎఫ్ఎల్ఎల్ అందజేస్తోందని అధికారులు కేంద్రమంత్రికి వివరించారు. సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ సంస్థ జాతీయ విభాగం డైరెక్టర్ ఎస్.కె.జైన్, హైదరాబాద్ ఇంఛార్జ్ రాజీవ్ గిరోటీలు బండి సంజయ్‌కి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులతో సమావేశమైన కేంద్ర మంత్రి సిఎఫ్ఎస్ఎల్ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. డిజిటల్ ఫోరెన్సిక్ డివిజన్, ఆక్సిజన్ ఫోరెన్సిక్ డివిజన్, డిఎన్ఏ, బయాలజీ డివిజన్, నార్కోటిక్, కెమిస్ట్రీ డివిజన్, ఫిజిక్స్ డివిజన్, సైకాలజీ డివిజన్ తోపాటు డాక్యుమెంటేషన్ డివిజన్లను సందర్శిం చారు. క్లిష్లమైన కేసుల పరిష్కారంలో అనుస రిస్తున్న విధానాలను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్ కార్యా చరణపై అధికారులను అడిగి తెలుసు కోవడంతోపాటు కేంద్రం నుండి అవ సరమైన సహాయ సహకారాలను అందించేందుకు తగిన ప్రతిపాదనలను కోరారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండిసంజయ్, ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్‌లు సంస్థ ఆవరణలో మొక్కలు నాటారు. అదేవిధంగా ఎన్‌సిఎఫ్ఎల్, సిడిటిఐ సంస్థలను కేంద్రమంత్రి సందర్శించారు. అక్కడ సైతం ప్రతి విభాగాన్ని సంద ర్శించారు. అధికారులతో సమావేశమయ్యారు. ఆయా



సంస్థల పనితీరుపై సంబంధిత శాఖ అధికారులు పవర్ పాయింట్ ఇచ్చారు. పోలీసులకు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు, న్యాయ వాదులకు ఇప్పటివరకు 39,167 మందికి సిడిటిఐ అధికారులు ప్రత్యేక శిక్షణ ఇవ్వడంతోపాటు సైబర్ నేరాలపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కల్పిస్తున్న విషయాన్ని తెలుసుకున్న కేంద్రమంత్రి సంస్థ అధికా రులను అభినందించారు.

## ఫిబ్రవరి 15 నుంచి సిబిఎస్ఇ టెన్త్, ఇంటర్ పరీక్షలు

### మార్చి 18తో ముగియనున్న టెన్త్ ఎగ్జామ్స్

### ఏప్రిల్ 4తో ఇంటర్ పరీక్షలు ముగింపు

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(సీబీఎస్ఈ) అధ్వర్యంలో నిర్వహించే 10, 12 తరగతుల వార్షిక పరీక్షలు ఫిబ్రవరి 15 నుంచి ప్రారంభం కానున్నాయి. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను సీబీఎస్ఈ ప్రకటించింది. ఫిబ్రవరి 15 నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలు మార్చి 18 వరకు కొనసాగనుండగా.. 12వ తరగతి పరీక్షలు ఏప్రిల్ 4తో ముగియనున్నాయి. ఇందుకు సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను బోర్డు ప్రకటించింది. సీబీఎస్‌సీ 10, 12వ తరగతి పరీక్షలు ఫిబ్రవరి 15 నుంచి ప్రారంభమవుతాయని సీబీఎస్ఈ బుధవారం అర్ధరాత్రి జారీ చేసిన నోటిఫికేషన్‌లో పేర్కొంది.

10వ తరగతి పరీక్షలు మార్చి 18న ముగుస్తాయని, 12వ తరగతి పరీక్షలు ఏప్రిల్ 4, 2025న ముగుస్తాయని బోర్డు ప్రకటించింది. 86 రోజుల ముందుగానే డేట్‌షీట్‌ను సీబీఎస్ఈ జారీ చేయడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం ప్రకటిస్తున్నారు. ఒక విద్యార్థి ఎంచుకున్న రెండు సబ్జెక్టులు ఒకే తేదీకి రాకుండా చూసేందుకు కనీసం 40,000 సబ్జెక్ట్ కాంబినేషన్‌ను దృష్టిలో ఉంచుకుని డేట్‌షీట్ తయారు చేయబడిందని సీబీఎస్ఈ ఎగ్జామ్ కంట్రోలర్, సన్యామ్ భరద్వాజ్ నోటిఫికేషన్‌లో తెలిపారు. పరీక్షలు ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1.30 వరకు జరుగుతాయని స్పష్టం చేసింది. ఈ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు పూర్తి వివరాలకు అధికారిక వెబ్‌సైట్ చూడొచ్చని బోర్డు పేర్కొంది. పరీక్షల వ్యవధి సబ్జెక్టుల ఆధారంగా మారుతూ ఉంటుంది. సబ్జెక్ట్ అవసరాలకు తగ్గట్టుగా 2 లేదా 3 గంటలు ఉంటుంది.

ఫిజిక్స్, మ్యాథ్స్, కెమిస్ట్రీ, బిజినెస్ స్టడీస్ వంటివాటికి మూడు గంటలు ఉంటుంది. టూరిజం, డ్యాన్స్ వంటి ప్రత్యేక వృత్తిపరమైన సబ్జెక్టులకు రెండు గంటల టైమ్ ఇస్తారు. భారత దేశంతోపాటు విదేశాల్లోని 8,000 పాఠశాలల నుండి సుమారు 44 లక్షల మంది విద్యార్థులు ఈ సంవత్సరం 10, 12 తరగతుల బోర్డు పరీక్షలకు హాజరుకానున్నట్టు తెలుస్తోంది.

## లగచర్ల ఘటనలో పోలీసులపై హైకోర్టులో పట్నం శృతి కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 21:** లగచర్ల ఘటనలో పోలీసులపై హైకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైంది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా తన భర్త పట్నం నరేందర్ రెడ్డిని అరెస్టు చేశారని సతీమణి పట్నం శృతి గురువారం హైకోర్టులో పిటిషన్ ధాఖలు చేశారు. దీనిపై పోలీసులపై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాలని పట్నం శృతి పిటిషన్‌లో పేర్కొన్నారు. ఒక వ్యక్తిని అరెస్టు చేసే సమయంలో అనుసరించాల్సిన నిబంధనలు పాటించలేదని పేర్కొన్నారు. డి.కె.బసు కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును శృతి పిటిషన్‌లో వెల్లడించారు. ప్రతివాదులుగా ఐజి వి.సత్య నారాయణ, వికారాబాద్ ఎస్పి కె.నారాయణరెడ్డి, బొమ్మరాస్పేట ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌రెడ్డి, ఎస్ఐ మహమ్మద్ అబ్దుల్ రవూఫ్ చేర్చారు. పోలీసులపై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాలంటూ పట్నం శృతి కోరారు. మరి దీనిపై హైకోర్టు ఎలా స్పందిస్తుంది అనే దానిపై ఉత్కంఠ నెలకొంది. లగచర్ల ఘటనపై పట్నం మహేందర్ రెడ్డిని పోలీసులు అదుపులో తీసుకున్న విషయం తెలిసిందే. లగచర్లలో భూసేకరణకు సంబంధించిన విచారణకు వెళ్లిన కలెక్టర్, ఇతర అధికారులపై దాడికి పాల్పడిన ఘటనలో ఎ1గా ఉన్న మాజీ ఎంఎల్ఎ పట్నం నరేందర్ రెడ్డి కీలక పోషిం చారంటూ పోలీసులు అదుపులో తీసుకున్నట్లు వెల్లడించారు. ఎ2గా ఉన్న సురేశ్ ఇతర నిం దితులను నైతికంగా సహకరించారనే ఆరోప ణలున్నాయి. అయితే సురేష్‌తో దాదాపు 89 సార్లు ఫోన్ కాల్స్ మాట్లాడారని తెలిపారు. ఈ ఘటన త రువాత నుం డి సు రేష్ పరా రీలో ఉండగా, పోలీసులు అతడి కోసం ముమ్మరంగా గాలించారు. తాజాగా సురేష్ స్వయం గా పోలీసుల ఎదుట లొంగిపోవడం గమనార్హం. సురేష్ లొంగిపోవడంతో లగచర్ల ఘటనపై తదుపరి పరిణామాలపై ఆసక్తి నెలకొంది. పోలీసులు ఆరోపించినట్లుగా సురేష్ ఎవరి పేర్లు బయటపెడతాడు అన్న ఉత్కంఠ నెలకొంది.

## ఇజ్రాయెల్ ప్రధాని అరెస్టుకు అంతర్జాతీయ కోర్టు వారంట్



**హేగ్, నవంబరు 21:** ఇజ్రాయెల్‌ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహుపై అంతర్జాతీయ క్రిమినల్‌కోర్టు అరెస్టు వారంట్ జారీచేసింది. ఆయనతోపాటుమాజీ రక్షణ మంత్రి యోఆవ్ గల్లాంట్‌పైనా అరెస్టు వారంట్ జారీ అయింది. గాజాలోయుద్ధనేరాలు మానవత్వానికి వ్యతిరేక చర్యల ఆరోపణలపై ఈ ఇద్దరిపైనా ఐసిసి అరెస్టువారంట్‌జారీచేసింది. గాజా, లెబనాన్‌లలో జరిగిన వైమానిక భూతల దాడుల్లో యుద్ధనేరాలకు పాల్పడిందని హేగ్ న్యాయస్థానం అభియోగాలునమోదుచేసింది. హమాస్, హెజ్‌బొల్లాలతో జరిగిన యుద్ధంలోనే నియమనిబంధనలు ఉల్లంఘించి నేరాలు చేసిందని అంతర్జాతీయ న్యాయస్థానం అభియోగాలు. హమాస్ మిలిటరీ హెడ్‌మహ్మద్ డైయిఫ్‌పైనా హేగ్ కోర్టు అభియోగాలు నమోదుచేసింది. అంతేకాకుండా వీరందరినీ అరెస్టు చేయాలని ఆదేశించింది. 2023 అక్టోబరు ఎనిమిదవ తేదీనుంచి 2024 మే 20వ తేదీవరకూ జరిగిన దండయాత్రలు, సైనికచర్యలు, యుద్ధకాండల్లో యుద్ధ నేరాలకు పాల్పడిందని, అందువల్ల వీరి అరెస్టు అనివార్యమని వెల్లడించింది. అంతేకాకుండా గాజాలో పౌరులకు ఆహారం, నీరు ఔషధ సరఫరాలపై ఆంక్షలు విధించారని వెల్లడించింది. దీనివల్ల మరింతగా మానవ సంక్షోభం తీవ్రతరం అయి మరణాలకు దారితీసిందని వెల్లడించింది. ఎందరో చిన్నారులు బాధితులుగా మారారని ఆరోపించింది. ఇందుకు సంబంధించి తగినన్ని ఆధారాలుకూడా సేకరించామన్నారు. కాగా తనపై అరెస్టు వారంట్ జారీకావడాన్ని నెతన్యాహు ఖండించారు. అవి అసంబద్ధమైన తప్పుడు చర్యలనివాటిని తిరస్కరిస్తున్నట్లు ఇజ్రాయెల్‌ప్రధాని వెల్లడించారు. గాజాలో ఇజ్రాయెల్ యుద్ధంతప్ప మరేమీ చేయడంలేదన్నారు.

### మత్స్యకార దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎపి మాజీ సిఎం జగన్

**విజయవాడ,నవంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** మత్స్యకార దినోత్సవ శుభాకాంక్షలు మాజీ సీఎం జగన్ ఎక్స్‌వేదికగా తెలిపారు. మత్స్యకారుల సంక్షేమం కోసం మన ప్రభుత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. సముద్రంపై వేటకు వెళ్లే మత్స్యకారుల స్థితి గతులను మెరుగుపరచాలనే లక్ష్యంతో రూ. 3,767.48 కోట్లతో 10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్ ల్యాండింగ్ కేంద్రాల నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. వేట నిషేధ సమయంలో దాదాపు 1,23,519 మత్స్యకార కుటుంబాలకు రూ. 10వేల చొప్పున ఆర్థిక సాయం చేశాం. సబ్సి డీపై డీజిల్‌లు అందించాం. ఇలాంటి ఎన్నో కార్య క్రమాలు చేపట్టాం. ప్రపంచ మత్స్య కారుల దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని గంగ పుత్రులందరికీ మత్స్యకార దినోత్సవ శుభాకాంక్షలు అని తెలిపారు.

## తిరుమల తరహాలో తిరుచానూరు అమ్మవారి బ్రహ్మోత్సవాలు

### భక్తులకు అసౌకర్యం లేకుండా సేవలు

### టిటిడి ఇఒ శ్యామలరావు

**తిరుమల,నవంబరు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు తరహాలోనే తిరు చానూరు శ్రీపద్మావతిఅమ్మవారి బ్రహ్మోత్సవాలు అంగరంగవైభవంగా నిర్వపి ాస్తామని టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో ముఖ్య ఘట్టాలైన గజ వాహనం, గరుడ వాహనం, చివరగా డిసెంబర్ 6వ తేదీ వంచమీతీర్థంకు విచ్చే సే అశేష భక్తులకు అసౌకర్యం లేకుండా సేవలంది



స్తామన్నారు. పద్మావతిఅమ్మవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లుపై గురువారం సాయంత్రం టిటిడి పరిపాలన భవనంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ శ్రీధర్, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, సిఇ సత్యనారాయణ,డిప్యూటీ ఇఒ గోవిందరాజన్, అర్చకులతో కలసి విస్తృత ఏర్పాట్లు, సౌకర్యాలపై సమీక్షించారు. తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు ఈనెల 28వతేదీ నుండి డిసెంబర్ 6వతేదీ వరకు వైభవంగా నిర్వహించనున్నామన్నారు. అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన పంచమీతీర్థం రోజు భక్తులకు చక్కటి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆలయ మాఢవీధుల్లో హోల్డింగ్ పాయింట్లలో ఉండి వేచివుండే భక్తులకు మంచినీరు. అల్పాహారంతోబాటు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచాలన్నారు.పారిశుధ్యం విషయంలో టిటిడి ఆరోగ్యశాఖ సిబ్బంది, తిరుచానూరు పంచాయతి అధికారులతో సమన్వం చేసుకోవాలన్నారు. వైద్యవిభాగం అధికారులు ప్రథమచికిత్సా కేంద్రాలను ,అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచుకునేలా చూడాలన్నారు. భక్తులందరికీ అన్నప్రసాదం విరివిగా అందేలా సిబ్బంది సేవలందించాలన్నారు. ఆలయం మాఢవీధులు సుందరంగా తీర్చిదిద్దేపనులు వేగంగా చేయాలన్నారు.

## విమానప్రయాణికులకు అదనపు శ్రీవాణి టిక్కెట్లు

**తిరుమల,నవంబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** దేశవిదేశాల నుండి తిరుమలకు విమానంలో వచ్చే ప్రయాణీకుల సౌలభ్యం కోసం జారీచేస్తున్న శ్రీవాణిట్రస్ట్ దర్శనాల కోటాను టిటిడి పెంచింది. ఇప్పటివరకు రోజువారీగా ఆఫ్‌లైన్‌లో వందటిక్కెట్లు కేటాయిస్తున్న టిటిడి అధికారులు అవసరాల నిమిత్తం మరో వంద టిక్కెట్లను రేణిగుంట విమానాశ్రయంలో జారీచేసేలా చూస్తున్నారు. గురువారం ఉదయం నుండి ఈ అదనపు టిక్కట్ల కోటాను టిటిడి విడుదల చేసింది. శ్రీవాణి ట్రస్ట్ టిక్కెట్ల కోటాను పెంచాలని తాజాగా టిటిడి బోర్డు సమావేశంలో నిర్ణయించారు. దీనిపై అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆదేశాలతో తిరుపతి విమానాశ్రయంలో ఇకనుండి రోజుకు 200 శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ టిక్కెట్లు అందుబాటులో ఉంటాయి. ప్రయాణీకులు విమాన బోర్డింగ్ టిక్కెట్ ఆధారంగా ఈ టిక్కెట్లు పోందవచ్చు.

## శ్రీకాళహస్తి విద్యుత్ సబ్‌డివిజన్‌లో స్మార్ట్ మీటర్లు ఏర్పాటు

**శ్రీకాళహస్తి,నవంబరు 21 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో విద్యుత్ శాఖ ముందుకు వెళుతున్నారు. ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి విద్యుత్ సబ్‌డివిజన్‌లోని శ్రీకాళహస్తి అర్బన్‌లో 39వేల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి.ఇందులో కేటగిరి 1 అంటే డొమెస్టిక్, కేటగిరి 2 అంటే కమర్షియల్, కేటగిరి 3లో రైసు మిల్లులు ఉన్నాయి. గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన స్మార్ట్ మీటర్ల ఏర్పాటు పుణ్యక్షేత్రంలోని శ్రీకాళహస్తి అర్బన్‌లో అమలు చేస్తున్నారు. విద్యుత్ శాఖ గత ప్రభుత్వ హాయాంలో రూ.14కోట్లువెచ్చించి నాలుగుమాడావీధుల్లో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్‌ను ఏర్పాటు చేసారు. భవిషత్తులో విద్యుత్ పోల్స్ కనబడకూడదనే యోచనతో అప్పటి ఎంఎల్ఏ విద్యుత్‌శాఖాధికారులపై వత్తిడి తెచ్చి నిధులు సాదించారు.

# లగచర్లకు ఎర్రజెండాలు



రైతులతో మాట్లాడుతున్న వామపక్ష పార్టీల నేతలు

### మేమున్నామని వామపక్ష నాయకుల భరోసా

### తావు ఇడుస్తే సావు వస్తదని బాధితుల వేడుకోలు

### సంక్షేమంతో పాలించండి.. సంక్షోభంతో కాదు

### ప్రభుత్వానికి వామపక్ష నేతల హితవు

**దుద్యాల్, ప్రభాతవార్త:** మండలంలోని లగచర్లలో ఈ నెల 11న కలెక్టర్, అధికారులపై దాడి ఘటన నేపథ్యంలో గురువారం లగచర్ల, రోటిబండ తాండా, పులిచెర్లకుంట తాండాలను వామపక్ష పార్టీల నేతలు సందర్శిం చారు. దేశమంతా లగచర్ల గురించి మాట్లాడుతున్నదని, ఈ ప్రాంతంలో ఏమి జరుగుతుందో వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని హైదరాబాద్ నుండి పది కమ్యూనిస్ట్ పార్టీల నేతలు ఇక్కడికి వచ్చాయన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, వివిధ పార్టీల నేతలు పాశ్య పద్మ, పాపన్న, గోవర్ధన్, ఎస్ఎల్ పద్మ, విజయలక్ష్మి పండిత్, కె.రమా తదితరులు జరిగిన సంఘటన గురించి రైతులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. మీ భూములు ప్రభుత్వం సేకరిస్తుందని మీకు ఎలా తెలుసని తమ్మినేని వీరభద్రం అడగగా.. బ్యాంకులో లోన్లు ఇవ్వట్లేదు. ఎందుకంటే మీ భూమి గవర్నమెంట్ తీసుకుంటుందని చెప్పారని అన్నారు. కోట్లు ఇచ్చిన భూములు ఇవ్వమని బస్తా బియ్యం పండిన అదే గంజినీళ్లు తాగి బతుకుతాం అన్నారు. మా భూములు పోతే దుద్యాల దగ్గర మీటింగ్ ఎందుకు పెట్టారని, కలెక్టర్ గో బ్యాక్.. గో బ్యాక్.. అని నినాదాలు చేశామని, అక్కడ కొంత తోపులాట జరిగిందని, కానీ కలెక్టర్ పై దాడి అని అర్ధరాత్రి కరెంటు, ఇంటర్‌నెట్ సేవలు నిలిపి వేసి అరెస్టులు చేసారన్నారు. తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ, కలెక్టర్ గో బ్యాక్ అనడం తప్పు కాదని, సమర్థిస్తూ, చేయి చేసుకోడాన్ని ఖండిస్తున్నామన్నారు. రెండు పంటలు పండే భూములను ప్రజాఆమోదం లేకుండా తీసుకోవడానికి చట్టం ఒప్పుకోదన్నారు. వామపక్ష ఎర్ర జెండాలు మీ వెంట ఉంటాయన్నారు. వాస్తవాలను దాచిపెట్టి దాడిగా టిఆర్ఎస్ వాళ్ల కుట్రగా చూపెడుతూ రాజకీయం చేయాలనుకుంటే తప్పు అన్నారు. కొడంగల్ ఎత్తిపోతల పథకం కోసం 350 కిలోమీటర్లు పాదయాత్ర చేశామని, కీర్తిశేషులు కొత్తకోట దయాకర్‌రెడ్డి కూడా ఆరోజు తమ వెంట నడిచార న్నారు. పది వామపక్ష పార్టీలు ఉమ్మడి మెమోరాండం తయారుచేసి ముఖ్యమంత్రికి విన్నవిస్తామని, ఫార్మా విరమణ కోసం ఒప్పిస్తామన్నారు.

# విశాఖను ఐటి హబ్‌గా తీర్చిదిద్దేందుకే డేటా సెంటర్ పాలసీ రూపకల్పన

### ఎపి ఐటి మంత్రి నారా లోకేష్

**విజయవాడ,నవంబరు 21, ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దేందుకే డేటా సెంటర్ పాలసీని కూడా రూపకల్పన చేసామని ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు.ఆయన అసెంబ్లీ ప్రశ్నోత్తకాల సమయంలో విశాఖపట్నంలో ఐటీ అభివృద్ధిపై శాసనసభ్యుల ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఒకే రాష్ట్రం ఒకే రాజధాని అనే నినాదం కూటమి ప్రభుత్వానిదని లోకేశ్ స్పష్టం చేశారు. ఏపీలో 5 లక్షల ఐటీ ఉద్యోగాలు తేవడమే తన టార్గెట్ అని చెప్పారు. అదే సమయంలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందేలా ప్రణాళికలు చేస్తున్నామని వెల్లడించారు. విశాఖను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దుతామని గతంలోనే హామీ ఇచ్చామని గుర్తుచేశారు. దాని కోసమే డేటా సెంటర్ పాలసీనీ కూడా రూపకల్పన చేశామని ఆయన వివరించారు.గత ప్రభుత్వ పాలనలో పరిశ్రమలు, ఐటీ కంపెనీలకు సంబంధించిన ఒక్క కాన్ఫరెన్స్ కూడా నిర్వహించలేదని లోకేశ్ విమర్శించారు. వైఎస్సార్సీపీ హ యాంలోని ఐటీ మంత్రి గుడ్డుకోడి అంటూ వ్యాఖ్యలు చేశారని చెప్పారు. పొరుగు రాష్ట్రాల్లో ఏపీ ఐటీ మంత్రి ఇలా ఉంటారా అంటూ కూడా గతంలో కొందరు మాట్లాడారన్నారు. గడచిన ఐదు నెలల్లో చాలా ఐటీ సంస్థలతో సమావేశాలు నిర్వహించామని లోకేశ్ తెలిపారు.ఖిమూడు నెలల్లో టీసీఎస్ సంస్థ విశాఖలో క్యాంపస్ ఏర్పాటు చేస్తుంది. విశాఖలో ఐటీ ఎకో సిస్టం ఏర్పాటు కోసం ప్రభుత్వం తరఫున ప్రయత్నాలు చేస్తున్నాం. డేటా సెంటర్లు హైదరాబాద్, ముంబయి, చెన్నై లో మాత్రమే ఉన్నాయి. డేటా సెంటర్లపై 300 బిలియన్ డాలర్లు వ్యయం చేస్తున్నాం. టీడీపీ తెచ్చిన డేటా సెంటర్ పాలసీ ప్రకారం అవి వస్తే విశాఖ ప్రపంచ డేటా సెంటర్ అయి ఉండేది.ఖి అని లోకేశ్ పేర్కొన్నారు.ఐటీ కంపెనీలు రావాలంటే సామాజిక మోలిక సదుపాయాలు కూడా ఉండాలి. అందుకే భోగాపురం లాంటి అంతర్జాతీయ విమాత్వరలోనే రాష్ట్రంలో ఐటీ పాలసీ కూడా తీసుకురానున్నాం. అదానీతో పాటు కొన్ని కంపెనీలు విశాఖకు వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నాయి. డేటా సెంటర్లకు సంబంధించిన ఓ జాతీయస్థాయి ఫ్రేమ్ వర్క్ రూపకల్పన జరుగుతోంది.


వచ్చే మూడు నెలల్లో విశాఖలోని ఐటీ హిల్స్పై డేటా సెంటర్లు వస్తాయి. నిక్సీ సంస్థతో మాట్లాడుతున్నాం, సింగపూర్ నుంచి సీ ల్యాండింగ్ ఇంటర్నెట్ కేబుల్ తీసుకువచ్చేలా ప్రయత్నం చేస్తున్నాంఖి అని లోకేశ్ వ్యాఖ్యానించారు.టీసీఎల్, ఫాక్సాన్ సంస్థలన్నీ రాయలసీమ ప్రాంతానికే వచ్చాయని లోకేశ్ చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఐఐటీ సహా వివిధ సంస్థలు ఇక్కడ నెలకొల్పాయని గుర్తుచేశారు.

దూరంగా ఉన్నా ఎప్పుడూ మనసులో ఉండేవారు నిజంగా దగ్గరగా ఉన్నట్లే, దగ్గరగా ఉన్నా ఎప్పుడూ మనసులో లేనివారు దూరంగా ఉన్నట్లే.

-చాణక్యుడు

# అణుయుద్ధానికి సమాయత్తమేనా?

ఒకే ఒక్కరోజు జరిగిన పరిణామాలు ప్రపంచం అణుయుద్ధంలో కూరుకుపోతుందా?అనే సందేహాలు ప్రపంచ దేశాలను, మేధావుల్ని సైతం ఆందోళనలో పడేశాయి. అణ్వాయుధాల వినియోగానికి సైతం రష్యా అధినేత పుతిన్ గ్రీన్‌సిగ్నల్‌ఇచ్చారన్న వార్తలు ప్రపంచ దేశాలను కుదిపేస్తున్నాయి. ఇంతకు ముందు రెండు ప్రపంచ యుద్ధాలను చూసిన భరత ఖండం యావత్తూ కళ్లెదుట జరుగుతున్న వాస్తవాలను జీర్ణించుకోలేని పరిస్థితి తలెత్తింది. వైరం ఎలాంటిదైనా దాని పర్యవసానాలు అతి భీకరంగా ఉంటాయన్నది ప్రపంచ చరిత్ర వెల్లడించిన అంశాలు అందరికీ విదితమే. ఉక్రెయిన్, రష్యాల వివాదం ఈనాటిది కాకపోయినా ఆయా దేశాల మధ్య వైరంలో, పోరులో ఎవరూ వెనక్కి తగ్గడం లేదు. ప్రపంచానికంతకూ పెద్దన్నగా భావించే అమెరికా నిర్ణయాలే పుతిన్ సమరోత్సాహానికి కారణమయ్యాయని చెప్పకనే చెబుతున్నాయి. ఇటీవల అమెరికా ఎన్నికలలో 'ట్రంప్' అధ్యక్షునిగా ఎన్నికవగానే ఆయన ప్రచారంలో ప్రవచించినట్లు ఉక్రెయిన్, రష్యాల మధ్య సయోధ్య కుదర్చగలరన్న సంకేతాలు ప్రపంచ ప్రజానీకానికి వెళ్లాయి. ఆయన జనవరి నెలలో కానీ అధ్యక్ష పీఠాన్ని ఎక్కే పరిస్థితి లేదు. ఈలోగా ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ రష్యాలోని సుదూర లక్ష్యాలను కొట్టే విధంగా, సుదూర క్షిపణులను వినియోగించుకునేందుకు ఉక్రెయిన్ అధ్యక్షుని జెలెన్‌స్కీకి అనుమతిచ్చారు. వాస్తవానికి బైడెన్ నిర్ణయం తొందరపాటు అనే చెప్పాలి. ప్రపంచానికి సంఘర్షణలు మంచికాదని చెప్పాల్సిన అమెరికా, ఉక్రెయిన్‌కు కొమ్ముకాయడం ఎవరూ హర్షించని విషయమే. ఈ పరిణామాలన్నీ ఉక్రెయిన్ రష్యా సమరంలో సంఘర్షణలను పెంచుతున్నాయే తప్ప మరొకటి కాదు. ఉక్రెయిన్‌కు తీవ్రస్థాయిలో అమెరికా వత్తాసు ఇస్తున్నప్పుడు తాను చేవలేని దేశంగా ఉండేందుకు రష్యా అధినేత పుతిన్ ఎంతమాత్రం అంగీకరించడం లేదు. అమెరికా ఉక్రెయిన్‌ను ఈ స్థాయిలలో రెచ్చగొడితే భయపడి వెనక్కి తగ్గేందుకు పుతిన్ సిద్ధంగా లేరు. రష్యా ఉక్రెయిన్‌లమధ్య యుద్ధం మొదలై ఇప్పటికి వెయ్యి రోజులైన వేళ ట్రంప్ రాకతో చల్లారుతుందనుకున్న యుద్ధమేఘాలు 'అణు మేఘాలు'గా మారబోతున్నాయని స్పష్టమైంది. దాంతో పుతిన్ సహజంగానే వెనక్కితగ్గే మనస్తత్వం కాదు. తన కున్న శక్తియుక్తులతో ఎదురైన ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోగలరు. పైగా ప్రపంచంలో అన్ని ఇతర దేశాల కన్నా అణు వార్ హెడ్‌లున్న దేశంగారష్యాను పరిగణిస్తారు. వేలాది అణ్వాయుధాలు కూడా ఉన్నాయి. అదేమాదిరి అణ్వాయుధాలను సమకూర్చుకున్న దేశంగా ఉక్రెయిన్ మూడోస్థానంలో ఉంది. ఇలా ఆ రెండుదేశాలఅణ్వాయుధ సామర్థ్యాన్ని ఎవరూ కాదనలేం. కాగా ఉక్రెయిన్‌కుఆయుధ సంపత్తి ఉన్న నాటోదేశాలు, అమెరికా వెంట వెన్నుదన్నుగా ఉన్నాయి. ఎవరైనా దాడికిదిగితే అణ్వా యుధాలను విస్తృతంగా వాడుకోవచ్చునని పుతిన్ డిక్రీపై సంతకం చేశారు. బైడెన్ తొందరపడకపోతే ట్రంప్ నేతృత్వంలో ఉక్రెయిన్, రష్యాల మధ్య సయోధ్య కుదిరే అవకాశముందన్న ప్రస్తుత తరుణంలో రష్యా తన అణువిధానాలను సవరించుకోవడం ప్రపంచ దేశాలను భయకంపితుల్ని చేస్తున్నాయనే సమాచారం అందుతోంది. బైడెన్ నిర్ణయం చేసిందే తడవుగా ఉక్రెయిన్ తన వద్దనున్న యుఎస్ బాలిస్టిక్ ఆర్మీ టాక్టికల్ క్షిపణులను రష్యాపై ప్రయోగించింది. ఈ క్షిపణులు రష్యాలోని 300 కి.మీ లక్ష్యాన్ని ఛేదిస్తాయి. కాగా ఉక్రెయిన్ ప్రయోగించిన 6 క్షిపణులను రష్యా తిప్పికొట్టగలిగింది. తాజా పరిణామాలతో పుతిన్ ఎలాగైనా ఉక్రెయిన్‌ను ఓడించాలని ప్రతిజ్ఞ చేశారు. ఉక్రెయిన్‌కి పాశ్చాత్య దేశాల మద్దతున్నా ఏమాత్రం జంకేది లేదని, ఆ దేశంపై సైనికచర్య తప్పదని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ ప్రకటించారు. మంగళవారం రష్యాలోని బ్రయాన్స్క్ ప్రాంతంలో ఉక్రెయిన్ దాడులకు దిగింది. తమ భూభాగంలో ఆరు అమెరికన్ ఎటిఎసిఎంఎస్ క్షిపణులు పడ్డట్లు రష్యాగుర్తించింది. రష్యా వాటిని ధ్వంసం చేయగలిగింది. అంటే తిప్పికొట్టేందుకు రష్యా సమాయత్తమైనట్లే! ఈ పరిణామాలు, పరిస్థితులు ఆ రెండుదేశాల మధ్యసఖ్యత సాధించడం కష్టమే. అమెరికా దన్నుచూసుకునే కాబోలు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఇకరష్యాతో తమ క్షిపణులే మాట్లాడుతాయని చెబుతున్నారు. బైడెన్ ప్రభుత్వం రష్యాఉక్రెయిన్‌ల మధ్య యుద్ధానికే ఆజ్యం పోస్తోందితప్ప శాంతిస్థాపనకుకాదు. అందుకే తమ అణ్వాయుధ వినియో గానికి సంబంధించిన దస్త్రాల సవరణ తప్పనిసరైందని రష్యా అధ్యక్షకార్యాలయ అధికారప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ వ్యాఖ్యానించారంటే ఆయా దేశాలఆంతర్యాలు ఆలోచనలు ఒక్కొటొక్కటిగా బయటపడుతున్నట్లే! ఈ నేపథ్యం మూడో ప్రపంచయుద్ధానికే దారిచూపిస్తున్నాయి. అదే తలెత్తితే సమాయత్తమవ్వాలని స్వీడన్, ఫిన్లండ్, నార్వే, డెన్మార్క్ తదితర నాటో దేశాలు తమ పౌరులకు సందేశమిచ్చాయి. ఒకరకంగా అణుయుద్ధం ముంచుకురాగల అవకాశాలున్నాయని ఊహించే ఇలాంటి హెచ్చరికలు పంపాయి. స్వీడన్ దేశమైతే ఇంటింటికే కరపత్రాలుపంచి పెడుతోంది. 'సంక్షోభమైనా, యుద్ధమైనా అనే 32 పేజీల డాక్యుమెంట్‌ను స్వీడన్ తన ప్రజకు పంచిపెడ్తోంది. నార్వే కూడా తమ పౌరులకు యుద్ధజాగ్రత్తలన్నిటినీ నూరిపోస్తోంది. డెన్మార్క్ కూడా నిత్యావసర వస్తువులు, ఔషధాలు, పప్పుదినుసులను జాగ్రత్త పెట్టుకునే పనిలోపడింది. అణుయుద్ధంవస్తే, ప్రపంచ దేశాల్లో అటుకొన్ని, ఇటుకొన్ని చేరిపోతే ఎంతో ప్రాణనష్టం కలిగే అవకాశం ఉంది. ధన, మాన, ప్రాణ రక్షణకే ఎన్నో దేశాలు ప్రాధాన్యతనిస్తున్నాయి. అయినా తప్పుకోలేనప్పుడే తప్పించుకోలేనప్పుడు కాస్తంత తగ్గి ఉండడమే శ్రేయస్కరం.



నీ తప్పులను, నీ తెలివితక్కువ పనులను నీ ముందు నిదానంగా నివేదించేవాడే నిజమైన స్నేహితుడు.

జాన్ రస్కిన్



పాలు విరిగితే ఎంత చిలికినా వెన్న రాదు. అలానే మనసు విరిగిన మిత్రులలో ప్రేమ జనించదు.

రహీమ్‌ఖాన్

## ప్రజావాక్కు



### ఆడపిల్లలు జాగ్రత్త

నేడు సోషల్ మీడియా విస్తృతంగా వ్యాప్తి చెందింది. ఫేస్‌బుక్ ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్ వాడకం అధికమైపోయింది. వీటివల్ల కొత్తస్నేహాలు, పరిచయాలు పెరిగిపోయాయి. మొదట్లో నమ్మకం కలిగించేలా ప్రవర్తిస్తూ తరువాత తమ అసలు రూపాన్ని చూపెడుతున్నారు. ముఖ్యంగా అబ్బాయిలు స్నేహం ముసుగులో ఫోటోలు సంపాదించి ఆపైఅమ్మాయిలని వేధిస్తున్నారు, బెదిరిస్తున్నారు. కొందరు అమ్మాయిలు మానసిక క్షోభని అనుభవిస్తూ ప్రాణాలు తీసుకుంటున్నారు. కన్నవారికి శోకాన్ని మిగులుస్తున్నారు. కాబట్టి సోషల్ మీడియాను కేవలం జ్ఞానసముపార్జనకు, అవసరాలకొరకు మాత్రమేఉపయోగించుకోవాలి. ముందు జాగ్రత్తతో వ్యవహరించాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### అక్రమ నిర్మాణంపై విచారణ జరిపించాలి!

విశాఖ రుషికొండపై జరిగిన అక్రమ నిర్మాణంపై విచారణ జరిపించి అవకతవకలపై చర్యలు తీసుకోవాలని వైకాపానేత బొత్స సత్యనారాయణ శాసనమండలిలో కోరిన నేపథ్యంలో ప్రభుత్వం న్యాయపరమైన, చట్టపరమైన అన్ని చర్యలు వేగవంతంచేయాలి అసలు కట్టడమేనిబంధనలకు వ్యతిరేకం, అందుకు గతంలో ఇచ్చిన జి.ఓ.లు, వివరణలు కూడా లోపభూయిష్టం, పరస్పర విరుద్ధంగా ఉన్నాయి. నిర్మాణ సమయంలో ఎవరినీ ఆ ప్రాంతంలోకి రానీయకుండా కట్టడి చేయడం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది. జాతీయ హరిత ట్రిబ్యునల్‌కు తప్పుడు సమాచారం ఇచ్చారు.

-కంభంపాటి కోటేశ్వర రావు, మురళి నగర్, విశాఖపట్నం

### మంత్రుల పనితీరు మెరుగుపడాలి!

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్నా పలువురు మంత్రుల పనితీరు చాలా అధ్వానంగా ఉంది. వీరిశాఖల్లో అధికారులు ఆడింది ఆట, పాడింది పాటగా ఉంది. అసెంబ్లీ సమావేశాల్లో సభ్యుల ప్రశ్నలకు అధికారులు అందిస్తున్న సమాచారం కూడా సంతృప్తికరంగా ఉండని దుస్థితి నెలకొంది. అధికారులు సమావేశం ప్రశ్నోత్తరాల సమయంలో ఒక్కరు కూడా ఉండలేదంటే మంత్రులు సిగ్గుపడాలి. ఒక మంత్రిగారు తన శాఖ విషయాలు వదిలేసిజాతీయ రాజకీయాలు మాట్లాడటం విచిత్రంగా ఉంది.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణా జిల్లా

### దేశ రెండవ రాజధానిగా అమరావతి!

దేశ రాజధాని ఢిల్లీ మహానగరాన్ని పలుసమస్యలు చుట్టుముడుతున్నాయి. వాయుకాలుష్యం, నీటికొరత, రవాణా, పొగమంచు వంటి పలు సమస్యలు నిత్యం పత్రికల్లో వస్తున్నాయి. ఈ నేపథ్యంలో రెండో రాజధానిగా మన రాష్ట్రంలో అమరావతి అన్ని విధాలా అనువుగా ఉంటుంది. సుప్రీంకోర్టు బెంచ్, పార్లమెంట్ భవనం నిర్మాణాలతో మొదలు పెడితే కాలక్రమంలో మిగిలిన అవసరమైన కార్యాలయాలు వీలు వెంబడి ఏర్పాటు చేసుకోవచ్చు. ముఖ్యంగా సుప్రీంకోర్టు బెంచ్ వలన దక్షిణాది రాష్ట్రాలే కాకుండా, ఒడిషా, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలకు కూడా అనువుగా ఉంటుంది. దేశ రాజధానిపై ఒత్తిడి తగ్గితేనే సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. రాష్ట్రం లోని రాజకీయ పార్టీల నేతలు ఈ మేరకు కేంద్రాన్ని ఒప్పించాలి. ఇందువలన ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు లేవు కూడా!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### ట్రాఫిక్ సమస్యలను తీర్చాలి

శేరి లింగంపల్లి మండలం, గోపంపల్లి తండా నుండి వట్టినాగులపల్లి వెళ్ళే మార్గంలో ఎన్ టి ఆర్ నగర్ చౌరస్తాలో ప్రతి రోజు ఉదయం 7.0 గంనుండి 11గం వరకు ట్రాఫిక్ ఇబ్బందిగా మారింది. ప్రతిరోజు పనికోసం ఎదురుచూసే అడ్డా కూలీలతో ప్రధాన రహదారి నిండిపోయి, ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతున్నది. ఎన్‌టిఆర్ నగర్ చౌరస్తా దాటటానికి సుమారు 10 ని. నుండి 15ని. సమయం పడుతున్నది. ఎన్‌టిఆర్ నగర్ చౌరస్తాలో ప్రస్తుతం కూలీలు నిలబడే ప్రదేశానికి ఎదురుగా క్రొత్తగా వేసిన 4 లైన్ల ఇంటర్నల్ రోడ్డులో కూలీలు నిలబడి ఎదురు చూస్తే, ప్రధాన రహదారిలో ట్రాఫిక్ ఇబ్బందులు తొలగటమే కాక, వారికి వేగంగా వచ్చే వాహనాల నుండి ప్రమాదాలు సైతం నివారించవచ్చు.

-ఎస్‌వీఆర్. కృష్ణ ప్రసాద్ , గోపంపల్లి

### గ్రామీణ క్రీడల పట్ల ఆదరణ కరవు

ఆర్టీసీ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలలో క్రీడలకు ఆదరణ కరవు అయింది. పూర్వపు రోజుల్లో ప్రతీ గ్రామంలో యువజన సంఘాల ద్వారా వివిధ ఆటలు ఆడించేవారు. జాతీయ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో పతకాలు సాధించే వారు. నేడు గ్రామీణ ఆటలు అంతరించి పోతున్నాయి. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో క్రీడల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలి. క్రీడా రంగంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలి.

-కామిడి సతీశ్ రెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)


# ఆనకట్ట భద్రతా చట్టంపై అవగాహన అవసరం

**ప్రతి ఆనకట్ట భద్రతకు సమర్థస్థాయి ఇంజినీర్లతో కూడిన ఆనకట్ట భద్రతా విభాగాన్ని ఏర్పాటుచేయాలి. సహజ లేదా మానవ నిర్మిత విపత్తు, వరద, భూకంపం సమయంలో, ఆ తర్వాత ఆనకట్ట భద్రతా సంకేతాలను గుర్తించాలి. నిర్దేశిత ఆనకట్టకు సమీపంలోఒక జలవాతావరణ కేంద్రాన్ని ఏర్పాటుచేసి డేటాను రికార్డ్‌చేయాలి. ముప్పైమీటర్లు లేదా అంతకంటే ఎక్కువ ఎత్తు, భూకంప జోన్‌కింద పేర్కొన్న ఆనకట్టకు సమీపంలో ఒక భూకంప శాస్త్రకేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. సూక్ష్మ, బలమైన చలన భూకంపాల డేటాను సేకరించి నిల్వచేయాలి. చట్టం నిబంధనలప్రకారం ప్రతినిర్దేశిత ఆనకట్టకు సమగ్ర ఆనకట్ట భద్రతను తయారుచేసి స్వతంత్ర బృందం నిపుణులతో డ్యామ్‌ను ప్రారంభించిన తేదీనుండి ఐదేళ్లలోపు మూల్యాంకనం చేయించాలి.**



డా. సునీల్ కుమార్ పోతన

ఆనకట్ట భద్రతా పర్యవేక్షణ, తనిఖీ, నిరంతర నిఘా కోసం కేంద్ర ప్రభుత్వం ఆనకట్ట భద్రతా (డామ్ సేఫ్టీ యాక్ట్ 2021) చట్టాన్ని చేసింది. దీని ప్రకారం రుతుపవనాల ముందు, రుతుపవనాల అనంతర ప్రతి ఏడాది రెండు సార్లు ఆనకట్టలని విస్తృతంగా తనిఖీ చేయాలి. దేశ స్థాయిలో జాతీయ ఆనకట్ట భద్రతా కమిటీ, రాష్ట్ర స్థాయిలో రాష్ట్రఆనకట్ట భద్రతా కమిటీలను ఏర్పాటుచేయాలి. ఈ కమిటీలు తరుచుగా సమావేశమవుతూ ఆనకట్టభద్రతకు సూచనలు, మరమ్మతులకు మార్గదర్శకాలను ఇవ్వాలి. కేంద్ర సంస్థకు అధికార విధులు, అధికారులు, ఇతర ఉద్యోగులను కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాల్లో ఏర్పాటు చేసే రాష్ట్ర సంస్థలకు అధికార విధులు, అధికారులు, ఇతర ఉద్యోగులను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు నియమించాలి. ఆనకట్ట భద్రతా సంస్థల ప్రధాన విధులు ఏమిటంటే ఆనకట్ట నిఘా, తనిఖీ, దుర్బలత్వం, ప్రమాదవర్గీకరణ, లాగ్‌బుక్స్ నిర్వహణ, వైఫల్యాలు, సంఘటనల రికార్డులు, ఆనకట్టల భద్రతపై సూచనలు, నిర్వహణ, మరమ్మతులకు నిధుల అంచనా, సాంకేతిక దస్త్రావేజులను నిల్వ చేయాలి. దేశంలో ఏకీకృత ఆనకట్ట భద్రతా విధానాలు, ఆనకట్ట వైఫల్యం సంబంధిత విపత్తులను నిరోధించడం, సమగ్ర ఆనకట్ట భద్రత నిర్వహణకు, సంస్థాగత యంత్రాంగం, సామర్థ్య నిర్మాణానికి ఈ చట్టంపనిచేస్తుంది. చైనా, అమెరికా తర్వాత అత్యధిక ఆనకట్టలు మన దేశంలో నేఉన్నాయి. జల శక్తి మంత్రిత్వశాఖ 2022 ఫిబ్రవరి 17న జాతీయ ఆనకట్ట భద్రతా అథారిటీ (ఎన్డిఎస్ఎ)ని ఏర్పాటు చేసింది. ఎన్డిఎస్ఎకు ఛైర్మన్, సాంకేతిక, విధానం (పరిశోధన), నియంత్రణ, విపత్తు(స్థితిస్థాపకత), అడ్మినిస్ట్రేషన్(ఫైనాన్స్)కు సంబంధించి ఐదుగురు సభ్యులు ఉంటారు. కేంద్ర జలకమిషన్ డైరెక్టర్ స్థాయి అధికారుల నేతృత్వంలో ఎన్డిఎస్ఎకు దేశం నలువైపులా నాలుగు ప్రాంతీయ కార్యాలయాలు ఉన్నాయి. ఆనకట్ట భద్రతా చట్టం అమలులోకి వచ్చిన తర్వాత కేంద్రప్రభుత్వం ఆనకట్ట భద్రతా విధానాలను రూపొందించడానికి, అవసరమైన నిబంధనలను సిఫార్సు చేయడానికి ఆనకట్ట భద్రతపై జాతీయ కమిటీ (ఎన్‌సిడిసి)ని ఏర్పాటుచేసింది. నిర్దేశిత ఆనకట్టల సరైన నిఘా, తనిఖీ, నిర్వహణకు విధానం, మార్గదర్శకాలు, ప్రమాణాలను అమలు చేయడానికి, నియంత్రణా అధికారిగా ఎన్‌సిడిసి పనిచేస్తోంది. జాతీయ నిర్దేశిత ఆనకట్టల రిజిస్టర్ (ఎన్ఆర్ఎల్‌డి) 2023 ప్రకారం భారతదేశంలో 6281 నిర్దేశిత ఆనకట్టలు ఉన్నాయి. వాటిలో 6138 ఆనకట్టలు పనిచేస్తున్నాయి. 143 ఆనకట్టలు నిర్మాణంలో ఉన్నాయి. మహారాష్ట్రలో అత్యధిక సంఖ్యలో2333 నిర్దేశిత ఆనకట్టలు ఉన్నాయి. తర్వాత మధ్యప్రదేశ్ లో 1354, గుజరాత్‌లో 487, ఛత్తీస్‌గఢ్‌లో 349, రాజస్థాన్‌లో 304, కర్ణాటకలో 231, ఒడిశాలో 210 ఉన్నాయి. తెలంగాణాలో 174, ఆంధ్రప్రదేశ్‌లో 164 నిర్దేశిత ఆనకట్టలు ఉన్నాయి. ఆనకట్ట భద్రతా చట్టం 2021 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర/రాష్ట్ర పబ్లిక్ సెక్టార్, ప్రైవేట్ ఆనకట్టల యజమాన్య నిర్వహణ అంతా ఎన్ సిడిసి/ ఎస్ సిడిసిపై ప్రధానంగా ఆధారపడి ఉంటుంది. తెలంగాణలో 15జూన్ 2022లో రాష్ట్ర ప్రభుత్వంకూడా రాష్ట్ర ఆనకట్ట భద్రతాసంస్థను ఏర్పాటుచేసింది. ఎండిఎస్ ఏ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం రాష్ట్రంలో 174 నిర్దేశిత ఆనకట్టల భద్రతను పర్యవేక్షిస్తోంది. నిరంతరం నిఘా, తనిఖీలుచేయడం, కార్యకలాపాలు, నిర్వహణను రాష్ట్ర ఆనకట్ట భద్రతా సంస్థ పర్యవేక్షిస్తోంది. ప్రాజెక్ట్ ఇంజినీర్లకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ప్రస్తుతం రుతుపవనాల అనంతర తనిఖీ సమయం. రాష్ట్ర ఆనకట్ట భద్రతా సంస్థలు తెలంగాణాలో నిర్దేశించిన 174 ఆనకట్టల భద్రతను, ఆంధ్రప్రదేశ్‌లో నిర్దేశించిన 164 ఆనకట్టల భద్రతను పర్యవేక్షణ తనిఖీ చేయాల్సిన సమయం వచ్చింది.



ఆనకట్ట భద్రతా చట్టం ప్రకారం డామ్ యజమానులు అత్యవసర కార్యాచరణ ప్రణాళిక, విపత్తు నిర్వహణనుచేపట్టాలి. ఆనకట్ట దిగువన సంభావ్య వరదప్రభావిత ప్రాంతాల కోసం అత్యవసర వరద హెచ్చరిక వ్యవస్థను ఏర్పాటు చేయాలి. ప్రతి ఆనకట్టకు ప్రమాద అంచనా అధ్యయనాలను నిర్వహించాలి. రిజర్వాయర్‌లో నీటినిల్వకుముందే అత్యవసర కార్యాచరణ ప్రణాళికను సిద్ధంచేయాలి. ఆనకట్ట ప్రారంభించిన తేదీ నుండి ఐదేళ్లలోపు అత్యవసర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలి. క్రమవ్యవధిలో అటువంటి ప్రణాళికలను నవీకరించాలి. ఏదైనా విపత్తు లేదాఅత్యవసర పరిస్థితిని ఎదుర్కోవడానికి లేదా తగ్గించడానికి సిద్ధంగా ఉండాలి. ప్రతి ఆనకట్ట భద్రతకు సమర్థస్థాయి ఇంజినీర్లతో కూడిన ఆనకట్ట భద్రతా విభాగాన్ని ఏర్పాటుచేయాలి. సహజ లేదా మానవ నిర్మిత విపత్తు, వరద, భూకంపం సమయంలో, ఆతర్వాత ఆనకట్ట భద్రతా సంకేతాలను గుర్తించాలి. నిర్దేశితఆనకట్టకు సమీపంలోఒక జలవాతావరణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి డేటాను రికార్డ్‌చేయాలి. ముప్పైమీటర్లు లేదా అంతకంటే ఎక్కువ ఎత్తు, భూకంప జోన్ కింద పేర్కొన్న ఆనకట్టకు సమీపంలో ఒక భూకంప శాస్త్రకేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. సూక్ష్మ, బలమైన చలన భూకంపాల డేటాను సేకరించి నిల్వచేయాలి. చట్టం నిబంధనల ప్రకారం ప్రతి నిర్దేశిత ఆనకట్టకు సమగ్ర ఆనకట్ట భద్రతను తయారుచేసి స్వతంత్ర బృందం నిపుణులతో నిర్దేశిత డ్యామ్‌ను ప్రారంభించిన తేదీ నుండి ఐదేళ్లలోపు మూల్యాంకనం చేయించాలి. ఆనకట్ట రూపకల్పన, నిర్మాణం, నిర్వహణ, పనితీరును సమగ్ర ఆనకట్ట భద్రత స్వతంత్ర బృందం మూల్యాంకనంచేయాలి. తప్పనిసరి సమీక్షతో హైడ్రోలాజిక్, హైడ్రాలిక్ పరిస్థితుల ద్వారా పేర్కొన్న వరదల సాధారణ అంచనాను వేయాలి. భూకంప పారామితుల అధ్యయనం, తనిఖీ విధానాల మూల్యాంకనం, ప్రమాదం కలిగించే ఏవైనా ఇతర పరిస్థితులను మూల్యాంకనం చేయాలి. ఆనకట్ట భద్రతా మూల్యాంకన ఫలితాలను నివేదించాలి. నివారణచర్యలు సకాలంలో నిర్వహించబడుతున్నాయని నిర్ధారించడానికి తగిన నిధులు సమకూర్చాలి. జాతీయ కమిటీ, ఎన్‌డిఎస్‌ఎ, రాష్ట్ర కమిటీ, ఎస్‌డిఎస్‌ఓ కింద పనిచేసే అధికారి లేదా ఉద్యోగి విధులను ఎవరైనా సహేతుకమైన కారణంలేకుండా అడ్డుకుంటే ఈచట్టం ప్రకారం సంవత్సరం వరకు పొడిగించబడే కాలానికి జైలుశిక్ష లేదా జరిమానా, లేదా రెండింటిని విధించవచ్చు. ప్రాణనష్టం లేదాప్రమాదం ఏర్పడితే రెండు సంవత్సరాల వరకు పొడిగించబడే కాలానికి జైలుశిక్ష విధిస్తారు. కేంద్ర జల సంఘం ప్రచురించిన, మార్గదర్శకాల ప్రకారం ఈ తనిఖీలు నిర్వహించాలి. తనిఖీ నివేదిక ఆధారంగా, ఆనకట్టలను వర్గం1, 2 లేదా 3గా వర్గీకరిస్తారు. ఆనకట్ట వర్గాన్ని బట్టి సమయానుకూలంగా తగిన నిర్వహణ చర్యలు తీసుకుంటారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ఆనకట్ట భద్రతా సంస్థలు(ఎస్ డి ఎస్ ఓ) నివేదించిన డేటా ప్రకారం, 28మార్చి 2024 నాటికి మొత్తం 6414 రుతుపవనాల ముందు, 5858 రుతుపవనాల అనంతర తనిఖీలు జరిగాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో, 37 డ్యామ్లను కేటగిరీ2 నుండి కేటగిరీ3కి తీసుకురాగా, అదనంగా 65 డ్యామ్లను కేటగిరీ2లో ఎస్డిఎస్ఓలు నివేదించాయి. ఆనకట్ట భద్రతాచట్టం 2021 సెక్షన్ 54(1) ప్రకారం, జాతీయ కమిటీ సిఫార్సుల మేరకు 19 నిబంధనలను రూపొందించింది. ఈ 19నిబంధనలలో 17 నిబంధనలను జాతీయ ఆనకట్ట భద్రతా కమిటీ ఆమోదించింది. ఈ 17 నిబంధనలలో ఆరు నిబంధనలు అధికారిక గెజిట్లో ప్రచురించబడ్డాయి. హిమనీ నదుల విస్ఫోటన వరద (జిఎల్ఓఎఫ్ ) సంఘటన వల్ల ప్రభావితమయ్యే అవకాశం ఉన్న 47డ్యామ్ (వీటిలో 38 అంకితంచేయబడినవి, తొమ్మిది నిర్మాణంలో ఉన్న ఆనకట్టలు)లు గుర్తించబడ్డాయి. వీటి జిఎల్ఓఎఫ్ అధ్యయనాలను సమర్పించాలని, స్పిల్వే సామర్థ్యాన్ని నిర్వహించాలని జాతీయ ఆనకట్ట భద్రతా కమిటీ ఆదేశించింది. ఆనకట్ట పర్యాటకాన్ని ప్రోత్సహించడానికి జాతీయ ఆనకట్ట భద్రతా అథారిటీ, కేంద్ర జల కమిషన్ (సిడబ్ల్యుసి) ద్వారా జలశక్తి మంత్రిత్వ శాఖ "ఆజాదీ కా అమృత్ మహోత్సవ్" కింద కమ్యూనిటీ భాగస్వామ్యంతో దేశవ్యాప్తంగా 25 ఐకానిక్ డ్యామ్ సైట్లలో ఔట్రీచ్ ప్రోగ్రామ్లను నిర్వహించింది. రాష్ట్ర ఆనకట్ట భద్రతా సంస్థలు చేపట్టే అధ్యయనాలపై జాతీయ ఆనకట్ట భద్రతా అథారిటీ ర్యాంకింగ్సు నిర్వహిస్తోంది. నేషనల్ సెంటర్ ఫర్ ఎర్త్‌క్వేక్ సేఫ్టీ ఆఫ్ డ్యామ్ స్థాపించడానికి 2023 మే 22న జైపూర్‌లోని మాల్వియా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, జాతీయ ఆనకట్ట భద్రతా అథారిటీ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ●

# ఆధునిక డిజిటల్ విద్య అందని ద్రాక్షేనా?

బి. మధుసూదన్ రెడ్డి

ఏ దేశానికి లేని ఓ అద్భుత వనరు భారతమాత చెంత ఉన్నది. యువశక్తి అత్యధికంగా ఉన్న దేశంగా భారత్ ముందు వరుసలో ఉంటూ యువభారత్"గా పిలువబడుతున్నది. ఆఫ్రికాలో ప్రజల సగటు వయస్సు19 ఉండగా చైనాలో 40, యూఎస్‌లో 44, ఇటలీలో 48, జర్మనీలో 46, జపాన్‌లో దాదాపు 50గా నమోదు అవుతున్నది. భారత్‌లో జనాభా సగటు వయస్సు29గా లెక్కించబడింది. యువ జనాభా అత్యధికంగా ఉండడం వరంగా మారాలంటే డిజిటల్ యుగానికి సమానంగా, అంతర్జాతీయ స్థాయివిద్యా బోధనలు నిరంతరం కొనసాగాలి. విద్యా విధానంలో నాటి పాత పోకడలే కొనసాగితే భారత యువశక్తి శాపంగా మారి దేశం అశాంతికి కేంద్రంగా మారుతుందని గమనించాలి. ఎనిమిది బిలియన్లకు పైగా ఉన్న ప్రపంచ జనాభాలో భారత జనాభా 1.4 బిలియన్లు దాటింది. నేటి విద్యా విధానం ప్రపంచ స్థాయి నవ్య శాస్త్రసాంకేతిక శాస్త్రాల స్థాయికి చేరడానికి భారతదేశ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు అవసరమని గుర్తుంచుకోవాలి. పాఠ్యాంశాల్లో మార్పులు, ఆధునిక ప్రయోగశాలల ఏర్పాటు, టీచర్ల నియామకాలు, అప్‌డేట్ కావడానికి ఉపాధ్యాయులకు కాలానుగుణంగా శిక్షణ, ఉపాధ్యాయుల వేతనాలు, పాఠశాలల విస్తరణ, ఆధునిక సదుపాయాలు తక్షణమే అవసరమవుతాయని తెలుసుకోవాలి. అప్‌డేట్ కాని యువత అవుట్‌డేట్ అవుతుందని మన అనుభవం స్పష్టం చేస్తున్నది. భారత దేశవ్యాప్తంగా 1.4మిలియన్ల పాఠశాలలు ఉండగా సదుపాయాలు మాత్రం అరకొరగానే ఉన్నాయి. భారత్‌లో 10, 20యేళ్ల వయస్సు బాలలు/యువత 200 మిలియన్లు ఉన్నారు. ఆధార్, యూపిఐ చెల్లింపులు, డిజిటల్‌లాకర్ సౌకర్యాల్లో ముందున్న డిజిటల్ భారతం పాఠశాల నైపుణ్య విద్యా ప్రమాణాల్లో వెనుకబడి ఉందని నిపుణులు వాపోతున్నారు. డిజిటల్, ఏఐ విప్లవానికి తగిన విద్యా బోధన భారతానికి అందని




ద్రాక్షే అవుతున్నది. నాణ్యమైన విద్య, ఆ విద్యకు తగిన శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలు బోధించని యెడల మన యువ జనాభా దేశానికి పెనుశాపంగా మారి నిరుద్యోగం మరింత విజృంభిస్తుంది. మన ప్రస్తుత విద్యా విధానాన్ని తక్షణమే పునర్ సమీక్షించాల్సిన అగత్యం ఏర్పడింది. నాణ్యమైన ఉపాధ్యాయులు, పాఠశాల వసతులు, నిరంతర సెలబస్ రూపకల్పనలు, కొత్త పోకడలకు శాస్త్ర సాంకేతిక విజ్ఞానం దారులు, ప్రభుత్వాల పట్టుదల లాంటివి కొనసాగాలి. అగ్ర రాజ్యాల యువత రేపటి కలలను సాకారం చేసుకోవడానికి నేడే నాంది పలుకుతుండగా, భారతం మాత్రం ఓల్డ్ ఈజ్ గోల్డ్ అనే నానుడికి లోబడి పాత సిలబస్‌లు, అరకొర అర్హతలకు అతుక్కుపోతూ ఉపాధ్యాయులు, పాఠశాలల నత్తనడకన బోధనలు కొనసాగుతున్నాయి. రేపటి యువత అవకాశాలకు నేడే నైపుణ్యపెట్టుబడి పెట్టాలని మరిచిపోతున్నాం, మారడానికి మీనమేషాలు లెక్కిస్తున్నాం. ప్రతి భారతీయ విద్యార్థి చేతికి ఆధార్ కార్డు వలె ఒక కంప్యూటర్ అందజేయాలని, ఒక్క విద్యార్థి వేలి ముద్రలతోనే పని చేసే విధంగా రూపొందించాలని, అమ్మడానికి/మార్చుకోవడానికి వీలు లేకుండా తయారు చేయాలని, అనవసర అంశాలు చూడడానికి తావులేకుండా ప్రత్యేక కంప్యూటర్లను పంపిణీ చేయాలని సూచిస్తున్నారు. అన్నిపాఠశాలలను వైఫై కనెక్షన్, అపరిమిత డాటా వినియోగం అందుబాటులో ఉండే ఆధునీకరించాలి. కంప్యూటర్ విద్య నేర్పడానికి అర్హులైన శిక్షకులను నియమించి, ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు ఆకర్షణీయ బహుమతులు ఇవ్వాలని ప్రతిపాదిస్తున్నారు. పాఠ్యాంశాలను దాటినేర్చుకోవడానికి ఇష్టపడే యువతనుంచి అదనంగా ఫీజులు వసూలుచేస్తూ నేటి విద్యా విధానానికి అదనంగా ఈ కంప్యూటర్ లిటరసీ విద్యా బోధన కొనసాగాలి. డిజిటల్ యుగంలో కంప్యూటర్ పరిజ్ఞానం కొరవడితే ఎంతటి డిగ్రీల చదువులైన పనికిరాని పట్టాలే అవుతాయి. మారుతున్న కాలానికి యువశక్తిని కూడా తద నుగుణంగా మార్చాలి. ప్రపంచస్థాయి శాస్త్రసాంకేతిక విజ్ఞానాలను యువ భారతానికి బహుకరించాలి. రేపటి ప్రపంచానికి యువ భారతం దారిదీపంకావడానికి నేడే నిర్దిష్ట పెట్టుబడులు దీర్ఘకాలిక పెట్టి యువభారతాన్ని నైపుణ్యనిధిగా మార్చాలి. ●

# మాటల్లోనే పర్యావరణ పరిరక్షణ?

పూసాల సత్యనారాయణ

కాలుష్యరహిత వాతావరణంలో జీవించడం ప్రతి భారతీయుడి ప్రాథమిక హక్కు అని సుప్రీం కోర్టు సైతం నొక్కి వక్కాణించినా ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాలను ప్రభుత్వాలు ఆచరణలో పెట్టడం లేదు. కాలుష్య నివారణకు ఖర్చు పెట్టాల్సి సొమ్మును ఇతర పనులకు వినియోగిస్తూ దుర్వినియోగం చేస్తున్నది. ఈ విషయం సోషల్ మీడియా కోడై కూస్తుంది. జనం ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. సిబ్బంది కొరత ఉన్నదని సాకులు చెప్పి తప్పించుకొంటున్నారు. ఇలా అయితే కాలుష్య నియంత్రణ మండలిని మూసివేతకు సిఫారస్ చేస్తామని తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కాలుష్యం పెంచేసిజనం ప్రాణాలు తీస్తున్న వైనం ప్రభుత్వ నిర్లక్ష్యానికి అసమర్థతకు నిలువెత్తు సాక్ష్యం. కాలుష్య రహిత జీవనానికి ప్రజల శైలి మార్చుకోవలసిన అవసరం ఎంతేని ఉంది. నేటి పండుగల వేడుకల తీరు" ఎంకి పెళ్లి సుబ్బి చావుకొచ్చిన చందంగా ఉన్నాయి. గాలిలో నాణ్యత క్రమంగా క్షీణించిపోతుంది. మనిషి ఉనికే ప్రశ్నార్థకమైంది. పిడుగుల శబ్దంతో వాయు కాలుష్యాలు చెలరేగుతున్నాయి. నదులలో నిండా మునిగినా వచ్చేది అంటు వ్యాధులే కాని ముక్తిలేదు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేవుడెరుగు ఊపిరాడుతే ఒట్టు. నాడు ఒక రాజ్యానికే పరిమితమైన జనాలను పీడించిన నరకాసురుడిని శ్రీ కృష్ణుడు సంహరిస్తే దీపావళి పండుగ ఘనంగా జరుపుకున్నారు! నేడు భూగోళాన్ని మింగుతున్న కాలుష్య రాక్షసుడిని చంపడానికి అవతార పురుషుడు ఇంకా పుట్టలేదా? ఇంకెప్పుడు ప్రజాస్వామ్యంలో ప్రజలకు రక్షణ. విలాస జీవితాలు గడుపుతున్న కొందరు పెద్దలు మానభంగాలు, లైంగిక వేధింపులు హత్యాచారాలు చేస్తున్నారు. స్వామీజీలకు బాబాలకు ఎర్ర తివాచీలు పరచి పూర్ణ కుంభంతో స్వాగతించుతున్న పాలకులు దేశాన్నిఎక్కడికి తీసుకెళ్ళుతున్నారు అన్నది బిలియన్ డాలర్ల ప్రశ్న. మూఢనమ్మకాల అజ్ఞాన చీకటిని పారద్రోలే బదులు వాటిని బలోపేతంచేస్తున్నారు ఇది వైజ్ఞానికంగా ఎదుగుతున్న భారత దేశమేనా!. స్త్రీలకు సమాన హక్కులు, రిజర్వేషన్లు స్వేచ్ఛఅనేది సాకారం గాని స్వప్నాలేనా! మహిళా సాధికారిత అయిన భేటీ బచావో భేటీ పడావో అన్నది మన్ కి బాత్‌లో మాత్రమే వినబడుతుంది కాని



కనబడడం లేదు. అందుకే మహిళాలోకంలో అసంతృప్తి ఏర్పడింది. సంస్కృతి సంప్రదాయాల ముసుగులో కుల మతాలను రెచ్చగొట్టి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే వారు మేక వన్నె పులులు కారా ? ఒక దిక్కు అడుగడుగునా ఆకలి చావులతో ఆర్తనాదాలు చేస్తుంటే మరో దిక్కు నలు దిశలు పిక్కటిల్లేలా టపాకాయల కాలుష్య మోతలతో భరత మాత బతికి బట్ట కట్టే అవకాశం ఉందా? అగ్నికి ఆజ్యం పోసే పండగలు ఆచరణీయమా? సంప్రదాయాలు సంస్కృతులు మన కంటి మసకై శ్వాస ఆడకుండా చేస్తే అవి మన కెందుకు? పనికి రాని చెత్త పత్తా లేకుండా పోవాలి. ధ్వని వాయు కాలుష్యం పరిమితికి మించి గణనీయంగా పెరిగి అనేక రుగ్మతలకు దారి తీస్తుంది. కాలుష్య నియంత్రణ మండలి (పిసిబి) ఉనికి చాటుకున్న సంఘటనలు ఉంటే ఒట్టు నోట్లకు ఓట్లు అమ్ముకున్న ప్రజలే గొర్రెల మందకు తోడేలును కాపల పెట్టినారు. స్వాతంత్ర్యం కొరకు పోరాటం చేసి సాధించుకున్న మనం అదేస్ఫూర్తితో కాలుష్యాన్నితరిమి కొట్టడానికి దేశ భక్తులు దేవుని శిష్యులు సంఘ సంస్కర్తలు కవులు, రచయితలు ఉద్యమాల బాట ఎందుకు పట్టడడం లేదు. కలాలు గళాలు ఏమైనాయి. ఇప్పుడు గాంధీ ఉంటే కాలుష్య సత్యాగ్రహం చేసేవాడు కాబోలు. పచ్చని చెట్లు హిమాలయాలు ఎక్కిఎక్కి ఏడుస్తున్నాయి. తల్లి పాలు తాగి రొమ్ము గుద్దే మనుషులతో పేగుబంధం తెగిపోతుంది. భూమి ఉష్ణోగ్రతను పెంచే కర్బన ఉద్గారాలను కట్టడిచేసిన చర్యలు మచ్చుకైనా కానరావు. వరదలు ప్రకృతి విపత్తులను నిలువరించిన సంఘటనలు లేనే లేవు. ప్రభుత్వాలు అసలు ఎందుకు ఉన్నట్లు ? ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరిగితే కర్బన ఉద్గారాలు ఉండేనా ! ఉక్కు, సిమెంట్ కర్మాగారాలు థర్మల్ విద్యుత్ కేంద్రాలు వాతావరణంలో పెద్దఎత్తున సివో 2 ను విడుదల చేస్తుంటే ప్రభుత్వ యంత్రాంగం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నది. అధికారం కొరకు పనికిరాని హామీలతో ఓటర్లకు మసిపూసి మారేడుకాయ చేస్తున్నారు. ఆర్థిక క్రమశిక్షణ లేకుండా ఆదాయానికి మించి ఖర్చులు పెట్టి ఖజానా ఖాళీచేసి ప్రజలపై మోయలేని ధరల భారం పెడుతున్నారు. ఢిల్లీలో పర్యావరణ కాలుష్యానికి ప్రధాన కారణం పొరుగు రాష్ట్రాలు వరిదుబ్బులు మండించడమేఅని సుప్రీం కోర్టు మండిపడింది. ఎయిర్ క్వాలిటీ మిషన్ అధికారులకు కూడా చురకలు అంటించింది. రానున్న రోజుల్లో మానవాళికి ముప్పు వాటిల్లనుంది. ప్రజల్లో చైతన్యం ఉవ్వెత్తున ఎగసిపడాలి. ఉద్యమాలు చెలరేగాలి. ప్రభుత్వాలు స్వచ్ఛంద సంస్థలు ప్రజలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలి. కాలుష్య రహిత పండుగలు జరుపుకోవాలి పర్యావరణాన్ని రక్షించుకోవాలి. ●

# కసబ్‌పై విచారణ అంతా పారదర్శకమే



## యాసిన్ మాలిక్ కేసులో సుప్రీం కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, నవంబరు 21:** ముంబయి దాడుల ఉగ్రవాది అజ్మల్‌కసబ్ విచారణను కూడా అత్యంత పారదర్శకంగా భారత్ నిర్వహించిందని సుప్రీంకోర్టు వ్యాఖ్యలుచేసింది. తీహార్‌జైలులోనే ప్రత్యేక కోర్టురూమ్ ఏర్పాటుచేసి జమ్ముకాశ్మీర్ వేర్పాటువాదనేత యాసిన్‌మాలిక్ విచారణ కొనసాగిస్తామని స్పష్టంచేసింది. సుప్రీం బెంచ్ న్యాయమూర్తులు అభయ్ ఓకా, అగస్టీన్ జార్జి మైయిష్‌లు సిబిఐ దాఖలుచేసినపిటిషన్‌పై తీవ్ర వ్యాఖ్యలుచేసారు. గత సెప్టెంబరు 20వ తేదీ జమ్మూలోని దిగువకోర్టు మాలిక్‌ను భౌతికంగా ఒక కేసులో క్రాస్ ఎగ్జామినేషన్‌కు హాజరు పర చాలని ఆదేశాలు జారీచేసింది. ముఫ్తీముహ్మద్ సయీద్‌కుమార్తె రుబైయ్యా సయీద్ కిడ్నాప్ కేసుకు సంబంధించి ప్రాసిక్యూషన్ విచారణకు రావాల్సిందేనని ఆదేశించింది. అయితే ఈ ఉత్తర్వులపై సిబిఐ పిటిషన్ దాఖలుచేసింది. ఉగ్రవాదనేత హాఫీజ్‌తో కూడా యాసిన్‌కు సంబంధాలున్నాయని, అనేకసార్లు పాక్‌కు వెళ్లి ఆతడినికలిసాడని సిబిఐ వాదనలు వినిపించింది. ఆతడిని భౌతికంగా హాజరుపరిచేందుకు వీలులేదని అందువల్ల వర్చువల్‌గానే కొనసాగించాలనికోరింది. అయితే బెంచ్ న్యాయమూర్తులు మాత్రం జమ్ముకాశ్మీర్‌లో ఇంటర్నెట్ సదుపాయంకూడా సరిగాలేదని, అలాంటిసమయంలో నిందితులను వర్చువల్‌క్రాస్ ఎలా చేస్తారని ప్రశ్నించారు.

మనదేశంలో ఉగ్రవాది కసబ్‌కు కూడా పారదర్శకమైన విచారణ జరిగిం దని, హైకోర్టులోకూడా ఆతడికి న్యాయసాయం అందించామన్నారు. అయితే సిబిఐ మాత్రం యాసిన్ మాలిక్ కావాలనే న్యాయవాదిని కూడా నియమించుకోకుండా నటిస్తున్నాడని ఆరోపిం చింది. భద్రత రీత్యా మాలిక్‌ను జమ్ముకాశ్మీర్‌కు తీసుకెళ్లలేమని తేల్చిచెప్పింది.

సొలిసిటర్‌జనరల్ తుషార్‌మెహతా మాట్లాడుతూ మాలిక్ సాధారణ నేరస్తుడు కాదని, ఉగ్రవాది హాఫీజ్‌సయీద్‌తో వేదికపై కలిసి ఉన్న ఫోటోను కూడా చూపిం చింది. ట్రయల్‌కోర్టు జడ్జిని ఢిల్లీ రమ్మనడంకంటే తీహార్‌జైలులోనే ప్రత్యేక కోర్టురూమ్ ఏర్పాటుచేసి విచారణచేయడం మంచిదని న్యాయమూర్తులు అన్నారు. గతంలో సుప్రీంకోర్టులో మాలిక్‌ను హాజరుపరిచినపుడు కూడా భద్రత సమస్యలు వచ్చాయని అన్నారు. సర్వోన్నత న్యాయస్థానం విచారణల్లో మాలిక్‌ను వర్చువల్ విచారణకు హాజరుపెట్టాలని కోర్టు ఆదేశించింది.

తదుపరి విచారణను ఈనెల 28వ తేదీకి వాయిదా వేసింది. 2023లో ప్రత్యేక ఎన్ఐఎ కోర్టు మాలిక్‌కు జీవితఖైదు విధించింది. ఉగ్రసంస్థలకు నిధులసమీకరణ, నిధులసాయం కేసులో ఆయనకు శిక్షపడింది. 1989లో రుబైయా సయీద్‌ను లాల్‌డెడ్ ఆసుపత్రిలో కిడ్నాప్ చేసారు. ఐదురోజుల తర్వాత విడిచిపెట్టారు. బిజెపి మద్దతుతో ఉన్న విపిసింగ్ ప్రభుత్వం ఆనాడు ఐదుగురు ఉగ్రవాదులను వదిలిపెట్టింది. తర్వాతనే రుబైయ్యాను విడుదల చేసారు. ప్రస్తుతంముఫ్తీ తమిళనాడులో నివసిస్తున్నారు. అయితే ఈకేసును 1990లోనే సిబిఐ స్వాధీనంచేసుకుంది.



# గాజాపై కొనసాగుతోన్న ఇజ్రాయెల్ దాడులు

## ఇప్పటివరకు 44 వేలకుపైగా మరణాలు

### పాలస్తీనా మంత్రిత్వ శాఖ వెల్లడి

**గాజా, నవంబరు 21:** హమాస్ అంతమే ఏకైక లక్ష్యంగా ఇజ్రాయెల్ ప్రారంభించిన దాడులు గాజాలో పౌరుల భవిష్యత్తుకు శాపంగా మారాయి. ఈ దాడులతో అక్కడ దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. దాదాపు 13 నెలలుగా కొనసాగుతోన్న ఈ భీకర పోరాటంలో వేలాది మంది గాజా వాసులు అసువులు బాసారు. ఇప్పటివరకు 44వేల మందికిపైగా చనిపోయినట్లు పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధికారులు వెల్లడించారు.

యుద్ధంలో పోరాటం చేసిన వారితోపాటు పౌరులు కూడా మృత్యువాత పడినట్లు తెలిపారు. మృతి చెందిన వారిలో సగానికిపైగా మహిళలు, చిన్నారులే ఉన్నట్లు ఆ అధికారులు వివరించారు. 10 వేల మందికిపైగా తీవ్రంగా గాయపడినట్లు పేర్కొన్నారు. మరికొందరు శిథిలాల కింద చిక్కుకుని ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు. మరోవైపు.. 17 వేల మంది ఉగ్రవాదులను హతమార్చినట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది.

కాగా.. గత యేడాది అక్టోబరులో ఇజ్రాయెల్‌పై హమాస్ మెరుపు దాడి చేయగా.. దానికి ప్రతీకారంగా టెల్‌అవీవ్ భీకర దాడులు చేస్తోంది. దాడుల కారణంగా గాజా ప్రజల జీవితం ప్రశ్నార్థకంగా మారింది. ఎంతోమంది నిరాశ్రయులుగా మారారు. మానవతా సాయం కోసం గాజాకు పంపిన ఆహార సామగ్రి ఇటీవల లూటీకి గురయిన సంగతి తెలిసిందే.

మొత్తం 109 ట్రక్కుల్లో ఆహార పదార్థాలు తరలిస్తుండగా.. డ్రైవర్లపై తుపాకీ ఎక్కుపెట్టి 97 ట్రక్కుల్లోని సరకును కాజేశారని యుఎస్ఆర్ డబ్ల్యుఎ ఆరోపించింది. ఈ దాడిలో సహాయ సిబ్బందికి గాయాలయ్యాయని, ట్రక్కులు దెబ్బతిన్నాయని వెల్లడించింది.



# అమెరికా, భారత్ చట్టాలను అదానీ ఉల్లంఘించారని స్పష్టం

## కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ

**న్యూఢిల్లీ, నవంబరు 21:** లంచం ఆరోపణలపై అమెరికాలో కేసునమోదైన అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీని తక్షణమే అరెస్ట్ చేయాలని కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు. సెబీ చీఫ్ మాధవి పురీ బచ్ పైనా విచారణ జరిపించాల న్నారు. ఈ మేరకు గురువారం పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీపై మరోసారి విమర్శలు ఎక్కుపెట్టారు. అమెరికా, భారత చట్టాలను అదానీ ఉల్లంఘించారనే విషయంపై ఇప్పుడు స్పష్టత వచ్చిందని రాహుల్‌గాంధీ అన్నారు. మోడీ, అదానీల బంధం భారత్‌లో ఉన్నంత వరకే సురక్షితమన్నారు. తాజా ఆరోపణలపై తక్షణమే జెపిసితో విచారణ జరిపించాలన్నారు. శీతాకాల సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తుతామన్నారు. తన అవినీతి ద్వారా దేశ ఆస్తులన్నీ అదానీ కొల్లగొట్టారని ఆరోపించారు. ఆయనను వెంటనే అరెస్ట్ చేసి విచారిస్తే విషయాలన్నీ బయటపడతాయన్నారు. లంచం ఆరోపణలు ఎదుర్కొంటున్న రాష్ట్రాల్లో ఏ పార్టీ అధికారంలో ఉన్నా సంబంధం లేకుండా విచారణ జరిపించాలని రాహుల్‌గాంధీ కోరారు. అదానీ అరెస్టు కాదని, ఆయనపై విచారణ జరగదని నేను గ్యారంటీ ఇస్తాను. ఎందుకంటే ఆయన్ను మోడీ కాపాడుతున్నారు అని రాహుల్ ఆరోపించారు.

# హైవేపై బస్సు బోల్తా

## ఏడుగురు మృతి, మరికొందరికి తీవ్రగాయాలు

**హజారిబాగ్, నవంబరు 21:** రాష్ట్రంలోని హజారిబాగ్‌జిల్లాలో హైవేపై పాట్నాకు చెందిన బస్సు అదుపుతప్పి పడిపోవడంతో ఏడుగురు ప్రయాణీకులు చనిపోగా మరికొందరు తీవ్ర గాయాల పాలయ్యారు. హజారిబాగ్ జిల్లా కేంద్రానికి 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న గోర్హర్ పోలీస్‌స్టేషన్‌పరిధిలో ఈప్రమాదం జరిగింది. బస్సు అతివేగంతో వెళుతుండటంతో ఒక టర్నింగ్ వద్ద అదుపుతప్పి తల్లకిందులయింది. ఇప్పటివరకూ ఏడుగురు మృతిచెందినట్లు పోలీసులు ధృవీకరించారు. మరికొందరు బస్సుకింద చిక్కుకుపోయి ఉండవచ్చని హజారిబాగ్ ఎస్పీ అరవింద్‌కుమార్‌సింగ్ తెలిపారు. మొత్తం బస్సులో 50 మంది ప్రయాణిస్తున్నారు. కోల్‌కత్తానుంచి పాట్నాకు వెళుతోంది. హైవేపై మలుపువద్ద ఈ బస్సు ప్రమాదం జరిగిందని ఎస్పీ తెలిపారు.

## మహారాష్ట్రలో

# 10,080 కిలోల వెండి స్వాధీనం

**ముంబయి, నవంబరు 21:** మహారాష్ట్ర పోలీసులు ధూలే జిల్లాలోని ఒక ట్రక్కునుంచి 10, 080 కిలోల వెండిని స్వాధీనంచేసుకున్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ తేదీనే ఈ దాడులు జరగడం భారీ మొత్తంలో వెండి స్వాధీనంచేసుకోవడం విశేషం. నాగ్‌పూర్‌వైపునకు వెళుతున్న ట్రక్కునుంచి ఈ వెండిని స్వాధీనంచేసుకున్నట్లు నాసిక్ ఐజి దత్తాత్రేయ్ కరాలే వెల్లడించారు. ఎన్నికల వ్యయపరిశీలకులు, ఆదాయపు పన్నుశాఖ అధికారులకు కూడా పోలీసులు సమాచారంచేరవేసారు. ప్రాథమికంగాచూస్తే ఈ వెండి మొత్తం ఒక బ్యాంకునకు చెందినదిగా చెపుతున్నారు. సమగ్ర పరిశీలన తర్వాతచర్యలు తీసుకుంటామన్నారు. గతనెల 15వ తేదీనుంచి రాష్ట్ర,కేంద్ర ఏజెన్సీలు ఎన్నికల పరంగా మహారాష్ట్రలో 706.98 కోట్లు నగదు, వస్తురూపేణా స్వాధీనంచేసుకున్నారు.

# మహాయుతి వర్సెస్ మహావికాస్



## మహారాష్ట్రపై ఎవరికివారే విక్టరీ భాష్యాలు

**ముంబయి, నవంబరు 21:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఒకే విడతలో మొత్తం 288 నియోజకవర్గాలకు పూర్తిచేసారు. ఎగ్జిట్‌పోల్స్ నిర్వహించిన సంస్థల్లో ఐదు సంస్థలు ఎన్డీయేకే మహారాష్ట్ర సులువుగా దక్కుతుందని అంచనా వేస్తే మూడు సంస్థలు మాత్రం ఎంవిఎకు స్పష్టమైన విజయావకాశాలు కనిపిస్తున్నట్లు ప్రకటించాయి. ఒకే ఒక్క సంస్థమాత్రం ఎగ్జిట్‌పోల్స్‌లో మహావికాస్ అగాఢి ఏకపక్షంగా విజయం సాధిస్తుందనితెలిపింది. ఇపుడు ప్రధాన పార్టీల్లో ఈ ఎగ్జిట్‌పోల్స్‌పై నమ్మకం పోయింది. వీటిని నమ్మవద్దని మాదే విజయం అంటూ అటు ఎన్డీయే, ఇటు ఎంవిఎ వేటికవే ప్రచారంచేస్తున్నాయి. ఒక్కోసారి ఎగ్జిట్‌పోల్స్ లెక్క తప్పుతుంది కూడా. హర్యానా, జమ్ముకాశ్మీర్‌లలో ఇదే జరిగింది. హర్యానాలో కాంగ్రెస్ వస్తుందని ప్రకటిస్తే అక్కడ బిజెపి వచ్చింది. జమ్ముకాశ్మీర్‌లో కూడా కాంగ్రెస్ నేషనల్ కాన్ఫరెన్స్ కూటమి వెల్లువలాంటి విజయం సాధించింది. మహాయుతికి సంబంధించి డిప్యూటిసిఎం దేవేంద్ర ఫడ్నవిస్‌మాట్లాడుతూ పోలింగ్‌శాతం పెరిగిందని, అప్పుడు బిజెపి కూటమికే ఎడ్జ్ ఉంటుందని ఈసారికూడా మాకు లాభం చేకూరుతుందన్నారు.

మహారాష్ట్రలో 65శాతం పోలింగ్ జరిగింది. గత ఎన్నికల్లో 61.74శాతం మాత్రమే పోల్ అయింది. దీన్నిబట్టిచూస్తే ప్రజలు మా ప్రభుత్వాన్ని సమర్థిస్తున్నారని తేలిందన్నారు. అదేక్రమంలోసేన ఎంపి సంజయ్‌రౌత్ మాట్లాడుతూ ఎగ్జిట్‌పోల్స్ అంతా ఒక ఫార్సు అని ఎంవిఎ ఈ ఎన్నికల్లో విజయం తథ్యమని ప్రకటించారు. ఎగ్జిట్‌పోల్స్ తప్పని హర్యానా, జమ్ముకాశ్మీర్ ఎన్నికలే తేల్చాయని ఆయన గుర్తుచేసారు. ఏప్రిల్ జూన్ ఎన్నికల్లోకూడా బిజెపి 400 సీట్ల మార్కు దాటేస్తామని ప్రకటించిందని ఏమయిందో అందరికీ తెలిసిందేనని అన్నారు.

ఎన్డీయే కూటమికి 400 సీట్లు వచ్చేస్తాయని చెప్పినా ఎంవిఎ గెలుపును ఎవ్వరూ ఆపలేకపోయారన్నారు. షిండే సేన నేత షైనా ఎన్సీ మాత్రం వారి పడవ మునిగిపోతోందని థాకరే సేనను విమర్శించారు. కాంగ్రెస్ చీఫ్ నానా పాటోల్ కూడా ఎంవిఎ విజయం ఖాయమయిపోయిందని, బిజెపి కూటమిపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారన్నారు. కాగా మహారాష్ట్ర అసెంబ్లీ స్థానాలు 288 అయితే మెజార్టీ మార్కు 145కావడం గమనార్హం. ఎగ్జిట్‌పోల్స్‌లో సగటున బిజెపి, షిండేసేన, అజిత్‌పవార్ ఎన్సీపీలకు 150వరకూ వస్తాయని ప్రకటించాయి. కాంగ్రెస్ మిత్రపక్షాలు థాకరేసేన, శరద్ ఎన్సీపీలకు 125వరకూ వస్తాయని వెల్లడించారు.

# గూగుల్ గుత్తాధిపత్యానికి అమెరికా చెక్!



**వాషింగ్టన్, నవంబరు 21:** గూగుల్ ఏకఛత్రాధిపత్యానికి గండి కొట్టేందుకు అమెరికా ప్రభుత్వం ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఈ మేరకు అక్కడి డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ 23 పేజీల ప్రతిపాదనలను ముందుకు తీసుకొచ్చింది. దీనిలో క్రోమ్ బ్రౌజర్ విక్రయంతో పాటు ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ తన సొంత సెర్చ్ ఇంజిన్‌కు అనుకూలంగా వ్యవహరించకుండా ఆంక్షలు విధించడం వంటివి ఉన్నాయి. క్రోమ్ విక్రయంతో కీలకమైన సెర్చ్ పాయింట్లో గూగుల్ ఆధిపత్యానికి గండి పడుతుంది. ఇది దాని ప్రత్యర్థి సెర్చ్ ఇంజిన్లకు కూడా బ్రౌజర్లలో స్థానం కల్పిస్తుంది. ఫలితంగా వినియోగదారులు ఇంటర్నెట్ వినియోగానికి మరిన్ని మార్గాలు లభిస్తాయి అని జస్టిస్ డిపార్ట్‌మెంట్ న్యాయవాదులు పేర్కొన్నారు. ప్రస్తుతానికి ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్ విక్రయాన్ని కోరడం నిలిపేశామని తెలిపింది. కానీ తప్పుడు ప్రవర్తనకు సంబంధించి దీని పర్యవేక్షక కమిటీ ఏమైనా ఆధారాలను గుర్తిస్తే మాత్రం విక్రయించాల్సి ఉంటుందని పేర్కొంది. వాషింగ్టన్ డిసి కోర్టు ఈ కేసుకు సంబంధించి తర్వాత విచారణను వచ్చే ఏప్రిల్‌కు వాయిదా వేసిన విషయం తెలిసిందే. లేబర్ డే కంటే ముందే దీనిపై తుది తీర్పు ఇవ్వాలని న్యాయమూర్తి మెహతా భావిస్తున్నారు. ఆయన కనుక ప్రభుత్వ ప్రతిపాదనలతో ఏకీభవిస్తే మాత్రం ఆరునెలల వ్యవధిలో గూగుల్ తన క్రోమ్ బ్రౌజర్‌ను విక్రయించాల్సి ఉంటుంది. కానీ ఈ నిర్ణయంపై కంపెనీ అప్పీల్‌కు వెళితే మాత్రం మరో నాలుగేళ్ల వరకు కేసు తేలే అవకాశం లేదు. వినియోగదారుల సెర్చ్‌ల ద్వారా సంపాదించే డేటాను చూసేందుకు పోటీదారులకు కూడా గూగుల్ అనుమతులు ఇవ్వాలని ప్రతిపాదించారు.

దీంతోపాటు పలు ప్రతిపాదన లను వారు న్యాయస్థానం ముందు ప్రస్తావిం చారు. బడా టెక్ కంపెనీల ఏకఛత్రాధిపత్యానికి గండి కొట్టేందుకు బైడెన్ సర్కార్ తీసుకున్న దూకుడు నిర్ణయంగా దీనినిభావిస్తున్నారు. కానీ ట్రంప్ 2024 ఎన్నికల్లో గెలవడం కూడా ఈ కేసుపై ప్రభావం చూపించనుందని నిపుణులు చెబుతున్నారు. పోలింగ్ రెండు నెలల ముందు ఓ సందర్భంలో ట్రంప్ మాట్లాడుతూ గూగుల్ తన విషయంలో పక్షపాత వైఖరితో వ్యవహరించిందని ఆరోపించారు. కానీ ఒక నెల తర్వాత కంపెనీని విచ్ఛిన్నం చేయడం మంచి ఐడియా కాదా అంటూ ప్రశ్నించారు.

# అప్ప తీర్చమన్నందుకు సైనేడ్‌తో అంతమొందించిన మహిళ



**బ్యాంకాంగ్, నవంబరు 21:** సైనైడ్ ఇచ్చి 14 మంది స్నేహితులను హతమార్చిన ఓ మహిళకు థాయ్‌లాండ్ కోర్టు మరణశిక్ష విధించింది. గ్యాంబ్లింగ్‌కు అలవాటుపడి బానిసైన సదరు మహిళ తరచూ స్నేహితుల వద్ద అప్పులు చేసి.. ఆ మొత్తాన్ని తిరిగి ఇవ్వాలని అడిగిన వారిని సైనైడ్ ఇచ్చి చంపి అడ్డు తొలగించుకుంది. సిరిపర్న్ ఖన్వాంగ్ అనే మహిళ హత్య కేసు విచారణలో భాగంగా సారరట్ రంగ్‌సివుతాపర్న్ చేసిన దారుణ చర్యల వెలుగుచూశాయి.

జూదానికి బానిసైన థాయ్ మహిళ సారరట్ రంగ్‌సివుతాపర్న్.. స్నేహితుల వద్ద తరచూ అప్పులు చేసేది. తర్వాత ఎవరైనా తిరిగి డబ్బులు అడిగితే ఎవరికీ అనుమానం రాకుండా ఆహారం, డ్రింక్స్‌లో సైనెడ్ కలిసి ఇచ్చి చంపివేసేది. అనంతరం మృతుల ఇళ్లల్లో ఉండే నగలు, ఇతర విలువైన వస్తువులను దోచుకొనేది. కొన్నేళ్లపాటు ఇలాంటి దారుణచర్యకు పాల్పడింది. అయితే గత యేడాది సారరట్ స్నేహితురాలు సిరిపర్న్ ఖన్వాంగ్ ఆకస్మిక మరణంతో ఈ సీరియల్ కిల్లింగ్స్ బయటకు వచ్చాయి. గత ఏప్రిల్‌లో పశ్చిమ బ్యాంకాక్‌లో జరిగిన ఓ మతపరమైన కార్యక్రమం కోసం ఖన్వాంగ్, సారరట్ కలిసి ప్రయాణం చేశారు. అక్కడ ఆహారం తిన్నవెంటనే ఆమె స్నేహితురాలు కుప్పకూలి, మృతి చెందింది.

ఈ మరణంపై ఆమె కుటుంబసభ్యులు అనుమానం వ్యక్తంచేశారు. ఆ కేసు విచారణలో భాగంగా ఖన్వాంగ్‌కు సంబంధించిన వస్తువులు కనిపించకుండా పోయినట్లు గుర్తించారు. అపస్మారక స్థితిలోకి వెళ్లిన ఫ్రెండ్‌ను కాపాడేందుకు సారరట్ ఎలాంటి ప్రయత్నమూ చేయలేదని వెల్లడైంది. శవపరీక్షలో సైనైడ్ ఆనవాళ్లు కనిపించాయి. దీంతో 2015లో ఇదే తరహాలో జరిగిన మరికొన్ని కేసుల్ని తిరగదోడటంతో వాటిలో సారరట్ ప్రమేయం ఉన్నట్లు విచారణాధికారులు గుర్తించి అభియోగాలు మోపారు. తాజాగా కోర్టు ఆమెకు మరణశిక్ష విధించింది. ఇదిలా ఉంటే.. ఆమె చేతిలో సైనైడ్ దాడికి గురైన ఓ ఫ్రెండ్ మాత్రం ప్రాణాలతో బయటపడ్డారట. తీర్పు అనంతరం ఖన్వాంగ్ తల్లి తీవ్ర ఉద్వేగానికి గురయ్యారు. 'నా బిడ్డకు న్యాయం దక్కింది' అని కోర్టు బయట వెల్లడించారు. కానీ సారరట్ మాత్రం నేరాన్ని అంగీకరించలేదు. తాను నిర్దోషినని చెప్పింది. ఇక ఈ కేసులో ఆధారాలను కప్పిపుచ్చిన ఆమె భర్తతోపాటు న్యాయవాదిని కోర్టు శిక్షించింది.

## విడాకుల కేసు తేలేవరకు

# భర్త సదుపాయాలన్నీ భార్యకూ చెందుతాయి: సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, నవంబరు 21:** దంపతుల మధ్య కొనసాగుతున్న విడాకుల కేసు తేలేవరకు అత్తవారింట లభించే ప్రయోజనాలన్నింటిపై భార్యకు హక్కు ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. భర్త పొందే జీవిత సదుపాయాలన్నీ ఆమెకు చెందుతాయని తెలిపింది.

ఓ కేసులో భార్యకు చెల్లించాల్సిన నెలవారీ మధ్యంతర భరణాన్ని రూ.1.75లక్షలకు పెంచుతూ జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ పి.బి.వరాలే ధర్మాసనం తీర్పు వెలువరించింది. నెలవారీభరణాన్ని రూ.80 వేలకు తగ్గిస్తూ మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును కొట్టివేసింది. కేరళకు చెందిన ప్రముఖ హృద్రోగ నిపుణుడు విడాకులు మంజూరు చేయాలంటూ కోర్టులో పిటిషన్ వేశారు.

ఆ కేసు పెండింగ్‌లో ఉండగానే ఆయనభార్య తనకు నెలకు రూ.2.50 లక్షలను భరణం కింద ఇప్పించాలని కుటుంబ న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. భర్త సంపాదన, వారి కుటుంబ ఆస్తులు, ఆర్థిక స్థితిని పరిగణనలోకి తీసుకున్న కుటుంబ న్యాయస్థానం నెలకు రూ.1.75 లక్షల భరణాన్ని ఖరారు చేసింది.

వైద్యుడు దీనిని మద్రాస్ హైకోర్టులో సవాల్ చేయగా భార్యకు చెల్లించాల్సిన భరణాన్ని రూ.80వేలకు తగ్గిస్తూ తీర్పు వెలువడింది. ఈ కేసు సుప్రీంకోర్టుకు చేరగా కుటుంబ న్యాయస్థానం నిర్ణయానే ధర్మాసనం సమర్థించింది.

# నిజ్జర్ హత్యపై కెనడాలో రెచ్చగొట్టే కథనం

## భారత్ తీవ్ర ఖండన

**ఒట్టావో, నవంబరు 21:** ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్‌సింగ్ నిజ్జర్ హత్య ఘటన నేపథ్యంలో భారత్‌లో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ కెనడా మీడియాలో ఓ సంచలన కథనం ప్రచురితమైంది. అందులో భారత ప్రధాని నరేంద్రమోడీ పేరును ప్రస్తావించి ఆ దేశం కవ్వింపు చర్యలకు పాల్పడింది. దీన్ని భారత విదేశాంగ శాఖ ఖండించింది. అలాంటి అర్థం లేని కథనాలను కొట్టిపారేస్తునామని గట్టిగా చెప్పింది. అసలేం జరిగిదంటే..?

కెనడాకు చెందిన 'ది గ్లోబ్ అండ్ మెయిల్' వార్తా పత్రికలో ఇటీవల నిజ్జర్ హత్య గురించి ఓ కథనం ప్రచురితమైంది. ఈ హత్యకు భారత జాతీయ భద్రతా సలహాదారు, విదేశాంగ శాఖ మంత్రిత్వ శాఖ కూడా భాగమైనట్లు తమకు తెలిసిందని కెనడా సీనియర్ జాతీయ భద్రతా అధికారి ఒకరు చెప్పినట్లు ఆ కథనం పేర్కొంది. అంతేకాదు.. ఏకంగా భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ పేరునుకూడా ఇందులో ప్రస్తావిస్తూ రెచ్చగొట్టే చర్యలకు పాల్పడింది.

దీంతో ఈ కథనాలపై భారత్ తీవ్రంగా మండిపడింది. ఈ క్రమంలోనే కేంద్ర విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ దీనిపై ఓ ప్రకటన విడుదల చేశారు. 'సాధారణంగా మేం మీడియా కథనాలపైస్పందించబోం. కానీ, కెనడా ప్రభుత్వ వర్గాలను ఉద్దేశిస్తూ వెలువడిన ఈ హాస్యాస్పద వార్తలను మేంతీవ్రంగా ఖండిస్తున్నాం. ఇలాంటి దుష్ప్రచారాలు ఇప్పటికే దెబ్బతిన్న రెండుదేశాల మధ్య సంబంధాలను మరింత దిగజారుస్తాయి' అని జైశ్వాల్ పేర్కొన్నారు. ఖలిస్తానీ అనుకూలవాది నిజ్జర్ హత్య వెనుక భారత ప్రభుత్వ ఏజెంట్ల హస్తం ఉందంటూ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో గతేడాది చేసిన వ్యాఖ్యలతో ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు భగ్గుమన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఇటీవల నిజ్జర్ హత్య కేసు అనుమానితుల జాబితాలో భారత హైకమిషనర్ సంజయమ్‌కుమార్ వర్మ పేరును చేర్చడంతో ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ఈ పరిణామాల నేపథ్యంలో సంజయ్‌వర్మ సహా ఆ దేశంలోని మన దౌత్యవేత్తలను భారత్ వెనక్కి రప్పించింది. అదే సమయంలో ఢిల్లీలోని కెనడా తాత్కాలిక హైకమిషనర్ సహా ఆరుగురు దౌత్యవేత్తలను బహిష్కరించింది.

# నటి కస్తూరికి బెయిల్



**చెన్నై, నవంబరు 21:** తమిళనాట తెలుగువారిపై అనుచిత వ్యాఖ్యలుచేసిన కేసులో 14 రోజుల రిమాండ్ పడిన నటి కస్తూరికి ఊరట లభించింది. చెన్నైలోని ఎగ్మూర్‌కోర్టు ఆమెకు బెయిల్ మంజూరుచేసింది. కస్తూరిని గత శనివారం చెన్నైపోలీసులు అరెస్టుచేసారు. హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో ఆమెను అదుపులోకి తీసుకుని చెన్నైకి తరలించారు. ఈ కేసులో ఆమెకు చెన్నై ఎగ్మోర్‌కోర్టు రిమాండ్ విధించింది. ఈనెల 29వరకూ రిమాండ్ విదిస్తూ తీర్పునిచ్చింది. ఈ మేరకు పోలీసులు కస్తూరిని చెన్నైలోని ఎగ్మోర్ పుళల్ సెంట్రల్ జైలుకు తరలించారు. తనకు బెయిల్ మంజూరుచేయాలని కోరుతూ కస్తూరి కోర్టులో పిటిషన్ దాఖలుచేసారు. పిటిషన్‌పై విచారణజరిపిన న్యాయమూర్తి దయాళన్ ఆమెకు షరతులతో కూడిన బెయిల్‌మంజూరు చేసారు. తమిళరాజకీయ పార్టీ హిందూ మక్కల్ కచ్చి ఏర్పాటుచేసిన సభలో కస్తూరి ద్రవిడ పార్టీలనుద్దేశించి మాట్లాడుతూ ద్రవిడపార్టీలు బ్రాహ్మణులను పరాయివాళ్లుగా చూడటం సరి కాదంటూ తెలుగు వారి పట్లచేసిన వ్యాఖ్యలు వివాదమయ్యాయి. తమిళనాడులోని ం ా జు ల అంతఃపురంలో పనిచేసేందుకు వచ్చిన తెలుగు వాళ్లను తమిళనాడు స్థానికులుగా భావిస్తూ బ్రాహ్మణులను మాత్రం పరాయివాళ్లుగా చూడటం ఏమిటని కస్తూరి ప్రశ్నించింది. తర్వాత వివరణ ఇచ్చుకున్నా కూడా పోలీస్ ఫిర్యాదులు రావడంతో ఆమె అరెస్టు అనివార్యం అయింది. ముందస్తు బెయిల్‌కోసం చెన్నైలోని ఎగ్మోర్ కోర్టును ఆశ్రయించగా ఆమె పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. దీనితో నటిని పోలీసులు అరెస్టుచేసారు. తాజాగా మరోసారి బెయిల్ పిటిషన్‌వేయగా కోర్టు ఆమెకు ఊరట కల్పించింది.

## వచ్చే యేడాది అసెంబ్లీ ఎన్నికలకు

# ఆప్ 11 మందితో తొలిజాబితా

### ఆరుగురు నేతలు ఇతర పార్టీలనుంచి వచ్చినవారే

**న్యూఢిల్లీ, నవంబరు 21:** ఢిల్లీ అసెంబ్లీకి త్వరలో జరగనున్న ఎన్నికలకు సంబంధించి ఆమ్ ఆద్మీ పార్టీ ఇప్పటినుంచే అభ్యర్థుల ఎంపిక ప్రారంభించింది. తొలిజాబితాలోనే 11 మందిని ప్రకటించింది. వచ్చేఏడాది జరిగే ఈ అసెంబ్లీ ఎన్నికలకుగాను బ్రహ్మసింగ్ తన్వర్ ఛతార్‌పూర్ నుంచి పోటీచేస్తారని, అనిల్‌ఝా కిరాడినుంచి పోటీచేయనున్నట్లు ప్రకటించింది. అలాగే దీపక్ సింగ్లా విశ్వాస్‌నగర్‌నుంచి సరితాసింగ్ రోహతాస్ నగర్‌నుంచి పోటీచేస్తారు. బిబిత్యాగి లక్ష్మీనగర్ నుంచి రామ్‌సింగ్ నేతాజీ బదార్‌పూర్ నియోజకవర్గంనుంచి పోటీచేయనున్నట్లు ఆప్ ప్రకటించింది. ఇక జుబేర్ చౌదరి శీలంపూర్‌కువీర్‌సింగ్ ధింగాన్ సీమాపురినుంచి పోటీచేస్తారు. గౌరవ్ శర్మ ఘోండానుంచి పోటీకి దిగుతుంటే మనోజ్‌త్యాగి కరవాల్‌నగర్‌నుంచి రేసులో ఉన్నారు. సోమేష్‌షౌకీన్ ఆప్ అభ్యర్థిగా మాటియాలనుంచి పోటీచేస్తారని ఆప్ జాతీయ కమిటీ ప్రకటించింది. 11 మందిలో ఆరుగురు వివిధ పార్టీలనుంచి వచ్చినవారే ముగ్గురు బిజెపినుంచి వచ్చినవారైతే మిగిలిన వారు కాంగ్రెస్‌నుంచి ఆప్‌లో చేరారు. తన్వర్ , ఝాలు ఇద్దరూ కూడా మాజీ బిజెపి ఎమ్మెల్యేలు. ఆప్‌కు ఈ ఏడాది వచ్చారు. అలాగే బిబిత్యాగికూడా మాజీ బిజెపి నాయకుడే. రెండుపర్యాయాలు ఢిల్లీ కార్పొరేషన్‌కు కౌన్సిలర్‌గా కూడా పనిచేసారు. గత ఎన్నికల్లో విశ్వాసన్‌గనర్‌నుంచి పోటీచేసిన దీపక్ సింఘ్లా కూడా పార్టీకి సీనియర్ నాయకుడే. గత ఎన్నికల్లో బిజెపి ఓం ప్రకాష్ శర్మచేతిలో ఓటమి చవిచూసారు. ఇక సరితాసింగ్ ఆప్ విద్యార్థివిభాగం పర్యవేక్షిస్తున్నారు. చాత్రా యువ సంఘర్ష్‌సమితి ఆమెకు నాయకురాలిగా ఉన్నారు. అలాగే రోహతాస్ నగర్ మాజీ ఎమ్మెల్యేకూడా. ఇక రామ్‌సింగ్ నేతాజీ రెండుపర్యాయాలు ఎమ్మెల్యేగా బదార్‌పూర్ నుంచి కొనసాగారు. వీర్ సింగ్ ధింగాన్ అంతకుముందు కాంగ్రెస్ నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా సీమాపురినుంచి పనిచేస్తారు. గౌరవ్ శర్మ ఆప్ జాతీయ జాయింట్ కార్యదర్శిగా ఉంటే మనోజ్ త్యాగి మాజీ కౌన్సిలర్; సోమేష్‌షౌకీన్ కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే కాగా ఆప్‌లో ఈ ఏడాదే చేరారు.

# డిప్యూటీ సిఎం భట్టి ముఖాముఖికి విన్నపాల వెల్లువ



## ట్రాన్స్‌కో, జెన్‌కో ఖాళీల్లో నియామకాలు చేపట్టాలని యువత వినతి

## కేన్సర్ నాలుగోస్టేజిలో ఉంది.. తల్లికి వైద్యం అందించమని ఓ కుమారుడి వేడుకోలు

## 319 వినతులు స్వీకరించిన భట్టి విక్రమార్క

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** విన్నపాలు వినవలె అంటూ రాష్ట్రం నలుమూల నుంచి డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ముఖాముఖి కార్యక్రమానికి వినతుల పెద్దఎత్తున ప్రజలు వచ్చారు. డిప్యూటీ సిఎం ఓపికగా ప్రతి అర్జీదారు సమస్యలు విన్నారు. వినతిపత్రం ఆసాంతం చదివారు. ఏవైతే వెంటనే పరిష్కారం చేయడానికి వీలు ఉందో వాటిని పరిష్కారానికి అక్కడికక్కడే ఆదేశాలు సంబంధిత అధికారులకు జారీ చేశారు. సమస్యల పరిష్కారంకు ఎన్నోరోజులుగా చెప్పులరిగేలా తిరిగిన వారిలో కొంత మంది ముఖాల్లో నవ్వులు పూసాయి. గాంధీభవన్లో గురు వారం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు నిర్వహించిన ముఖాముఖి కార్యక్ర మానికి వినతులు వెలువత్తాయి. సుమారు 319 వినతులు వివిధ సమస్యలకు పరిష్కా రం కోరుతూ డిప్యూటీ సీఎంకు విన్నవించుకున్నారు. మొదట బృందాలుగా వచ్చిన వారితో డిప్యూటీ సీఎం సమావేశం అయ్యారు. జూనియర్ లెక్చరర్ పోటీ పరీక్షలు రాసిన అభ్యర్థులు పరీ క్షలు నిర్వహించి, ఫలితాలు వెల్లడించిన ఇంకా పోస్టింగులు ఇవ్వలేదంటూ డిప్యూటీ సీఎం కలిశారు. పోస్టింగ్ ఇస్తారా లేక వేరే ఇతర పరీక్షలకు సన్నద్ధం కావాల అనే అనిశ్చితి నెలకొందని వారు డిప్యూటీ సిఎం ముందు ఆవేదన చెందారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని డిప్యూటీ సిఎం వారికి హామీ ఇచ్చారు. ట్రాన్స్‌కో, జెన్‌కోలో ఖాళీగా ఉన్న డైరెక్టర్లు, డిప్యూటీ డైరెక్టర్ల, ఇంజనీర్ల ఖాళీలను భర్తీ చేయాలని సంబంధిత శాఖ ఉద్యోగులు కోరారు. ఇలా పలు సమ స్యలపై ఐదు బృందాలు డిప్యూటీ సీఎంకు విజ్ఞప్తి చేశారు. ఈ ఐదు కేటగిరిలకు చెందిన సమస్యలపై సంబధిత అధికారులను వివరణ కోరుతూ లిఖిత పూర్వక ఆదేశాలు జారీ డిప్యూటీ సిఎం జారీ చేశారు. తదుపరి సాధారణ పౌరులు, కార్యకర్తల సమస్యలు విని సంబంధిత అధికారులకు సమస్యలు పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా ఇందిరమ్మ ఇల్లు, పెన్షన్లు, వికలాంగుల పెన్షన్లు, నామినేటెడ్ పదవుల కోసం కాంగ్రెస్ నేతలు తమ విజ్ఞప్తులు సమర్పించారు. తన తల్లి మాడుగు కళ్యాణి (42) బ్రెస్ట్ కేన్సర్‌తో బాధపడుతుందని కుమారుడు వైద్యం కోసం ఆర్థికసహాయం అర్థించారు., క్యాన్సర్ ఫోర్త్ స్టేజిలో ఉందని హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని ఆమె కుమారుడు మహేష్ విజ్ఞప్తి చేశారు. వెను వెంటనే స్పందించిన డిప్యూటీ సీఎం ఆసుపత్రి బిల్లులు తీసుకువచ్చి సబ్‌మిట్ చేసి, ఆ మొత్తానికి ఎల్‌ఓసి తన వద్ద తీసుకోవాల్సిందిగా తెలిపారు. ఎల్‌ఓసి మంజూరు బాధ్యతలను ప్రత్యేకంగా పర్యవేక్షించాల్సిందిగా తన పీఏలకు ఆదేశించి క్యాన్సర్ రోగి కుమారుడు మహేష్ కు తన సెల్ నెంబరు ఇచ్చి ఇబ్బంది ఉంటే ఫోన్ చేయాల్సిందిగా తెలిపారు. జూ పార్కులో డైట్ బిల్స్ పెండింగ్లో ఉన్నాయని సిబ్బంది కోరగా... వెంటనే మంజూరు చేయా లంటూ అధిక శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తన లాండ్రీ షాపుకు 20వేల కరెంటు బిల్లు వచ్చినట్టు ఓ వినియోగదారుడు సమస్యను దృష్టికి తీసుకురాగా పరిష్కరించాల్సిందిగా సమాధి అధికారులను సెల్‌ఫోన్‌లో ఆదేశించారు. వినతుల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కార్యాలయానికి సంబంధించి 28 దరఖాస్తులు రాగా, సిఎంఒ కార్యాలయానికి సంబంధించి 199, రెవెన్యూ శాఖకు సంబంధించి 41, పౌర సరఫరాల శాఖ 9, రవాణా శాఖ, బిసి వెల్ఫేర్‌కు సంబంధించి 4, పర్యాటకశాఖకు సంబంధించి 2, దేవాలయ, అటవీశాఖకు సంబంధించిన 8, పిసిసి కార్యాలయం సంబంధించి 19, జిహెచ్ఎంసి 6, వ్యవసాయ శాఖకు సంబంధించిన 8 దరఖాస్తులు వచ్చాయి.

# డిసెంబర్ 9 నుంచి గ్రూప్-2 హాల్‌టికెట్లు

### 15, 16 తేదీల్లో పరీక్షల నిర్వహణ

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గ్రూప్-2 పరీక్షలకి సంబంధించిన హాల్ టికెట్లను డిసెంబర్ 9 నుంచి అందుబాటులోకి తేనున్నట్లు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపీఎస్‌సీ) ప్రకటించింది. గ్రూప్-2 హాల్ టికెట్లను డిసెంబర్ 9 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించింది. డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో పరీక్షలను నిర్వహిస్తారు. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 783 గ్రూప్-2 పోస్టులకు టీజీపీఎస్‌సీ నోటిఫికేషన్ నంబర్ 29-2022ను డిసెంబర్ 29, 2022న జారీ చేసింది. గ్రూప్-2 పోస్టులకి రాష్ట్రం లోని 5.51లక్షల మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. డిసెంబర్ 15, 16 తేదిల్లో ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు.. తిరిగి సాయంత్రం 3 గంటల నుంచి 5.30 గంటల వరకు పరీక్షలను నిర్వహించనున్నారు. డిసెంబర్ 15న ఉదయం పేపర్-1 పరీక్ష జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీపై ఉంటుంది. మధ్యాహ్నం నిర్వహించే పేపర్-2 పరీక్ష హిస్టరీ, పాలిటీ అండ్‌న సొసైటీ పరీక్ష ఉంటుంది. డిసెంబర్ 16న ఉదయం పేపర్-3 పరీక్ష ఎకానమీ అండ్ డెవలప్‌మెంట్ పరీక్షను నిర్వహించనుండగా.. మధ్యాహ్నం పేపర్-4 పరీక్ష తెలంగాణ మూవ్‌మెంట్ అండ్ ఫార్మేషన్‌పై ఉంటుంది. పరీక్షలకి సంబంధించి అరగంట ముందుగానే పరీక్షా కేంద్రం గేట్లను మూసివేయనున్నట్లు టీజీపీఎస్‌సీ స్పష్టం చేసింది. హాల్ టికెట్ల డౌన్‌లోడ్‌కి సంబంధించి సాంకేతిక సమస్యలు ఏమైనా ఉంటే కమిషన్ కార్యాలయంలోని హెల్ప్‌డెస్క్ నంబర్ 040-23542185 లేదా 040-23542187 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

# అమెరికాలో తుపాకీతో కాల్చుకుని ఉప్పల్ యువకుడి ఆత్మహత్య


ఆర్యన్‌రెడ్డి (ఫైల్)

**హైదరాబాద్ (ఉప్పల్), నవంబరు 21, ప్రభాత వార్త :** అమెరికాలో ఎంఎస్ చేసేందుకు వెళ్లిన ఉప్పల్‌కు చెందిన ఒక విద్యార్థి అనుమానాస్పదస్థితిలో ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఉన్నత చదువులకు కొడుకును అమెరికాకు పంపించగా, అతను తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకోవడం స్థానికంగా తీవ్ర విషాదం నింపింది. నల్లగొండ జిల్లా బీబీనగర్‌కు చెందిన మధుసూదన్‌రెడ్డి, దీప నగరానికి వచ్చి ఉప్పల్ ధర్మపురికాలనీ సమీపంలోని సాయిరాంనగర్ కాలనీలో ఉంటున్నారు. వీరి కుమారుడు ఆర్యన్‌రెడ్డి (23)ని మూడేళ్ల క్రితం ఆమెరికాకు పంపించారు. ఈ యేడాది డిసెంబర్‌లో అతని చదువు పూర్తవుతుందని బంధువులు తెలిపారు. కాగా ఈ నెల 13న అమెరికా జార్జియా రాష్ట్రం అట్లాంటాలోని తన ఇంట్లో ఆర్యన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు చేసుకున్నట్లు వారు పేర్కొంటున్నారు. అదేరోజు ఇంట్లో తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు అక్కడి పోలీసుల నుంచి సమాచారం అందింది. దీంతో మృతుడి కుటుంబసభ్యులు ఉన్నత చదువులు చదుకుంటాడని ఆశించి అమెరికాకు పంపిస్తే ఆత్మహత్య చేసుకోవడం ఏమిటని తల్లిదండ్రులు రోదిస్తున్నారు. కాగాయువకుడి మృతిపై బంధువులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అతని మృతదేహం శుక్రవారం ఉదయం ఉప్పల్‌కు చేరుకుంటుందని బంధువులు తెలిపారు.

# ఆడబిడ్డకో న్యాయం.. అదానీకో న్యాయమా?

### ప్రధాని నరేంద్రమోడీపై ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 21:** సోలార్ ఎనర్జీ కొనుగోలు ఒప్పందం కోసం 5 రాష్ట్రాల ప్రభుత్వ పెద్దలకు అదానీ గ్రూప్ లంచాలు ఇచ్చినట్లు అమెరికాలో నమోదైన కేసుపై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత గురువారం ఎక్స్ వేదికగా స్పందించారు. ఆడబిడ్డకో న్యాయం.. అదానీకో న్యాయమా? అని కవిత ప్రశ్నించారు. ఆధారాలు లేకున్నా, ఆడబిడ్డను అరెస్టు చేయడంలో మోడీ సర్కార్‌కు ఎలాంటి అడ్డంకులు ఉండవన్నారు. అదే ఆధారాలు ఉన్నా అదానీని అరెస్టు చేయటం మాత్రం కష్టమా అని ప్రశ్నించారు. ఎన్నిసార్లు ఆరోపణలు వచ్చినా, అదానీవైపే ప్రధాని ఉంటారా? అని కవిత తెలుగు, ఇంగ్లీష్‌లో చేసిన ట్వీట్లలో పిఎం నరేంద్ర మోడీని ప్రశ్నించారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కవితను సిబిఐ, ఇడి అరెస్ట్ చేయడంతో ఇటీవల వరకు తీహార్ జైలులో ఉన్నారు. కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో 164 రోజుల తర్వాత బయటకువచ్చారు. కవిత హైదరాబాద్ వచ్చిన తర్వాత ప్రస్తుత రాజకీయ పరిణామాలపై స్పందించడం ఇదే తొలిసారి. జైలు నుంచి విడుదల అయ్యాక తొలిసారి కవిత ఎక్స్ వేదికగా రాజకీయ వ్యాఖ్యలు చేయడం హాట్ టాపిక్‌గా మారింది. పొలిటికల్ రీఎంట్రీ ఇవ్వబోతున్నారని సంకేతాలు ఇస్తున్నట్లు పార్టీ శ్రేణుల్లో చర్చానీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలోనే కవిత తాజా ట్వీట్ వైరల్‌గా మారింది. ట్వీట్ చేసిన గంటలోపే వెయ్యికిపైగా లైక్స్, వందకుపైగా కామెంట్స్ వచ్చాయి.


మాసానిపల్లిలో మీడియాతో మాట్లాడుతున్న మాజీమంత్రి హరీశ్‌రావు

# కాంగ్రెస్‌ది కబ్జాల చరిత్ర

### బ్లాక్‌మెయిల్ చేస్తే భయపడం: మాజీమంత్రి హరీశ్‌రావు

**జోగిపేట, నవంబరు 21, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి ఎన్ని రకాలుగా బ్లాక్ మెయిల్ చేసినా ప్రజా సమస్యలు లేవనెత్తడంలో వెనక్కితగ్గే పరిస్థితి లేదని మాజీమంత్రి హరీశ్‌రావు విమర్శించారు. గురువారం మండల పరిధిలోని మాసానిపల్లిలో పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణంలో భాగంగా విగ్రహప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రంగనాయక్‌సాగర్‌లో తాను భూకబ్జాలకు పాల్పడ్డానని ముఖ్యమంత్రి ఆరోపణలు చేస్తున్నారని, అందులో ఏమాత్రం వాస్తవం లేదని స్పష్టం చేశారు. తాను న్యాయబద్ధంగా పట్టాదారులైన రైతులనుంచి ధరణి ద్వారా కొనుగోలు చేశానని, ఆ ప్రకారమే 13 ఎకరాలు ఉందని, అంతకుమించి గుంట భూమి కూడా ఎక్కువగా లేదని, అంతేకాకుండా అందులో ఎలాంటి ఇరిగేషన్ భూములు లేవని పేర్కొన్నారు. అయినాకూడా అను మానాలుంటే ముఖ్యమంత్రి నేరుగా అక్కడకు వచ్చి సర్వే చేయిస్తానంటే అందుకు తాను సిద్ధమని తెలిపారు. భూములు కబ్జాచేసే చరిత్ర మీదని ముఖ్యమంత్రిని ఉద్దేశించి ఆరోపించారు. రైతులకు ఎక్కడ అన్యాయం జరిగినా నిలదీస్తామని హెచ్చరించారు.

# కాంగ్రెస్ సంక్షేమం ప్రతి వంటింటికి చేరింది

### మహిళల ఉచిత ప్రయాణంతో జీవనోపాధులకు మార్గం సుగమం

### మహిళాకాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమపథకం రూ.500 గ్యాస్ సిలెండర్, 200యూనిట్లవరకు ఉచితన విద్యుత్ కారణంగా ప్రతి వంటింటికి కాంగ్రెస్ పార్టీ చేరిందని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావు అన్నారు. గురువారం గాంధీభవన్‌లో మహిళా కాంగ్రెస్ సమావేశంకు టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై కాంగ్రెస్‌పై ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలను ఎదుర్కొని మహిళలకు వాస్తవాలు వివరించాలని కోరారు.

ఈ సందర్భంగా మహిళాకాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావు మాట్లాడుతూ ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలు దూరప్రాంతాలకు ప్రయాణం చేసి వారి జీవనోపాధులను మెరుగుపరుచుకునేందుకు మార్గం సుగమం అయిందని అన్నారు. త్వరలోనే మహిళలకు ఇందిరమ్మ ఇళ్ళుకూడా అందిస్తారని ఆమె తెలిపారు.

తెలంగాణలో గత పదినెలలలో కనివిని ఎరుగని రీతిలో సంక్షేమం అభివృద్ధి జరుగుతున్నదని ఆమె ఆనందం వ్యక్తంచేశారు. విజయోత్సవాలలో మహిళ భాగస్వామ్యం పెంచాలని ఆమె సూచించారు.

# మహిళా రిజర్వేషన్‌లు అమలుచేయాలి

### భారత జాతీయ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సృజన



నర్సాపూర్ సిపిఐ కార్యాలయంలో జరిగిన మహిళా సమాఖ్య మహసభలో మాట్లాడుతున్న భారత జాతీయ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సృజన తదితరులు

**నర్సాపూర్ నవంబరు 21. ప్రభాతవార్త:** షరతులు లేకుండా మహిళా రిజర్వేషన్‌లు అమలు చేయాలని భారత జాతీయ మహిళా అధ్యక్షురాలు సృజన అన్నారు. గురువారం నర్సాపూర్ సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ అనుభంద భారత జాతీయ మహిళా సమాఖ్య 22 వ మహిళ సభలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సృజన మాట్లాడుతూ మహిళల పై దాడులు అధికమవుతున్న తరుణంలో ఎక్కడ అఘాయిత్యాలు జరిగితే అక్కడ మహిళా సభ్యుల అధ్వర్యంలో ధర్నాలు, పోరాటాలు చేసి పరిష్కారం చేయబడుతుందన్నారు. అంతేగాక ప్రభుత్వ కార్యాలయాల్లో లంచాల పై ఉద్యమించే సత్తా కలిగిన ఉన్నదన్నారు. ఈ మహిళా సమాఖ్యలో సభ్యత్వం తీసుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయని తెలిపారు. ఈమేరకు మూఢనమ్మకాలు, మోసపూరిత రాజకీయాల పై సమరశంఖరావం పూరించవచ్చని అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు, ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి అమలు చేయనందున ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూలదోసి కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టారని తెలిసారు. కాగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఇచ్చిన హామీలు వృద్ధాప్య, వికలాంగుల పించన్‌లు పెంచుతామని ఇప్పటి వరకు పెంచలేదని, మహిలక్ష్మి పథకం ఏమైందని, రుణ మాఫీ ఎంతవరకు వచ్చిందని ఈ హామీలన్ని అమలు చేయలేదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేనందున ప్రభుత్వాన్ని నిలదీయవల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వీటినన్నింటిని నిలదీయడానికి మహిళా సమాఖ్యలో ఒక నాయకురాలు ఉండాలన్నారు ఈ నాయకురాలు అధ్వర్యంలో గ్రామగ్రామాన మహిళా సమాఖ్య కమిటీలు ఏర్పాటు చేసి తద్వార ధర్నాలు, పోరాటాలు చేయాలని ఆమె పిలుపు నిచ్చారు. ఈ మేరకు గతంలో మహిళా సమాఖ్య పోరాట ఫలితంగానే ఇప్పుడున్న మహిళలకు రిజర్వేషన్‌లు కొన్ని పథకాలు అమలు చేసుకున్నామని తెలి పారు. ఈ మేరకు మహిళలందరు భారత జాతీయ మహిళా సమాఖ్యలో సభ్యులుగా చేరాలని అన్నారు. ఇందులో చేరిన సభ్యులకు ఈ నెల 23 న హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్‌లో మహిళా సమాఖ్య అధ్వర్యంలో మహిళా సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. మహిళా సమాఖ్య సభ్యులందరు అధిక సంఖ్యలో ఈ సదసులో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో భారతజాతీయ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఫైమీదాబేగం, జిల్లా నాయకురాలు విజయలక్ష్మి, మెదక్ జిల్లా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి టిఎం కాలేఖ్, సిపిఐ నాయకులు నాగరాజు, సాయిలు మహిళలు తదితరులు పాల్గొన్నారు..

# మానవ తప్పిదాల వల్లనే అడవుల్లో అగ్నిప్రమాదాలు

### అటవీ శాఖ పిసిసిఎఫ్ డోబ్రియాల్

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త :** మానవ తప్పిదాల కారణంగా అడవులలో అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయని తెలంగాణ అటవీ దశాల ప్రధాన సంరక్షణాధికారి ఆర్ఎం డోబ్రియాల్ అన్నారు. ఈ ప్రమాదాల కారణంగా జీవ పరిణామ వ్యవస్థకు భంగం కలిగే ప్రమాదం ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. అటవీ అగ్నిప్రమాదాలు, నివారణ చర్యలు వాటికి సంబంధించి వాడే పరికరాలు అంశంపై వివిధ రాష్ట్రాలకు చెందిన అటవీ శాఖ అధికారులతో రెండు రోజుల పాటు నిర్వహించే వర్క్ షాప్ గురువారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్ డోబ్రియాల్, కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖ ఇన్స్‌పెక్టర్ జనరల్ రాజేశ్, ఎన్‌డిఆర్ ఎఫ్ ఇన్స్‌పెక్టర్ జనరల్ నరేంద్ర సింగ్, ఐఐఎఫ్ఎం డైరెక్టర్ రవిచంద్రన్ పాల్గొన్నారు. రెండు రోజుల పాటు జరగనున్న ఈ వర్క్ షాప్‌లో దేశవ్యాప్తంగా ఉన్న అడవులలో అగ్ని ప్రమాదాలు సంభవించిన తీరు తెన్నులు వాటి పరిణామాలపై ఈ సందర్భంగా డోబ్రియాల్ మాట్లాడుతూ అడవులలో అగ్నిప్రమాదాలు కొన్ని తెలిసి మరికొన్ని తెలియక జరుగుతా యన్నారు. అందువల్ల అగ్నిప్రమాదాలు సంభవించకుండా ఉండటానికి ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. కేంద్ర అటవీ మంత్రిత్వ శాఖ రాజేశ్ మాట్లాడుతూ దేశం మొత్తం మీద జరిగే అగ్ని ప్రమాదాలు ఏయే రాష్ట్రాల్లో ఎక్కువగా జరిగాయి అనే అంశంపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. గతేడాది ఎక్కువగా ఉత్తరాఖండ్ రాష్ట్రంలో ఎక్కువగా ఈ ప్రమాదాలు జరిగినట్లు తెలిపారు. ఎన్‌డిఆర్ఎఫ్ ఇన్స్‌పెక్టర్ జరరల్ నరేంద్ర సింగ్ మాట్లాడుతూ అగ్ని ప్రమాద నివారణ చర్యల్లో ఎన్డీఆర్ఎఫ్ దళాలు భాగస్వామ్యం అయ్యేందుకు అటవీ శాఖలతో సమన్వయం చేసుకునేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా మూడు దళాలను ఏర్పాటు చేశామన్నారు. ఐఐఎఫ్ఎం డైరెక్టర్ రవిచంద్రన్ మాట్లాడుతూ దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల్లో ఇలాంటి వర్క్ షాప్‌లను నిర్వహించి అన్ని అంశాలపై ఆ రాష్ట్ర అటవీ శాఖాధికారులకు అవగాహన కలిగించేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. తెలంగాణ అటవీ శాఖాధికారి సిరిపురం మాధవరావు రచించిన ఫారెస్ట్ ఫైర్ మేనేజ్ మెంట్ ఇన్ తెలంగాణ అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిసిసిఎఫ్ అడ్మిన్ సునీత భగవత్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# యువతకు అనేక ఉద్యోగ అవకాశాలు



### మహేశ్వరం నియోజకవర్గం మామిడిపల్లి హార్డ్‌వేర్ పార్కులో వేలాదిమందికి ఉద్యోగాలు

### రఘువంశీ ఎయిరోస్పేస్ యూనిట్ తయారీ కేంద్రానికి శంకుస్థాపన

### ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

**మహేశ్వరం, నవంబరు 21, ప్రభాతవార్త:** గత దశాబ్దన్నర కాలంలో ఎయిరోస్పేస్‌లో ఉద్యోగులకు అపారమైన ఉద్యోగ అవకాశాలు వచ్చాయని ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గారు అన్నారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గం లోని మామిడిపల్లి గ్రామంలోని హార్డువేర్ పార్కులో రఘువంశీ ఏరోస్పేస్ తయారీ యూనిట్ కేంద్రాన్ని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, చైర్మన్ రఘు వంశీ తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ..మహేశ్వరం నియోజకవర్గంలో హార్డ్ వేర్ పార్క్, ఫ్యాబ్ సిటీ, ఫోర్త్ సిటీ అనేక అంతర్జాతీయ కంపెనీలు ఉన్నాయని అందువల్ల స్థానిక యువతీ యువకులకు బోలెడన్ని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరుకు తాయని ఆయన చెప్పారు. ఆయా కంపెనీలకు తగినట్లు యువకులు స్కిల్స్ డెవలప్‌మెంట్ చేసుకోవాలని ఆయన సూచించారు. మహేశ్వరం నియోజకవర్గం ప్రాంతాన్ని ఇతర ప్రాంతాలకు దీటుగా తీర్చిదిద్దడానికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనులు చురుకుగా కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. తద్వారా ఈ ప్రాంతం తో పాటు ఇక్కడి భూముల ధరలు విపరీతంగా పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం సంస్థ చైర్మన్ రఘువంశీ మాట్లాడుతూ.. రఘువంశీ ఏరోస్పేస్ ను 20 ఏళ్ల క్రితం 10 మంది ఉద్యోగులతో తన తండ్రి ప్రారంభించారని నేడు 2 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా సంస్థ ఎదగటం గర్వంగా ఉందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో టీఎస్ ఐఐసి ఎండి విష్ణువర్ధన్ రెడ్డి, ఏరోస్పేస్, డిఫెన్స్ డైరెక్టర్ ప్రవీణ్, డి ఆర్ డి ఓ శాస్త్రవేత్త యు. రాజబాబు, భారత్ బయోటిక్ సిఐఐ, ఈడి చైర్మన్ సాయి ప్రసాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగు జంగారెడ్డి, కృష్ణానాయక్, మదన్ పాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఆదిళ్ల జంగయ్య, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 3న హైదరాబాద్‌లో కాంగ్రెస్ భారీ బహిరంగ సభ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 21:** ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా డిసెంబర్ 3వ తేదీన హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించాలని సిఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా ఎవరిని పిలవాలన్న దానిపై సీనియర్ నాయకులతో సిఎం చర్చించారు. అనారోగ్యం కారణంగా సోనియా గాంధీ వచ్చే అవకాశం లేకపోవడంతో రాహుల్, ప్రియాంక గాంధీల్లో ఎవరినో ఒకరిని ఈ సభకు తీసుకువచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. వారు రాని పక్షంలో ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కూడా ఆహ్వానించాలని ఈ సమావేశంలో చర్చించినట్టుగా తెలుస్తోంది.

# ఎసిబి వలలో చిక్కిన అవినీతి అధికారిణి

### రూ.20వేల లంచంతో పట్టుబడిన సీనియర్ డ్రాఫ్ట్‌మన్

**మహబూబాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** మహబూబాబాద్ జిల్లా కలెక్టరెట్‌లోని జిల్లా సర్వే, భూరికార్డుల అధికారి కార్యాలయంలో సీనియర్ డ్రాఫ్ట్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న జ్యోతి శర్మబాయి గురువారం ఏసీబీ వలలో చిక్కింది. ఏసీబీ డిఎస్పి సాంబయ్య తెలిపిన వివరాల ప్రకారం వరంగల్‌కు చెందిన వ్యక్తి గత నెల 28న జిల్లాలోని గుద్రాతిమడుగు గ్రామం లో భూమిని కొనుగోలు చేశారు. అట్టి భూమి సర్వే నెంబర్‌పై ఏమైనా వివాదాలు ఉన్నాయా అని తెలుసుకోవడానికి సీనియర్ డ్రాఫ్ట్‌మెన్‌ను కలిసి టిఫన్‌కు రూ.5వేలు చెల్లించాడు. ఈ నెల 12న మరల సదరు అధికారిణి కలసి వివరాలు అడుగగా మరో 20వేలు ఇస్తే వివరాలు తెలుపుతామని చెప్పడంతో సదరు వ్యక్తి లంచం డబ్బులు ఇవ్వడం ఇష్టంలేక వరంగల్ ఏసీబీని ఆశ్రయించాడని తెలిపారు. గురువారం సదరు అధికారిణి రూ.20వేలు లంచడం తీసుకుంటుండగా రెడ్‌హండెడ్‌గా పట్టుకున్నట్లు తెలిపారు. ఆమెను వరంగల్ ఏసీబీ కోర్టులో హాజరుపరుచనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగులు లంచం తీసుకోకుండా పనులు చేయాలని సూచించారు. ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే 1064 సమాచారం ఇవ్వాలని ఏసీబీ డిఎస్పి తెలిపారు. ఆయన వెంట సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.


పట్టుబడిన జ్యోతిశర్మబాయి

# అమీన్‌పూర్ మున్సిపాలిటీలో ఎసిబి సోదాలు

### ఇంటి నంబర్ కేటాయింపునకు లంచం అడిగిన గత పంచాయతీ కార్యదర్శి సచిన్

### లంచం ఇస్తూ విడియో తీసిన వ్యక్తి ఎసిబికి ఫిర్యాదు

### అతడిని అదుపులోకి తీసుకున్న ఎసిబి అధికారులు


ఎసిబి అధికారులు అదుపులోకి తీసుకున్న సచిన్

**అమీన్‌పూర్, నవంబరు 21, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో ఎసిబి మెదక్ జోన్ డిఎస్పీ సుదర్శన్ ఆధ్వర్యంలో అధికారులతో కలిసి గురువారం సోదాలు నిర్వహించారు.

గ్రామాల రికార్డులను పరిశీలిం చడంతో పాటు ఐలాపూర్‌నకు సంబంధించిన పలు పర్మిషన్‌లపై వచ్చిన ఫిర్యాదులు ఆధారంగా తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో గతంలో ఐలాపూర్ పంచాయతీ కార్యదర్శి అయిన సచిన్‌ను అదుపులోకి తీసుకొని విచారించి లంచం తీసుకున్నట్లు నిర్ధారిం చారు. ఐలాపూర్ పంచాయతీ ఇటీవలే అమీన్ పూర్ మున్సి పాలిటీలో విలీనం అయింది.

తలారి మల్లేష్ ఇంటి నంబర్ కోసం గత పంచాయతీ కార్యదర్శి సచిన్‌ను ఆశ్రయిం చగా మల్లేష్‌తో రూ. 25 వేలకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. తొలి విడతగా రూ. 10 వేలిచ్చాడు. మరో రూ.15 వేలు ఇ స్తూ విడియో తీసాడు. ఆ ఆధారంగా సెప్టెంబర్‌లో ఎసిబి అధికారులకు ఫిర్యాదు చేశాడు. రంగంలోకి దిగిన ఎసిబి అధికారులు సచిన్‌ను విచారించి అతడిని ఇంటి వద్ద అదుపులోకి తీసుకున్నారు.


సదస్సులో అభినందన తెలుపుతున్న జెఎసి నాయకులు

# 7న 'రాష్ట్రవ్యాప్త ఆటో బంద్': జెఎసి

**హైదరాబాద్ (సైఫాబాద్), నవంబరు 21, ప్రభాతవార్త:** 11 యేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ డిమాండ్ చేస్తూ డిసెంబరు 7న 'రాష్ట్రవ్యాప్త ఆటోబంద్' నిర్వహిస్తున్నామని రాష్ట్ర ఆటోడ్రైవర్స్ యూనియన్స్ జెఎసి కన్వీనర్ బి.వెంకటేశం తెలిపారు. ఆదే రోజున రాష్ట్రవ్యాప్తంగా లక్ష మంది ఆటో డ్రైవర్లు ర్యాలీ నిర్వహిస్తారని, భారీ బహిరంగ సభ చేపడతామని చెప్పారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం దుర్మార్గమని ఆయన నిశితంగా విమర్శించారు. ఈ సదస్సులో ఎఐటియుసి సీనియర్ నాయకుడు వి.ఎస్. బోస్‌తోపాటు పి.శ్రీకాంత్ (సిఐటి యు), వి.ప్రవీణ్ (టియుసిఐ), ఎంఎ సలీం (యుటిఎడిడబ్ల్యూఎ), ఎ.సత్తిరెడ్డి (టిఎడిఎస్), వి.మారయ్య, రాంబాబుయా దవ్ (బిఆర్‌టియు) తదితరులు మాట్లాడారు. బి.వెంకటేశం మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కారించకుండా మోసం చేసిందన్నారు. వి.మారయ్య మాట్లాడుతూ గ్రేటర్‌లో 20వేల కొత్త ఆటోలకు పర్మిట్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.




గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఐఎఎస్ అధికారి ఎల్వీ సుబ్రహ్మణ్యం, మాజీ ఐపిఎస్ అధికారి ఎం. నాగేశ్వరరావు, డాక్టర్ వెలగపూడి ప్రకాశరావు, ఎల్వీ గంగాధరశాస్త్రి తదితరులు

## ఒక్కో మతానికి ఒక్కో రూల్ ఎందుకు?

### హిందూ దేవాలయాలను ప్రభుత్వ ఆధీనం నుంచి తప్పించాలి

### సనాతన ధర్మపరిరక్షణ, గ్లోబల్ హిందూ హెరిటేజ్ ఫౌండేషన్ డిమాండ్

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** హిందూ దేవాలయాలను ప్రభుత్వ ఆధీనం నుంచి తప్పించాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. సనాతన ధర్మ పరిరక్షణ, గ్లోబల్ హిందూ హెరిటేజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ మీడియా సమావేశం జరిగింది. మాజీ ఐఎఎస్ అధికారి ఎల్వీ సుబ్రహ్మణ్యం, మాజీ ఐపీఎస్ అధికారి ఎం. నాగేశ్వరరావు, డాక్టర్ వెలగపూడి ప్రకాశరావు, ఎల్వీ గంగాధరశాస్త్రి హాజరై గ్రంథాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతానికి ఒక రూల్ ఎందుకని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మన దేశంలో ఆలయాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. ఎందుకు స్వాధీనం చేసుకున్నారంటే సమాధానం ఇవ్వడం లేదన్నారు. హైందవ దేవాలయాల్లో ఉన్న కొందరు అధికారులకు హిందూ దేవుళ్లపై విశ్వాసం ఉండదు..అలాంటి వారు భక్తులకు, ప్రజలకు ఎలా సేవ చేస్తారని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా ఉన్న మసీదులను, చర్చిలను ఎందుకు అదే మతస్తుల ఆధీనంలో ఉంచుతున్నారని, హిందూ దేవాలయాలను ఎందుకు ప్రభుత్వ ఆధీనంలో ఉంచుకుంటున్నారని ప్రశ్నించారు. లౌకికవాదం పేరు చెప్పి రాజకీయం చేసే రాజకీయ నాయకులను, పార్టీలను హిందువులు నిలదీయాలన్నారు. భారత దేశాన్ని వెంటనే హిందూ రాష్ట్రంగా ప్రకటిస్తూ హిందువులను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని తెలియజేశారు. దేవాలయాలకున్న ఆస్తులను కాపాడు కోవడంలోనూ ఇబ్బందులు ఎదురౌతున్నాయని భక్తులు ఇచ్చిన డబ్బులు దుర్వినియోగం అవుతున్నాయన్నారు. వెంటనే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు హిందూ దేవాలయాలను తమ చర నుండి విముక్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రామెల్ల అవధానులు, పంకజ్ శ్రీనివాసన్ తదితరులు పాల్గొని మాట్లాడారు.

## జెఎల్ ఇంగ్లిష్, మ్యాథ్స్ సెలెక్టెడ్ అభ్యర్థుల లిస్టు ప్రకటన

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఖాళీగా ఉన్న జూనియర్ లెక్చరర్ పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన జేఎల్ పరీక్షలకి సంబంధించి ఇంగ్లిష్, మ్యాథ్స్ సెలెక్టెడ్ అభ్యర్థుల లిస్టును తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపీఎస్సీ) ప్రకటించింది. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఖాళీగా ఉన్న 1393 జేఎల్ పోస్టుల భర్తీ కోసం టీజీపీఎస్సీ నోటిఫికేషన్ నంబర్ 22-2022ను డిసెంబర్ 9, 2022ను జారీ చేసింది. అనంతరం పరీక్షలను నిర్వహించింది. వారికి మెరిట్ జాబితాను ప్రకటించి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను టిజిపిఎస్‌సి పూర్తి చేసింది.

## మేడిగడ్డ విచారణకు జస్టిస్ పిసి ఘోష్ రాక

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** మేడిగడ్డ బ్యారేజి కుంగుబాటుపై విచారణ జరిపేందుకు జస్టిస్ పిసిఘోష్ గురువారం సాయంత్రం హైదరబాద్‌కు చేరుకున్నారు. సోమవారం నుంచి క్రాస్ ఎగ్జామినేషన్ ఉండవచ్చని భావిస్తున్నారు. రిటైర్డు ఐఎఎస్‌లు, ఐఎఎస్‌లను ఈ దఫా విచారణచేసే అవకాశం ఉంది. ఐఎఎస్, రిటైర్డు ఐఎఎస్ అధికారులను క్రాస్ ఎగ్జామినేషన్ చేసే అవకాశం ఉందని తెలిసింది. నీటిపారుదల శాఖ ప్రధాన కార్యదర్శులుగా పనిచేసి రిటైర్డు అయిన ఎస్కె జోషి,రజత్‌కుమార్, ఇంచార్జీ కార్యదర్శిగా వ్యవహరించిన సోమేష్‌కుమార్, వికాస్‌రాజ్ గత ప్రభుత్వ కాలంలో సిఎం కార్యదర్శిగా వ్యవహరించిన స్మితసబర్వాల్ ఫైనాన్స్ కార్యదర్శి రామకృష్ణారావు వంటి కీలకమైన అధికారులను ప్రశ్నించేఅవకాశం ఉంది. పూర్తి స్థాయిలో ఇప్పటికే విజిలెన్స్ రిపోర్టును, ఎన్‌డిఎస్‌ఎ రిపోర్టును జస్టిస్ ఘోష్ అధ్యయనం చేశారు. ఆ నివేదికలు, ఇతర ఇంజనీరు అధికారులతో విచారణ సందర్భంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఆయన సాగునీటి పారుదల రంగంలో అనధికారుల పాత్రను కూడా తేల్చే అవకాశం ఉంది. దాని కోసం వారిని ఇందుకు బాధ్యులైన నాన్ అఫిషియల్‌ను కూడా విచారణకు పిలిచేఅవకాశం కోసం అన్ని దారులు వెతుకున్నట్లు తెలిసింది. విజిలెన్స్ నివేదికలు ఎన్‌డిఎస్‌ఎ నివేదిక ఇతర అంశాలపై నిపుణులు సలహాలు తీసుకొంటారు.



## సిద్ధమవుతున్న 22 మహిళాశక్తి భవనాలు

### శిల్పారామంలో 106 స్టాళ్లతో ఇందిరా మహిళాశక్తి బజార్

### మొదటి విడతలో 1,000 మె.వా. సోలార్ ప్లాంట్లు ఏర్పాటు

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, శాంతికుమారి

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మహిళలను కోటీశ్వరులను చేయాలన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంకల్పంలో భాగంగా మహిళా స్వయం సహాయక బృందాలచే బస్సుల కొనుగోలు, సోలార్ ప్లాంట్ ల ఏర్పాటు, శిల్పా రామంలో ఇందిరా మహిళా శక్తి బజార్‌ల ఏర్పాటు పనులు ముమ్మరం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. ఇందిరామహిళా శక్తి కార్యక్రమం అమలుపై నేడు సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, 22 ఇందిరా మహిళ శక్తి భవనాల నిర్మాణ పనులు మొదలుపెట్టి, ఎనిమిది నెలలలో పూర్తిచేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని స్వయం సహాయక మహిళల ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించడానికై శిల్పారామంలో ఇందిరా మహిళా శక్తి బజార్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దాదాపు 106 షాప్‌లతో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ బాజార్ నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని, డిసెంబర్ మొదటి వారంలోగా ఈ పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈ ఇందిరా మహిళా శక్తి బజార్లో నిత్యం వివిధ సాంస్కృతిక సామాజిక కార్యక్రమాలు చేయటానికి మహిళలకు ఆర్థిక చేయూతకై నగరంలోని ఐ.టి సంస్థలు, ఇతర ప్రముఖ వాణిజ్య, వ్యాపార సంస్థలకు భాగస్వామ్యం కల్పించాలని సూచించారు.ఈ సంఘాల ద్వారా మొత్తం 600 బస్సులను కొనుగోలు చేయించాలని, దీనిలో భాగంగా మొదటి దశలో 150 బస్సుల కొనుగోలును సత్వరమే చేపట్టనున్నట్టు స్పష్టం చేశారు. ఈ బస్సుల నిర్వహణ బాధ్యతలను ఆర్‌టిసి చేపడుతుందని అన్నారు.వీటితో పాటు, మహిళా సంఘాల ద్వారా 4000 మోఘావాట్ల సామర్థం గల సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, మొదటి దశలో 1000 మెగావాట్ల సామర్థం గల సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయిస్తున్నామని వివరించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న ఈ ప్రాజెక్టుల ద్వారా స్వయం సహాయక మహిళా సంఘాల మహిళలకు పెద్ద మొత్తంలో ఆదాయం లభిస్తుందని సిఎస్ తెలిపారు.

# సబల మిల్లెట్స్ ఆహార ఉత్పత్తుల ఆవిష్కరణ

### భారత్ కా సూపర్ ఫుడ్స్ పేరుతో 5 రకాల ఉత్పత్తులు

### సబల మిల్లెట్స్ డైరెక్టర్ సహరి చెరుకూరి వెల్లడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 21:** రామోజీ గ్రూప్ సంస్థకు చెందిన ప్రియాఫుడ్స్ మరో ముందడుగు వేసింది. పచ్చళ్లు, వంట నూనెలు సహా ఎన్నో నాణ్యమైన ఆహార ఉత్పత్తులను అందిస్తున్న రామోజీ గ్రూప్ సంస్థ ఇప్పుడు చిరుధాన్యాలతో రూపొందించిన భారత్ కా సూపర్‌ఫుడ్‌తో ముందుకొచ్చింది. స్వర్గీయ రామోజీరావు దార్శనికతకు అనుగుణంగా సబల మిల్లెట్స్‌ను ఆవిష్కరించింది. ఎలాంటి ప్రిజర్వేటివ్‌లు, కృత్రిమ రసాయనాలు లేకుండా ఆనాటి ఆరోగ్యాన్ని నేటిరుచులతో మేళవించి 45రకాల చిరుధాన్యాల ఆహార ఉత్పత్తులను అందుబాటులోకి తెచ్చింది. ఆధునిక కాలంలో మధుమేహం, కొలెస్ట్రాల్, బీపీ సహా అనేక వ్యాధులు చుట్టుముడుతున్నాయి. ఈ రుగ్మతల నుంచి రక్షణ పొందేందుకు చిరుధాన్యాలు ఎంతో ఉపయోగ పడతాయి. మారుతున్న ప్రజల ఆహారపు అలవాట్లు, అభిరుచులకు తగ్గట్లుగా రామోజీ గ్రూప్‌నకు చెందిన ప్రియా ఫుడ్స్ విప్లవాత్మకంగా అడుగు వేసింది. ఈనాడు గ్రూప్ సంస్థ వ్యవస్థాపక ఛైర్మన్ రామోజీరావు 88వ జయంతిని పురస్కరించుకుని సబల మిల్లెట్స్ పేరిట ఆహార ఉత్పత్తులను మార్కెట్‌లోకి తీసుకొచ్చింది.

గ్రామీణ భారతావని నుంచి ప్రజలకు మంచి ఆరోగ్యాన్ని అందించే లక్ష్యంతో ఈ బృహత్ కార్యానికి రామోజీ గ్రూప్ సంస్థ ప్రియా ఫుడ్స్ శ్రీకారం చుట్టింది. చిరుధాన్యాల కొత్త బ్రాండ్స్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఈనాడు సీఎండీ చెరుకూరి కిరణ్, మార్గదర్శి చిట్ ఫండ్స్ ప్రైవేటు లిమిటెడ్ ఎండీ సీహెచ్ శైలజా కిరణ్, ఉషోదయ గ్రూప్ డైరెక్టర్ సహరి చెరుకూరి, సుజయ్ చెరుకూరి, సోహన, బృహతి పాల్గొన్నారు. సబల మిల్లెట్స్ ఉత్పత్తుల లోగోను ఈనాడు సీఎండీ చెరుకూరి కిరణ్ ఆవిష్కరించారు. చిరుధాన్యాల భోజనం, స్నాక్స్‌కు సంబంధించి ప్రచార వీడియో శైలజాకిరణ్ విడుదల చేశారు. సబల మిల్లెట్స్ వెబ్‌సైట్‌ను బృహతి, సహరి, సుజయ్ ప్రారంభించారు. సబల మిల్లెట్స్ ఆహార ఉత్పత్తుల ఆవిష్కరణ తర్వాత ప్యానెల్ డిస్కషన్ జరిగింది. ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ రాకేష్ కలపాల, పోషకాహార నిపుణులు డాక్టర్ లతాశశి, ఐఐఎంఆర్ డైరెక్టర్ డాక్టర్ తారా సత్యవతి, న్యూట్రీహబ్ సీఈవో డాక్టర్ దయాకర్ పాల్గొన్నారు. జీవనశైలి వ్యాధుల చుట్టుముడుతున్న వేళ చిరుధాన్యాలు ఎంతో రక్షణనిస్తాయని అభిప్రాయపడ్డారు. బియ్యం, గోధుమలకు ప్రత్యామ్నాయంగా ప్రతి ఒక్కరూ చిరుధాన్యాలు ఆహారంలో భాగం చేసుకోవాలని నిపుణులు సూచించారు. భారత్ కా సూపర్ ఫుడ్స్ పేరిట 45 రకాల ఉత్పత్తులను విడుదల చేశామని భవిష్యత్తులో మరింత విస్తరిస్తామని ఉషోదయ గ్రూపు డైరెక్టర్ సహరి చెరుకూరి వెల్లడించారు. అంతకుముందు రామోజీఫిల్మ్‌సిటీలో సబల మిల్లెట్ రెస్టారెంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భారత్ బయోటెక్ ఎండీ కృష్ణ ఎల్ల, సీఎండీ సుచిత్రా ఎల్ల, రేచస్ ఎల్ల,




వెంకట్ అక్షయ్, కీర్తి సోహన కుటుంబ సభ్యులు రఘు రాయల సుభాషిణి దంపతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు సబల చిరుధాన్యాల ఉత్పత్తులను కొనుగోలు చేశారు.

సబల బ్రాండ్ ఆహార వినియోగంలో ఓ క్రమబద్ధమైన సానుకూల మార్పును వేగవంతం చేసేందుకు అంకితమవుతుంది. ఈ చిరుధాన్యాలను సూపర్‌ఫుడ్‌గా అందరికీ పంచడమే మా లక్ష్యం అని సహరి చెరుకూరి తెలిపారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సబల చిరుధాన్యాల ఉత్పత్తులను ఆవిష్కరించారు. వీటికి సంబంధించిన ప్రచార వీడియోలను ఈనాడు సీఎండీ కిరణ్, మార్గదర్శి ఎండీ శైలజాకిరణ్, రామోజీరావు మనవరాళ్లు ఆవిష్కరించారు. పోషకాల విషయంలో రాజీపడకుండా ఆధునిక రుచులను మేళవిస్తూ మిల్లెట్స్ ఆహార ఉత్పత్తులను తేవడం రామోజీ గ్రూప్ నిబద్ధతకు నిదర్శమని సబల మిల్లెట్స్ డైరెక్టర్ సహరి అన్నారు.

సబల బ్రాండ్ ఆహార వినియోగంలో ఓ క్రమబద్ధమైన సానుకూల మార్పును వేగవంతం చేసేందుకు అంకితమవుతుంది. సమతుల్య పోషణను ప్రోత్సహించి సుస్థిర భవిష్యత్‌కు బాటలు వేస్తుంది. ఈ చిరుధాన్యాలను రేపటి ఆహారంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. చిరుధాన్యాల శ్రేష్ఠతను ఆధునిక వంటకాలకు జోడించి అందిస్తాం.సబల మిల్లెట్స్ ఉత్పత్తులను ఈ కామర్స్ వెబ్‌సైట్స్, సబల మిల్లెట్స్ డాట్ కామ్ ద్వారా ఆన్‌లైన్‌లోనూ కొనుగోలు చేయవచ్చని మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్ తెలిపారు. రామోజీరావు దార్శనికతను ప్రతిబింబిస్తూ నాణ్యత, శ్రేష్ఠతతో చిరుధాన్యాలను ఆధునిక రుచులతో మిల్లెట్ ఫుడ్స్‌ను అందిస్తున్నట్లు ఈనాడు సీఎండీ కిరణ్ తెలిపారు. సబల మిల్లెట్స్ ఉత్పత్తుల్లో వివిధ రాష్ట్రాల ప్రజలు వినియోగించే... కిచిడీ,కుకీలు,హెల్త్ బార్స్, మంచ్, నూడుల్స్ వంటివి ఉన్నాయి.

# భారతీయ మూలాలు చాలా గొప్పవి

### మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు

### శిల్పారామంలో ప్రారంభమైన అంతర్జాతీయ కళాప్రదర్శన

### నేడు రాష్ట్రపతి చేతులమీదుగా లోక్‌మంథన్-24 ప్రారంభం




**సైబరాబాద్ ప్రతినిధి, నవంబరు 21, ప్రభాతవార్త:** భారతదేశ మూలాలు ఎంతో గొప్పవని, మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకొని భావి తరాలకు వారసత్వంగా ఇవ్వడం ప్రతి పౌరుని బాధ్యత అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అభిప్రాయపడ్డారు. మాదాపూర్ శిల్పా రామంలో బుధవారం ఆయన వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకారులు ఏర్పాటు చేసిన అంతర్జాతీయ కళా ప్రదర్శనను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ మూలాలకు తిరిగివెళ్లాలని, గిరిజన సాంప్రదాయ వాయిద్యాలను కాపాడుకోవాలన్నారు. ప్రకృతిని కాపాడుకోవడం మనందరి బాధ్యతని, మాతృ భాషను మర్చిపోతే కన్నతల్లిని మర్చిపోయినట్లేనని అభిప్రాయపడ్డారు. చెట్టు,పుట్ట,రాయి,నీటిలో కూడా భగవంతున్ని చూసే సంస్కృతి భారతదేశానిదని కొనియాడారు. ప్రజ్ఞావాహ్ ఆధ్వర్యంలో లోక్‌మంథన్‌ను ఏర్పాటు చేయడం గొప్పవిషయమని, దీనిని భాగ్యనగర ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేంద్ర బొగ్గు,గనుల శాఖమంత్రి, లోక్‌మంథన్-24 రిసెప్షన్‌కమిటీ చైర్మన్ కిషన్‌రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ కళాకారులు, మేధావులు, ఆర్టిస్టులు, ఆలోచనాపరులు, పద్మఅవార్డు గ్రహీతలు ఈకార్యక్రమంలో పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించనున్నారని తెలిపారు. మన కుటుంబవ్యవస్థ దాని ప్రాధాన్యత, సామాజిక సామరస్యత, స్వదేశీ తదితర అంశాలపై ఆర్‌ఎస్‌ఎస్ సర్‌సంఘ్‌చాలక్ మోహన్‌భాగవత్ మార్గనిర్దేశనం చేయనున్నారని తెలిపారు.

ఎగ్జిబిషన్ శిల్పారామంలో జరుగనుండగా మంథన్ శిల్పకళా వేదికలో నిర్వహిస్తున్నామని ఈకార్యక్రమంలో తెలంగాణ ప్రజలు అందరూ పాలుపంచుకోవాలని కోరారు. 2వేలమంది ప్రతినిధులు, 2,500మంది కళాకారులు హాజరవుతున్నారని, వందకు పైగా స్టాళ్లలో వివిధ కళారూపాలను ప్రదర్శించనున్నామని తెలిపారు.

శుక్రవారం ఉదయం పదిగంటలకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లోక్‌మంథన్ కార్యక్రమాని న్ లాంఛనంగా ప్రారంభిస్తారని తెలిపారు. మూడురోజుల కార్యక్రమంలో పర్యా వరణ పరిరక్షణ, స్వదేశీ ఆచరణ, పౌరుల బాధ్యత తదితర విషయాలపై చర్చ జరుగనుందని తెలిపారు.

**ప్లాస్టిక్ వాడొద్దు**


ఈకార్యక్రమం సందర్భంగా ప్లాస్టిక్‌ను వాడొద్దనే నిర్ణయం తీసుకున్నామని, ఎక్కడా ప్లాస్టిక్ వస్తువులు వాడొద్దని పిలుపునిచ్చారు. రాజకీయాలకతీతంగా ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, భారతీయ సంస్కృతికి, ముఖ్యంగా గిరిజనులకు సంబంధించిన ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా అనేకమంది ప్రముఖులు హాజరై తమ అభిప్రాయాలను పంచుకుంటారని తెలిపారు. ఇది దేశానికి ఎంతో ఉపయోగపడే కార్యక్రమమైనందున అందరూ సహకరించాలని కోరారు.

రాష్ట్ర సాంస్కృతికశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ భారత దేశం అంటేనే వివిధ భాషలు, సంస్కృతి సాంప్రదాయాలు, కులమతాలు అయినప్పటికీ బిన్నత్వంలో ఏకత్వంగా కొనసాగుతుందన్నారు.

## జార్ఖండ్, మహారాష్ట్ర ఎన్నికల తర్వాత తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వ మార్పిడి తథ్యం

### బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** జార్ఖండ్, మహారాష్ట్ర ఎన్నికల తర్వాత తెలంగాణలో నాయకత్వ మార్పిడి తథ్యమని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ జోస్యం చెప్పారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన పదవి కాపాడుకునేందుకు, సోనియా గాంధీకి తనపట్ల నమ్మకం కలిగించుకునేలా ప్రసన్నం చేసుకోవాలని నానా రకాలుగా ప్రయత్నిస్తున్నారని ఎద్దేవా చేశారు. సోనియా దేవత అంటూ, ఆమె కాళ్లు కడిగి నీళ్ల నెత్తిమీద జల్లుకోవాలంటూ, రాహులే దేశానికి సర్వస్వమంటూ భజన చేస్తున్నారని ఎద్దేవా చేశారు. నిత్యం కాంగ్రెస్ అధిష్టానాన్ని ప్రసన్నం చేసుకోవడం, కప్పం కట్టడంపైనే రేవంత్ కాలం గడుపుతున్నారంటూ విమర్శించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన తీరుపై ఎన్.వి.ఎస్.ఎస్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యమంటే కూలగొట్టడం, కొల్లగొట్టడం, దోచుకోవడం, దాచుకోవడం, భూములు అమ్మడం, బీర్లు అమ్మడమేనా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.



## ఆదర్శ రైతుల నియామకంపై ప్రభుత్వం కసరత్తు

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసిన రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 21:** వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ కలిసింది. గురువారం సచివాలయంలో మంత్రి తుమ్మలను కలిసి ప్రతి రెవెన్యూ గ్రామానికి ఆదర్శ రైతు ఉండేలా కమీషన్ చైర్మన్ కోదండరెడ్డి ప్రతిపాదన చేశారు. కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయం, రైతు సంక్షేమం విషయంలో అనేకమైన మార్పులకు చేర్పులకు శ్రీకారం చుట్టింది. రైతులకు ఆర్థిక సాయం అందిస్తూనే వ్యవసాయంలో పెనుమార్పులు తీసుకొచ్చి రైతు ఆదాయం పెంచడానికి వ్యవసాయ విధానంలో మార్పు తేవడానికి రాష్ట్ర సర్కార్, సీఎం రేవంత్ రెడ్డి వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ను ఏర్పాటు చేశారు కమీషన్ తొలి సమావేశంలోనే రెవెన్యూ గ్రామం ప్రాతిపదికగా వెయ్యి ఎకరాలకు ఒక ఆదర్శ రైతు ఉండాలనే కమీషన్ అభిప్రాయపడిందిఇప్పటికే కమీషన్ ఆదర్శ రైతు నియామకం, విధివిధానాలు, ముసాయిదా ప్రతిపాదన అంశాలను రూపొందించింది. ఈక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలను సచివాలయంలో వ్యవసాయ, రైతు సంక్షేమ కమీషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి, సభ్యులు ఎం.భవానీ రెడ్డి, రాంరెడ్డి గోపాల్ రెడ్డి, గడుగు గంగాధర్, చెవిటి వెంకన్న యాదవ్, కేవీ నర్సింహారెడ్డి కలిసి ఆదర్శ రైతు విషయంపై ప్రతిపాదనను అందజేశారు.

## తెలంగాణలో శత్రు ఆస్తుల లెక్క తేల్చండి

### డిసెంబర్‌లోగా రికార్డుల పరిశీలన, సర్వే పూర్తి చేయండి

### ఎనిమీ ప్రాపర్టీస్ కేంద్ర, రాష్ట్ర అధికారులతో కేంద్రమంత్రి బండి సంజయ్‌కుమార్ సమీక్ష

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణలో కస్టోడియన్ ప్రాపర్టీ ఆఫ్ ఇండియా(సెపీ) సంరక్షణలో ఉన్న శత్రు ఆస్తుల(ఎనిమీ ప్రాపర్టీ) లెక్క తేల్చాలని కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని హైదరాబాద్, రంగారెడ్డి, కొత్తగూడెం, వికారాబాద్ జిల్లాల్లో శత్రు ఆస్తుల వివరాల విచారణను వచ్చే నెలాఖరు నాటికి పూర్తి చేసి, జనవరి మొదటి వారంలో నివేదిక ఇవ్వాలని సూచించారు. గురువారం నగరంలో ఒక హోటల్‌లో ఎనిమీ ప్రాపర్టీకి సంబంధించిన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సెపీ ముంబై విభాగ అధికారులతో పాటు రెవిన్యూ ముఖ్య కార్యదర్శి, సిసిఎల్‌ఏ నవీన్ మిట్టల్, హోంశాఖ సహాయమంత్రి వ్యక్తిగతకార్యదర్శి అంద్ర వంశీ, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, హైదరాబాద్, సికింద్రాబాద్, వికారాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారులు హాజరయ్యారు. 1962లో చైనీస్ దండయాత్ర, 1965 నుండి 1971 వరకు నిర్వహించిన ఇండోపాక్ యుద్ధం అనంతరం భారత్ నుండి వెళ్లిపోయి పాకిస్థాన్, చైనాలో స్థిరపడి ఆయా దేశాల పౌరసత్వం తీసుకున్న వ్యక్తులకు సంబంధించి భారత్‌లో ఉన్న ఆస్తులను శత్రు(ఎనిమీ ప్రాపర్టీ) ఆస్తులుగా ప్రభుత్వం గుర్తించింది. వీటి సంరక్షణ బాధ్యతలను కస్టోడియన్ ప్రాపర్టీ ఆఫ్ ఇండియా(సెపీ)కు అప్పగించింది. తెలంగాణ, ఏపీతోపాటు దేశవ్యాప్తంగా 21 రాష్ట్రాల్లో, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లో దాదాపు 13వేల వరకు శత్రు ఆస్తులున్నట్లు కేంద్రం వద్ద రికార్డులున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తెలంగాణలోని ఎనిమీ ఆస్తుల వివరాలపై దాదాపు 2 గంటల పాటు ప్రత్యేకంగా సమీక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా 234 శత్రు ఆస్తులన్నాయని పేర్కొన్న అధికారులు రంగారెడ్డిలో 180, హైదరాబాద్‌లో 44, కొత్తగూడెంలో ఏడు, వికారాబాద్‌లో మూడు శత్రు ఆస్తులున్నాయని వివరించారు. వీటిలో మెజారిటీ స్థలాలు అక్రమణలకు గురయ్యాయని, నిర్మాణాలు కూడా ఉన్నాయని తెలిపారు.

# పోలీసు అకాడమీలో ఘనంగా పాసింగ్‌ఔట్ పెరేడ్

### శిక్షణ పూర్తిచేసుకొన్న 1,211 మంది పోలీసులు

**హైదరాబాద్ (నార్సింగి), నవంబరు 21, ప్రభాతవార్త** : హైదరాబాద్‌లోని రాజా బహదూర్ వెంకటరామ రెడ్డి తెలంగాణ పోలీసు అకాడమిలో శిక్షణ పొందిన కానిస్టేబుళ్ల పాసింగ్ ఔట్ పరేడ్ గురువారం ఘనంగా జరిగింది. 1211.మంది సివిల్,ఏఆర్,ఎస్ఎఆర్ సిపిఎల్, ఐటీఅర్‌సి, పిటిఓ కానిస్టేబుళ్లు 9.నెలల పాటు కఠినమైన శిక్షణను పూర్తి చేసుకొని త్వరలోనే విధులలో చేరబోతున్నారు. ఈ వేడుకలకు రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. శిక్షణ పూర్తి చేసుకొని, పాసింగ్ ఔట్ పరేడ్‌లో పాల్గొన్న కానిస్టేబుళ్లు అందరూ డిజిపి జితేందర్‌కు గౌరవ వందనం చేశారు. పోలీసులందరితో అకాడమి చీఫ్ అభిలాష బిస్త్ ప్రమాణం చేయించారు. పరేడ్‌కు జనగామ జిల్లా పాలకుర్తి మండలం తుమగిరికి చెందిన కుమారి ఉప్పునూతల సౌమ్య కమాండర్‌గా వ్యవహరించారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారిలో 560.మంది సివిల్, 278.మంది ఏఆర్, 292.మంది ఏఆర్ సీపీఎల్, 81.మంది ఐటీ అండ్‌సి కానిస్టేబుళ్లు ఉన్నారు. ఈ సందర్భంగా శిక్షణా కాలంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పోలీసులకు అవార్డులు అందజేసి అభినందించారు. ఈ బ్యాచ్‌లో అత్యధికంగా వరంగల్(166), రామ గుండం(120), కరీంనగర్ (104) మంది శిక్షణ పొందారు. ఎంటెక్, ఎంఎస్,ఎంసిఏ చదివిన వారున్నారు. శిక్షణలో ఉన్న అభ్యర్థులలో ఉత్సాహంను పెంచేందుకు బోనాలు,గణేష్ పండగను వైభవంగా నిర్వహించారు. ఈ బ్యాచ్‌లో శిక్షణ పూర్తి చేసు కున్న వారికి సాంప్రదాయ,ఆధునిక చట్ట అమలు పద్దతులను ఏకీకృతం చేసే ప్రగతిశీల పాఠ్యాంశాలు బోధించినట్లు అధికారులు వివరించారు. సైబర్‌క్రైమ్, నార్కొటిక్స్, ఎన్‌డిపిఎస్ చట్టాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పాఠాలు బోధించారు. కందుల మమత, చింతల రమాదేవి, సోనియా, పెద్దోళ్ల ప్రకృతి, సౌమ్య, కృష్ణవేణి, లోలుగు భవానిలకు ప్రతిభా అవార్డులు అందజేశారు.



ఉత్తమ ప్రతిభ కనబర్చిన కానిస్టేబుళ్లకు అవార్డులు అందజేస్తున్న డిజిపి జితేందర్

ఈ సందర్భంగా డిజిపి డాక్టర్ జితేందర్ మాట్లాడుతూ తెలంగాణ పోలీసులు సమాజంలో నేరాలను అరికడుతూ శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పేందుకు అనుక్షణం అప్రమత్తంగా ఉంటున్నారని తెలిపారు. కుటుంబం కన్నా విధి నిర్వాహణకే తొలి ప్రాధాన్యతనిస్తున్నారని వివరించారు. ఉన్నత చదు వులు చదివిన వారు పోలీసు శాఖలో ఉద్యోగం చేస్తుండడం వలన సైబర్ క్రైమ్ కేసులను వేగంగా ఛేదించి, నేరగాళ్లను కటకటాల వెనక్కి పంపుతున్నామని డిజిపి జితేందర్ పేర్కొన్నారు.

# నమ్మకమైన ప్రభుత్వరంగ సంస్థ సిసిఐ సిమెంట్

### ఢిల్లీ మార్కెటింగ్ జనరల్ మేనేజర్ అలోక్‌శుక్లా



డీలర్ల సమావేశంలో మాట్లాడుతున్న సిసిఐ ఢిల్లీ మార్కెటింగ్ జనరల్ మేనేజర్ అలోక్ శుక్లా

**వికారాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** ప్రభుత్వ రంగ సంస్థ అయిన సీసీఐ సిమెంట్ నమ్మకమైనదని, ప్రైవేట్ సంస్థల వలే మోసం చేసేది కాదని ఢిల్లీ మార్కెటింగ్ జనరల్ మేనేజర్ అలోక్ శుక్లా తెలిపారు. గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని హరిత రిసార్ట్‌లో సీసీఐ సిమెంటర్ డీలర్, సబ్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీసీఐ సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యం ఉన్న దేశంలోని సిమెంట్ అవసరాలను తీర్చడానికి 1965లో భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ స్థాపించబడిందన్నారు. దీనికి జిల్లాలోని తాండూర్ లో మూడు ఆపరేటింగ్ ప్లాంట్లు ఉన్నాయన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాలకు, హిమాచల్ ప్రదేశ్, అస్సాం రాష్ట్రాలకు సేవలు అందిస్తుందని కొనియాడారు. సిమెంట్ అవసరాలను తీర్చడానికి 1987లో తాండూర్ తాలూకా కరన్‌కోట్‌లో స్థాపించబడిందని గుర్తు చేశారు.

ఆర్డినరీ పోర్ట్ ల్యాండ్ సిమెంట్ (ఒపిసి), పోట్జోలానా పోర్ట్ ల్యాండ్ సిమెంట్ (పిపిసి) తో సహా అన్ని రకాల అధిక నాణ్యతగల సిమెంట్ తయారీ, వినియోగ దారులకు విక్రయించడానికి సిసిఐ కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ ప్లాంట్ భారతీయ రైల్వేల కోసం కాంక్రీట్ స్లీపర్ల ఉత్పత్తిలో ఉపయోగించే ప్రత్యేక గ్రేడ్ సిమెంట్ అయిన ఓపీసీ 535 ను కూడా ఉత్పత్తి చేస్తుందన్నారు.

ఈ మార్కెట్లలో సిసిఐని ప్రోత్సహించినందుకు సిసిఐ రిటైలర్లు, డీలర్లకు కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ శరత్ కుమార్, రీజినల్ మేనేజర్ ఉమేష్ కుమార్ సింగ్, సీనియర్ మేనేజర్ దివాకర్ శ్రీవాస్తవ, సీనియర్ మేనేజర్ పాండే, మేనేజర్, ఆఫీసర్లు పి.వెంకట్రాములు, రోహిత్ మిశ్ర, అసిస్టెంట్ ఆఫీసర్లు దేవరాజ్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# చైనా వరల్డ్ టూర్‌లో భారత్ శుభారంభం

## బ్యాడ్మింటన్ టోర్నీలో మెరిసిన షట్లర్లు

**ఢిల్లీ:** చైనా ఓపెన్ మాస్టర్స్ వరల్డ్ టూర్ సూపర్-750 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్ షట్లర్లు మెరిశారు. బరిలోకి దిగిన వారందరూ విజయాన్ని అందుకున్నారు. ఇందులో భాగంగా మహిళల సింగిల్స్‌లో రైజింగ్ స్టార్ మాళవిక బన్సోద్, ప్రపంచ మాజీ నంబర్ వన్ పీవీ సింధు, పురుషుల సింగిల్స్‌లో భారత్ నంబర్ వన్ లక్ష్యసేన్ శుభారంభం చేశారు. ఫలితంగా వీరంతా ప్రిక్వార్టర్ ఫైనల్లోకి, ఫైనల్లోకి దూసుకెళ్లారు. పురుషుల డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి జోడీ, మహిళల డబుల్స్‌లో పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ ద్యం కూడా గెలిచి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టాయి. ఇక ఈ టోర్నీలో ప్రపంచ 36వ ర్యాంకర్, భారత్ రైజింగ్ స్టార్ మాళవిక బన్సోద్ సంచలన విజయం అందుకుంది. ప్రపంచ 21వ ర్యాంకర్, డెన్మార్క్‌కు చెందిన లైన్ హోమార్క్ జార్స్‌ఫెల్డ్‌తో జరిగిన మ్యాచ్‌లో మాళవిక 20-22, 23-21, 21-16తో గెలుపొందింది. 74 నిముషాల పాటు జరిగిన ఈ పోరులో మాళవిక తొలి గేమ్‌ను కోల్పోయినా, ఆందోళన చెందకుండా ఆడి ఆ తర్వాత రెండు గేముల్లో నెగ్గి ముందంజ వేసింది. అలాగే ప్రపంచ 11వ ర్యాంకర్, థాయ్‌లాండ్‌కు చెందిన బుసానన్ ఒంగ్ బమ్‌రుంగ్‌ఫన్‌పై సింధు తన అధిపత్యాన్ని చాటుకుంది. అమె 21-17, 21-19తో బుసాననన్‌ను ఓడించింది. 50 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సింధు గట్టిపోటీ ఎదుర్కొన్నా కీలక దశలో పాయింట్లు గెలిచి విజయాన్ని ఖరారు చేసుకుంది. ఇక పురుషుల సింగిల్స్‌లో భారత్ స్టార్ లక్ష్యసేన్ సంచలన విజయంసాధించాడు. ప్రపంచ7వర్యాంకర్, మలేషియాకు చెందిన జిజియాతో జరిగిన తొలిరౌండ్‌లో ప్రపంచ17వ ర్యాంకర్ లక్ష్యసేన్21-14,13-21,21-13తో గెలిచాడు. 57 నిముసాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో అత డి అటలో నిలకడ లోపించింది. అయితే కీలక దశలో అతడు గాడిలో పడటంతో విజ యం దక్కింది. నిర్ణాయక మూడో గేమల్లఓ స్కోరు 15-11 వద్ద లక్ష్య సేన్ వరుసగా 5 పాయింట్లు గెలిచి 21-11తో విజయానికి చేరువై, తర్వాత రెండు పాయింట్లు కోల్పోయాక, మరో పాయింట్ నెగ్గి విజయాన్ని ఖరారు చేసకున్నాడు. కాగా మహి ళల డబుల్స్‌లో పుల్లెల గాయంత్రి-ట్రెసా జాలీ జోడీ 21615, 21-14తో చైనీస్ తైపీ హు లింగ్ ఫాంగ్-జెంగ్ యు చియె జంటను ఓడింది. పురుషుల డబుల్లఓ డిఫెండింగ్ జోడీ సాత్విక్-చిరాగ్ శెట్టి జోడీ 12-21, 21-19, 21-18తో లీజె హుయో-యాంగ్ సో సువాన్ జంటను ఓడించింది.





# ఆసియా ఛాంపియన్స్‌గా భారత్

### హాకీ జట్టును విజయ పథంలో నిలిపిన దీపిక

### చైనాకు షాకిచ్చి మూడోసారి అరుదైన రికార్డు



**ఢిల్లీ:** నరాలు తెగేనఉత్కంఠ రేపిన మ్యాచ్‌లో భారత్ మహిళల హాకీ జట్టు అద్భుతం చేసింది. మహిళల ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో చూనాను ఓడించి టైటిల్‌ను సొంతం చేసుకుంది. తద్వారా ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకుంది. సొంతగడ్డపై జరిగిన ఈ మెగా టోర్నీ భారత్ డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగింది. అద్భుత విజయాలతో సెమీస్‌కు చేరుకున్న సలీమా బృందం అక్కడ జపాన్‌ను ఓడించి, ఫైనల్‌కు చేరుకుంది. వరుసగా ఆరో గెలుపు నమోదు చేసి తుది పోరుకు అర్హత సాధించింది, ఈ క్రమంలో జరిగిన ఫైనల్స్‌లో పారిస్ ఒలింపిక్స్ సిల్వర్ విజేత, ఆసియా క్రీడల ఛాంపియన్ అయిన చైనాతో తలపడింది. ఆద్యాంతం ఆసక్తి రేపిన ఈ మ్యాచ్‌లో భారత్ మహిళా జట్టు చైనాను 1-0తో ఓడించి ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకుంది. ఈ మెగా టోర్నీలో భారత్ ఛాంపియన్‌గా నిలవడం ఇది మూడోసారి. దీంతో దక్షిణ కొరియాతో కలిసి ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక టైటిళ్ల సాధించిన జట్టుగా అగ్రస్థానంలో నిలిచింది. ఇక చైనాతో ఫైనల్లో బారతన తరపున దీపికా చేసిన ఒకే ఒక్క గోల్‌తో సలీమా బృందానికి విజయం సొంతమైంది. మూడో క్వార్టర్‌లో ఆమె గోల్ కొట్టి భారత్‌ను విజయపథంలో నిలిపింది. కాగా ఈ ప్రతిష్టాత్మక టోర్నీలో 2016, 2023లో భారత్ మహిళా హాకీ జట్టు ఛాంపియన్‌గా నిలవగా, 2013, 2018లో రన్నరప్ ట్రోఫీతో సరిపెట్టుకుంది.

## ఫుట్‌బాల్ స్కేటింగ్ వరల్డ్ కప్‌కు ఇండియా టీమ్ ఫైనల్

**ఢిల్లీ:** ఫుట్‌బాల్ స్కేటింగ్ వరల్డ్ కప్‌కు ఇండియా టీమ్ ఫైనల్ అయింది. ఈ మేరకు సీనియర్, జూనియర్ జట్లను ప్రకటించారు. వీటికి అబ్దుల్ క్వాదీర్ కోచ్‌గా వ్యవహరించనున్నాడు. ఈ వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో మొత్తం 33 దేశాలు పాల్గొంటున్నాయి. ఈ ఫుట్‌బాల్ స్కేటింగ్ వరల్డ్ కప్ టోర్నీకి టర్కీ వేదిక కానుంది. ఈ టోర్నమెంట్ 26వ వరకూ జరుగనుంది.
ఈ మేరకు సీనియర్స్ జట్టులో తెలంగాణ నుండి మహ్మద్ అబ్దుల్ రకీబ్ ఉద్దీన్, తోట భార్గవ రాకేశ్, సల్లా నేత్ర, గుజరాత్ నుండి బెత్వాల మహ్మద్ హంజా షాబొద్దీన్, ఆంధ్రప్రదేశ్ నుండి మహ్మద్ నసీరుద్దీన్ ఉన్నారు. ఇక జూనియర్స్ టీమ్‌లో తెలంగాణకు చెందిన మహ్మద్ అబ్దుల్ రెహమాన్, మహ్మద్ అలీ అక్బర్, భూసా అనంత లక్ష్మీ గంగా ప్రసాద్, మహామరియం, మిత్ర ఆరోష్, మహారాష్ట్ర నుండి ఆదిత్య అవినాష్ మోగ్రే, రోహిత్ తవాడే, గుజరాత్ నుండి వివేక్ పటేల్, ఆంధ్రప్రదేశ్ నుండి పుసర్ల అభిజిత్ ఉన్నారు.

## ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్‌పై నిషేధం

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 సీజను ప్రారంభానికి ముందే ముంబై ఇండియన్స్‌కు భారీ షాక్ తగలింది. గత ఐపీ



ఎల్ సీజన్‌లో లక్నోసూపర్ జెయింట్స్‌తో ఆడిన మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ మెయిన్‌టెయిన్ చేసినందుకుగాను కెప్టెన్ హార్దిక్ పాండ్యాపై ఓ మ్యాచ్ నిషేధం విధించారు. గత సీజన్‌లో అదే చివరి మ్యాచ్ కావడంతో రానున్న ఐపీఎల్ సీజనులోని తొలిమ్యాచ్‌లోనే నిషేధాన్ని అమలు చేస్తున్నట్లు ఇండియన్ ప్రీమియర్ లీగ్ నిర్వహాక బోర్డుప్రకటించింది. ఒకమ్యాచ్ నిషేధంతో పాటు, హార్దిక్‌కు రూ. 30లక్షల జరిమానా విధించినట్లు వెల్లడించింది. అంతేకాకుండా తదుపరి మ్యాచ్‌లో హార్దిక్ ఇంపాక్ట్‌ప్లేయర్‌గానూ బరిలోకి దిగకూడదని కండిషన్ పెట్టింది. హార్దిక్‌తో పాటు, నాటి మ్యాచ్‌లోని సభ్యులైని ప్రతీ ఆటగాడికి రూ. 12 లక్షలు, లేదంటే మ్యాచ్ ఫీజులో 50 శాతం జరిమానా వర్తిస్తుందని స్పష్టం చేసింది.

# టాప్ 6లో కీలక మార్పులు

### టీమిండియా ప్లేయింగ్‌లో మార్పు

## గవాస్కర్ ట్రోఫీకై భారత్ వ్యూహం



**ఢిల్లీ:** అందరూ ఆసక్తికంగా ఎదురు చూస్తున్న ప్రతిష్టాత్మక బోర్డర్ గావస్కర్ ట్రోఫీ-2024 మరికొద్ది గంటల్లో ప్రారంభమవుతోంది. ఈ నెల 22 నుండి పెర్త్‌లోని ఆప్టస్ స్టేడియంలో భారత్, ఆస్ట్రేలియా మధ్య తొలి టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. అయితే కెప్టెన్ రోహిత్ శర్మ ఈ జట్టులో లేదు. స్టార్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ కూడా గాయపడ్డాడు. ఈ క్రమంలో పెర్త్ వేదికగా ఆస్ట్రేలియాతో తొలి టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. టీ20 వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు చేరేందుకు ఈ గావస్కర్ ట్రోఫీ టిమిండియాకు కీలకం కానున్న దృష్ట్యా ఇందుకు గాను వ్యూహాత్మకంగా ముందుకెళ్లాలని నిర్ణయించింది. ఈ నేపధ్యంలో జట్టులో కీలక మార్పులు చేస్తోంది. ఇప్పటికే టీమిండియా ఆస్ట్రేలియాలో ఈ నెల 19వ తేదీ నుండి మొదటిసారి ఇక్కడ ప్రాక్టీస్ చేసింది. ఈ సమయంలో ఫీల్డింగ్ కసరత్తుల నుండి నెట్స్‌లో బ్యాటింగ్ ప్రాక్టీస్ వరకూ ఇలా ఎన్నో సంకేతాలు వెలువడ్డాయి. రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ అందుబాటులో లేకపోవడంతో ప్లేయింగ్ 11 ఎవరుంటారనేది సందిగ్ధమైంది. ఇదే సమయంలో ఈ ఇద్దరి స్థానాన్ని సరిగ్గా ఎవరు భర్తీ చేయగలదనేదానిపై సెలక్టర్ల కమిటీ కసరత్తు చేసింది. పెర్త్ టెస్టులో బ్యాటింగ్ ఆర్డర్‌లో ఎవరిని చేర్చాలనే విషయంలో టీమిండియా ముందు పెద్ద చిక్కు వచ్చి పడింది. బోర్డర్ గావస్కర్ ట్రోఫీ తొలి టెస్టులో టీమిండియా కీలక ప్లేయర్లు లేకుండానే బరిలోకి దిగుతోంది. అలాగే ఇదే సమయంలో మరికొన్ని ప్రయోగాలకు సిద్ధమైంది. టీమిండియా బ్యాటింగ్ ఆర్డర్ ఎలా ఉంటుందో అనేదానిపై మేనేజ్‌మెంట్ కొన్ని మార్పులు చేసింది. ఆప్టస్ స్టేడియంలో జరిగిన టీమిండియా తొలి ప్రాక్టీస్ సెషన్ నుంచే దీనికి సంబంధిం అమలు చేస్తోంది. ఈ క్రమంలో టీమిండియా ప్లేయింగ్‌లో దీంతో టాప్-6 ఎవరనేది ఖరారైంది. గావస్కర్ ట్రోఫీ మ్యాచ్ ప్రారంభించే ముందు టీమిండియా ఫీల్డింగ్‌లో విభిన్నమైన కసరత్తులు చేసింది. ఈ సమయంలో మ్యాచ్ ఆడబోయే ప్లేయింగ్ 11పై పలు కీలక సూచనలు ఇచ్చింది. ముఖ్యంగా బ్యాటింగ్ లైనప్ గురించి సూచనలు ఇచ్చింది. దేవదత్ పడిక్కల్ మొదటి స్లిప్‌లో వికెట్ కీపర్ రిషబ్ పంత్‌తో పాటు, విరాట్ కోహ్లి రెండవ స్లిప్‌లో, కెఎల్ రాహుల్ మూడో స్లిప్‌లో ఉండగా, యశస్వి జై స్వాల్ గల్లీ పొజిషన్లఓ ఉండనున్నారు. ఇక ధ్రువ్ జురెల్ సిల్లీ పాయింట్‌లో ఉండనున్నాడు. ఈ ప్లేయరున ప్లేయింగ్ 11లో చోటు సంపాదించడమే కాకుండా, ఫీల్డ్ పొజిషన్ కూడా అదేవిధంగా ఉండనుంది. బ్యాట్స్‌మెన్‌లను వేర్వేరు నెట్‌లలో జోడీగా పంపనున్నారు. ఇందులో కేఎల్ రాహుల్ మొదటి నెట్‌లో ఓపెనర్ యశస్వీ జైస్వాల్‌తో ఉండాడు. పడిక్కల్ తదుపరి నెట్ సెషన్‌లో కోహ్లితో ఉండనున్నాడు. ఇది శుభ్‌మాన్ గిల్ స్తానంలో పడిక్కల్ 3వ స్థానంలో ఆడతాడు. దీంతో రిషబ్ పంత్, జురెల్ తదుపరి లైన్‌లో అంటే నంబర్ 5, 6 స్థానాల్లో ఉంటారు. ఇక సర్ఫరాగంజ్ ఖాన్, రవీంద్ర జడేజాలు త్రోడౌన్ స్పెషలిస్టలను ఎక్కువగా ఎదుర్కేందుకు సిద్ధమవుతున్నారు. అలాగే బ్యాకప్ ఓపెనర్‌గా ఆస్ట్రేలియాకు తీసుకెళ్లిన అభిమన్యు ఈశ్వరన్ పెర్త్ టెస్టులో అరంగేట్రం చేయబోడం లేదు. జైస్వాల్‌తో కలిసి రాహుల్ ఓపెనింగ్ చేయనున్నారు. మొత్తం మీద ఈ సారి గావస్కర్ ట్రోఫీని కైవసం చేసుకునే పట్టుదలతో టీమిండియా రంగంలోకి దిగుతోంది.

# అదానీ ఇన్వెస్టర్లకు రూ.2.80 లక్షల కోట్ల నష్టం



**ముంబై, నవంబరు 21:** భారీ కాంట్రాక్టులు దక్కిం చుకొని లాభపడేందుకుగానూ భారతీయ అధికారులకు దాదాపుగా రూ. 2,236 కోట్ల భారీ లంచాలు చెల్లించడానికి అంగీకరిం చారంటూ అదానీ గ్రూప్ అధినేత గౌతమ్‌అదానీపై అమెరికాలో లంచం, మోసపూరిత కుట్ర కింద నేరాభియోగాలు నమోద యిన విషయం విదితమే. అరెస్ట్ వారెంట్ కూడా జారీ అయిందంటూ వార్తలు వెలు వడడం అదానీ గ్రూప్ కంపెనీ ల షేర్లపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపింది. గురు వారం మార్కెట్ ప్రారంభ సెషన్‌లో అదానీ గ్రూపునకు చెందిన 10 లిస్టెడ్ కంపెనీల షేర్లు అమాంతం పతనమయ్యాయి. దాదాపు అన్ని కంపెనీల షేర్లు లోయర్ సర్క్యూట్ స్థాయులకు పడిపోయాయి. సుమారు 20 శాతం మేర షేర్లు క్షీణించాయి. అదానీ ఎంటర్ ప్రైజెస్, అదానీ పోర్ట్స్, అదానీగ్రీన్‌తో పాటు అన్నికంపెనీల షేర్లు ఈ జాబితా లో ఉన్నాయి. తీవ్ర అమ్మకాల ఒత్తిడితో అదానీ గ్రూప్ నకు చెందిన 10లిస్టెడ్‌కంపెనీల్లో పెట్టుబడులు పెట్టిన ఇన్వెస్టర్లు నిమిషాల వ్యవధిలోనే ఏకంగా రూ. 2.80 లక్షల కోట్లకుపైగా నష్టపోయారు. 10 లిస్టెడ్ కంపెనీల మార్కెట్ విలువ మంగళవారం రూ. 14,24,432.35 కోట్లుగా ఉండగా, గురువారం రూ. 11,91,557.79 కోట్లకు దిగజారింది. దీనిని బట్టి గురువారం ఆరంభ సెషన్‌లో ఇన్వెస్టర్లు దాదాపు రూ. 2.80 లక్షల కోట్ల మేర నష్టపోయారు. అదానీ గ్రూప్‌కు చెందిన తొలి కంపెనీ అదానీ ఎంటర్ ప్రైజెస్ లిమిటెడ్ అత్యధికంగా వాల్యుయేషన్‌ను కోల్పోయింది. ఈ కంపెనీ షేర్లు 20 శాతం దిగజారాయి. దీంతో మంగళవారం రూ. 2,820.2వద్ద షేరు విలువ గురువారం రూ. 2,256.2 స్థాయికి పతన మైంది. దీంతో ఈకంపెనీ మార్కెట్ విలువ ఒక్కరోజే రూ. 61,096.85 కోట్లు తగ్గి రూ. 2,60,406.26కి పడిపోయింది. అదానీపోర్ట్స్ షేర్లు 20శాతం, అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ షేర్లు 19శాతానికిపైగా, అదానీ పవర్ లిమిటెడ్ షేర్లు 18శాతం, అదానీఎనర్జీ సొల్యూషన్స్ షేర్లు 20శాతం, అదానీ విల్మార్ లిమిటెడ్ షేర్లు 10శాతం మేర నష్టపోయాయి. అదానీ గ్రూప్ పెట్టు బడులు పెట్టిన ఇతర కంపెనీలషేర్లు కూడా భారీ నష్టాలను చవిచూశాయి. అంతేకాకుండా అదానీ గ్రూపునకు భారీగా రుణాలు ఇచ్చిన ఎస్‌బిఐ షేర్లు కూడా గురువారం పతనమ య్యాయి.

# ఎస్ఎంఎస్‌లను మాయం చేయడమే గూగుల్ టార్గెట్!

**వాషింగ్టన్, నవంబరు 21:** అంతర్గత కంప్యూటర్‌లో భాగంగా పంపిన కొన్ని రకాల సందేశాలను డిలీట్ చేసేయాలని టెక్ దిగ్గజం గూగుల్ తన ఉద్యోగులకు కొన్నేళ్లుగా చెబుతోంది. అంతే కాదు, కొన్ని రకాల పదాలను వినియోగించడం మానివేయాలని సూచించింది. కంపెనీపై యాంటీ ట్రస్ట్ కేసులు రాకుండా ఈ చర్యలను తీసుకుంటుంది. కానీ, న్యాయస్థానాల్లో అభ్యంతరాలు రావడంతో తన విధానాలను మార్చుకుంది. తన ప్రత్యర్థిగా యాహూ ఉన్న రోజుల్లో ఓ యాంటీ ట్రస్ట్ దర్యాప్తును ఎదుర్కొంది. దీనితో 2008నుంచి గూగుల్ తన ఉద్యోగులకు ఇలాంటి మెమోలను పంపి అప్రమత్తం చేయడం ప్రారంభించినట్లు కథనంలో వెల్లడయింది. ఊహాగానాలు, వెక్కిలింతలకు ఉద్యోగులు దూరంగా ఉండాలి. హాట్ టాపిక్స్ అయిన సందేశాలు ఒకరి నుంచి మరొకరికి పంపే సమయంలో ఒకటికి, రెండుసార్లు ఆలోచించుకోవాలి. అంతేకాదు, మెమోలో వాస్తవాలు తెలియకుండా ఎటువంటి వ్యాఖ్యలు చేయకూడదని మెమోలో పేర్కొంది. అదే సమయంలో గూగుల్ తన ఇన్‌స్టెంట్ మెసేజింగ్ యాప్ టెక్నాలజీని కూడా



మార్చింది. కొన్ని రకాల పదాలను మర్నాటికల్లా తొలగించేటట్లు ఏర్పాట్లు చేసింది. అంతేకాదు, వీటిపై అటార్నీక్లైంట్ ప్రివిలైజ్డ్ అని ఉంచమని ఉద్యోగులను ప్రోత్సహించింది. అప్పుడు దానిని రహస్య సమాచారంగా భావించి బహిర్గతం చేయరు. గూగుల్ మొత్తం మూడు యాంటీట్రస్ట్ కేసులను ఎదుర్కొంది. అంతర్గత కమ్యూనికేషన్లలో ఇలాంటిచర్యలతో అన్నిచోట్లా న్యాయమూర్తుల నుంచి విమర్శలు ఎదుర్కొంది. 2008లో పంపిన మెమోలపై ఇంజినీరింగ్ ఎగ్జిక్యూటివ్‌లో వాకర్, బిల్ కొహ్రన్ సంతకాలు చేశారు. విచారణ ఓ కేసు విషయంలో వాకర్ న్యాయమూర్తి ఎదుట కనిపిస్తున్నారు. 'ఇదేమీ రహస్య సంస్కృతిని ప్రోత్సహించడం కాదు' అని పేర్కొన్నారు. గూగులర్లకు కొన్ని అర్థాలు తెలియక పోవడమే సమస్యగా మారిందని పేర్కొన్నారు.

# నిధుల దుర్వినియోగంపై అదానీ స్పందన

**ముంబై, నవంబరు 21:** తమపై వచ్చిన ఆరోపణలపై అదానీ గ్రూప్ స్పందించింది. సోలార్ పవర్ కాంట్రాక్టులు దక్కించుకోవడానికి లంచం ఇవ్వజూపారంటూ వచ్చిన అభియోగాలను తోసిపుచ్చింది. అదానీ గ్రూపుపై అమెరికా ప్రాసిక్యూటర్లు చేస్తున్న ఆరోపణలు నిరాధారమని కొట్టి పారేసింది. చట్టాలకు లోబడి తమ గ్రూపు నడుచుకుంటోందని వివరణ ఇచ్చింది. న్యాయపరంగా ముందుకెళ్లే చూస్తున్నామని, సోలార్ పవర్ ప్రాజెక్టులు దక్కించుకోవడంలో భాగంగా



అదానీ గ్రూప్ రూ. 2100 కోట్లు భారత అధికారులకు లంచం ఇవ్వజూపిన ఆరోపణలతో పాటు, దాని గురించి ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చారంటూ అమెరికాలో అభియోగాలు నమోదయ్యాయి. గౌతమ్ అదానీ సహా మరో ఏడుగురిపై కేసులు నమోదైనట్లు అక్కడి అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో అదానీ గ్రూప్ స్టాక్స్ భారీగా పడిపోయాయి. ఈ వ్యవహారం రాజకీయంగానూ దుమారంరేపింది. దీంతో కాంగ్రెస్, భాజపాల మధ్య మాటల యుద్ధానికి దారి తీసింది. అవి కేవలం నేరారోపణలు మాత్రమేనని అదానీ గ్రూపు ప్రతినిధి పేర్కొన్నారు. దోషులుగా రుజువయ్యే వరకు నిందితులను నిర్దోషులుగా భావించాల్సి ఉంటుందన్నారు. పాలనా వ్యవహారాల్లో, పారదర్శకత విషయంలో అదానీగ్రూప్ ఎప్పుడూ అత్యున్నత ప్రమాణాలు పాటిస్తోంది. తాము కార్యకలాపాలు నిర్వహించే ప్రతిచోటా వీటిని పాటిస్తూ వస్తున్నామని, చట్టాలను గౌరవిస్తూ, వాటికి లోబడి నడుచుకుంటున్నందున వాటాదారులు, భాగస్వాములు, ఉద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని అదానీ గ్రూపు ఓ ప్రకటనలో పేర్కొంది.

# ఐపిఒకు తొలిసారి హైదరాబాద్ కంపెనీ

**ముంబై, నవంబరు 21:** స్టాక్ మార్కెట్ పెట్టుబడిదారులకు అలర్ట్. హైదరాబాద్‌కి చెందిన మరో కంపెనీ తొలి పబ్లిక్ ఆఫర్‌కి వస్తోంది. కంపెనీల్లో మానవ వనరుల విభాగం సంబంధించిన టెక్నికల్ సర్వీసెస్ అందించే సీఐఈఎల్ హెచ్‌ఆర్ సర్వీసెస్ ఐపీఓ త్వరలోనే రానుంది. ఇనీషియల్ పబ్లిక్ ఆఫ్ (ఐపీఓ)కు వస్తున్నట్లు తాజాగా ప్రకటించింది. ఇందుకు అనుమతి కోరుతూ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెక్యూ రిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియాకి ముసాయిదా పత్రాలను అందించింది. సీఐఈఎల్ హెచ్‌ఆర్ సర్వీసెస్ సంస్థ ఈ పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ. 335 కోట్లు విలువైన తాజా షేర్లను జారీ చేయ నున్నట్లు తెలిపింది. ఇక ఆఫర్ ఫర్ సేల్ కింద ప్రమోటర్లు, వాటాదార్లు తమ వాటా నుంచి 47,39,336షేర్లను విక్రయించనున్నారు. ఒక్కో షేరు ఫేస్ వాల్యూ రూ. 2గా నిర్ణయించారు. ఈ ఐపీఓ ద్వారా సమీకరించిన నిధులను తమ అనుబంధ కంపెనీల్లో పెట్టుబడి పెట్టడంతో పాటు అదనంగా వాటాల కొనుగోలుకు వినియోగిస్తామని, కంపెనీ మూలధన అవసరాలకు, ఇతర సంస్థల కొనుగోళ్లు చేసేందుకు ఉపయోగిస్తామని సీఐఈ ఎల్ హెచ్‌ఆర్ సర్వీసెస్ తెలిపింది. ఈ సంస్థను పాండియా రాజన్ కురుప్పస్వామి స్థాపిం చారు. ప్రస్తుతం ఆయన చైర్మన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉన్నారు. మా ఫియో మేనేజ్మెంట్ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే హెచ్‌ఆర్ సంస్థ ప్రమోటర్లుగా ఉన్న హేమలత రాజన్, కురుప్పస్వామి ఈ సంస్థలో ప్రమోటర్ డైరెక్టర్లుగా ఉన్నారు. మా ఫియో మేనేజ్మెంట్ సంస్థను గ్లోబల్ స్టాఫింగ్ కంపెనీ కొనుగోలు చేసిన తర్వాత ఈ సంస్థలను స్థాపించినట్లు తెలుస్తోంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.